

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 295 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, జనవరి, 29, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే

## రైతు భరోసా బంద్



### వేధింపులకు గురిచేస్తున్న పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం: కేటీఆర్

**నల్లగొండ,జనవరి,28,తెలంగాణ పత్రిక :** స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను నిలిపివేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్ లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు మహాధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేసీఆర్ హయాంలో 11 విడతలుగా రైతుబంధు పథకం కింద రైతుల అకౌంట్లలో రూ. 73 వేల కోట్లను వేసినట్లు గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ఆర్ అని, రైతుబంధు అంటే కేసీఆర్ అని గుర్తొస్తారని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారని, ఆ కుట్రలో భాగంగానే కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధు పథకాన్ని బందు చేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు.

**కాంగ్రెస్‌ను నిలదీయండి**

అధికారంలోకి వస్తే ఎకరానికి రూ. 15000ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎకరానికి రూ. 12000 మాత్రమే ఇస్తానని మోసం చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కొక్క ఎకరానికి రూ. 17,500 బాకీ ఉందని, ఆ డబ్బు చెల్లించాలని కాంగ్రెస్‌ను రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు.

**కాళేశ్వరం ప్రాజెక్టుతో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం**

నీళ్లులేక తీవ్రకరువుతో అల్లాడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాను కాళేశ్వరంప్రాజెక్టుతో సస్యశ్యామలమైన జిల్లాగా మార్చిన గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. ఈ ప్రాజెక్టు నీటితో టేయిలాండ్ ప్రాంతాలైన తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లో వేలాదిఎకరాలకుసాగునీరు అందుతుందని చెప్పారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం రైతులకు రుణమాఫీజరిగిందని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని శాసనసభలో సవాలు విసిరినా రేవంత్ రెడ్డి తోకముడిచారని పేర్కొన్నారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి కోర్టులో ఊరట

- లోక్ సభ ఎన్నికలకు ముందు అతిశీ తీవ్ర ఆరోపణలు
- బీజేపీలో చేరకుంటే ఈడీ అరెస్ట్ చేస్తుందని కాషాయ నేతలు చెప్పారన్న అతిశీ
- ఈ వ్యాఖ్యలపై పరువు నష్టం పిటిషన్ దాఖలు చేసిన బీజేపీ నేత...



**న్యూఢిల్లీ, జనవరి, 28:** ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీకి ఊరట లభించింది. బీజేపీ దాఖలు చేసిన పరువు నష్టం పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. గత లోక్ సభ ఎన్నికలకు ముందు బీజేపీపై అతిశీ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీలో చేరకుంటే ఈడీ ఆప్ నేతలను అరెస్ట్ చేస్తుందని కాషాయ పార్టీకి చెందిన కొందరు నాయకులు బెదిరించారని ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేత ప్రవీణ్ శంకర్ కపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దావోస్ పర్యటన ద్వారా

## భారీ ఒప్పందాలు

- పెట్టుబడులపై కొంతమంది దుష్ప్రచారం చేశారు
- దావోస్ పర్యటనపై సీఎం రేవంత్
- దావోస్ పర్యటన ద్వారా భారీ ఒప్పందాలు కుదిరాయన్న సీఎం



**హైదరాబాద్, జనవరి,28, తెలంగాణ పత్రిక :** హైదరాబాద్‌లో పెట్టుబడులు, వ్యాపారాలపై కొంతమంది దుష్ప్రచారం చేశారని, కానీ దావోస్ పర్యటన ద్వారా భారీ ఒప్పందాలు రావడంతో వారి ప్రచారం పటాపంచలైందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ... ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లామన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నా మన్నారు. దావోస్ ద్వారా దాదాపు రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు ఆకర్షించామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబ డులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు.

నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు

## బాంబు బెదిరింపు

పోలీసులకు సమాచారం ఇచ్చిన స్కూల్ యాజమాన్యం
తనిఖీలు చేపట్టిన బాంబు స్క్వాడ్




**హైదరాబాద్, జనవరి, 28:** హైదరాబాద్‌లోని నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. స్కూల్‌కు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చింది. వెంటనే స్కూల్‌కు చేరుకున్న బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. ఈ స్కూల్‌కు బాంబు బెదిరింపు రావడం ఈ నెలలో ఇది రెండో సారి. స్కూల్‌కు బాంబు బెదిరింపు రావడంతో యాజమాన్యం విద్యార్థులను వెంటనే బయటకు పంపించింది. డాగ్ స్క్వాడ్ వచ్చి క్లాస్ రూంలతో పాటు స్కూల్ ప్రాంతాన్ని మొత్తం తనిఖీ చేసింది.

భార్యను చంపిన గురుమూర్తిలో కొంచెమైనా

## పశ్చాత్తాపం లేదు: రాచకొండ సీపీ

- మీర్ పేట్ హత్య కేసులో నిందితుడు గురుమూర్తి అరెస్ట్
- ఆధారాలు సేకరించిన పోలీసులు
- మీడియా సమావేశం నిర్వహించిన రాచకొండ సీపీ




**హైదరాబాద్,జనవరి,28, తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ మీర్ పేటలో భార్యను అత్యంత కిరాతకంగా చంపిన కేసులో నిందితుడు గురుమూర్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. భార్య వెంకట మాధవి (35)ని గురుమూర్తి అత్యంత క్రూరంగా చంపాడని సీపీ వెల్లడించారు. భార్యను చంపినందుకు అతడిలో కొంచెమైనాపశ్చాత్తాపం లేదని అన్నారు. గురుమూర్తి గతంలో ఆర్మీలో పనిచేసి రిటైరయ్యాడని తెలిపారు. దర్యాప్తులో అతడు చెబుతున్న విషయాలు వినితా మునివ్వెరపోయామని చెప్పారు.

"సంక్రాంతి పండుగ సమయంలో గురుమూర్తి,వెంకట మాధవి దంపతులు వారి పిల్లలతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లారు. పిల్లలను అక్కడే ఉంచిభార్యతో కలిసి ఇంటికితిరిగొచ్చాడు. పిల్లల ఎదురుగా భార్యపై దాడి చేస్తేఅందరికీ తెలుస్తుందని,పిల్లలను చుట్టాల ఇంటి వద్దే ఉంచాడు. మొదట భార్యతో గొడవ పెట్టుకున్నాడు. ఆతర్వాత ఆమెతలను గోడకేసి బలంగా కొట్టాడు. దాంతో ఆమె తలకు దెబ్బ తగిలి కిందపడిపోయింది. ఆమెమీదకూర్చుని గొంతునులిమి చంపేశాడు. ఆత ర్వాత ఇంట్లో ఉన్న కత్తితో మొదట కాళ్లు కట్ చేశాడు, ఆత ర్వాత చేతులు, ఇతర అవయవాలు,తలకట్ చేశాడు. వాటిని నీళ్లలోవేసిహీటర్ సాయంతో ఉడికించాడు.ఓ వ్యక్తి ఇంత క్రూరంగాఎలా ప్రవర్తిస్తాడో మాకు అర్థంకాలేదు.ఉడికించిన అవయవాలను స్టవ్‌పై కాల్చాడు. ఎముకలుకా లేదాకావేడిచేసివాటిని పొడిచేశాడు.

ఆరోజు సాయంత్రంవాటిని ఓపెయింట్ బకెట్‌లో వేసుకుని జి ల్లెలగూడచెరువులో కలిపేశాడు. ఇంటికి వచ్చి కొంతమేరక్లీన్‌చేశాడు.అమ్మఏదని పిల్లలుఅడిగితే.. బయటికివె ళ్లిందనిచెప్పాడు. అయితే హత్యచేసిన బెడ్రూంవైపు పిల్లలు వెళ్లకుండాజాగ్రత్తపడ్డాడు. ఇలా రెండ్రో జులు జరిగింది. ఆతర్వాత వెంకటమాధవి తల్లిదండ్రులు వచ్చి అడిగారు.వాళ్ల అమ్మవచ్చి మిస్సింగ్‌కంప్లైయింట్ చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశాం.

సీఎం రేవంత్ రెడ్డిపై పోలీసులకు

## ఆర్ఎస్‌పి ఫిర్యాదు..



**హైదరాబాద్, జనవరి, 28:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫార్ములా ఈ కేసు వ్యవహారంలో సీఎంపై కేసు నమోదు చేయాలని నార్సింగి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆర్ఎస్‌పి ఫిర్యాదు చేశారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎష్ నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేను రాజకీయాల్లో రాకముందు ఐపీఎస్ అధికారిగా, క్రైమ్ బ్రాంచ్ డీసీపీగా, అడిషనల్ డీజీపీగా, వార్ క్రైమ్స్ ఇన్వెస్టిగేటింగ్ అధికారిగా ఐక్యరాజ్య సమితిలో పనిచేశా. రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల లేని అవినీతిని పేపర్ మీద పెట్టి అనవసరంగా తెలంగాణకు నష్టం చేస్తున్నాడు అని మండిపడ్డారు. కాగా, ఫార్ములా ఈ రేసు కేసులో మాజీ మంత్రి కెటిఆర్.. చట్ట విరుద్ధంగా, ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ కంపెనీకి దాదాపు రూ.53 కోట్లు ట్రాన్స్ ఫర్ చేసినట్లు గుర్తించిన ఏసీబీ ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే.

## విషపూరిత నీటిని ఢిల్లీ వాసులను తాగనివ్వం: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జనవరి, 28:** హర్యానాలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం యమునా నదిలో 'విషం' కలిపిందని ఆరోపించిన మరునాడు మంగళవారం ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ చట్టపరమైన చర్యకు తాను భయపడబోనని స్పష్టం చేశారు. 'మురికి, విషపూరిత నీరు' కారణంగా ఢిల్లీ వాసులను తాను చావనివ్వబోనని కేజ్రీవాల్ ప్రకటించారు. పొరుగు రాష్ట్రం నుంచి సరఫరా చేస్తున్న నీటిలో అమ్మోనియా అనే 'విషాన్ని' కలిపినట్లు ఢిల్లీ జల్ బోర్డ్ (డిజెబి) సిఇఒ ఒక లేఖలో ధృవీకరించినట్లు కేజ్రీవాల్ విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు. కేజ్రీవాల్ ఆరోపణను హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ ఖండించారు.

మునుగోడుకు గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి

## అధిక నిధులు మంజూరు చేయాలి

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే..



**చౌటుప్పల్,జనవరి,28,తెలంగాణ పత్రిక :** మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దినసరి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి మునుగోడు నియోజవర్గంలో జరుగుతున్న కొత్త రోడ్ల నిర్మాణం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. గ్రామీణ నియోజకవర్గమైన మునుగోడులో జరుగుతున్న కొత్త రోడ్ల నిర్మాణము, మరమ్మత్తులు, మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేకంగా చర్చించారు. నియోజకవర్గంలో ఏడు మండలాలు రెండు మున్సిపాలిటీలు భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులపై నియోజకవర్గ మ్యాప్‌తో కులం కూశంగా చర్చించారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అతిపెద్ద నియోజక వర్గం మునుగోడుకు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ నుంచి అధిక నిధుల మంజూరు చేయా లని మంత్రి సీతక్కను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజగోపల్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

రేషన్ కార్డుదారులకు

## సన్నబియ్యం..

– రేషన్ కార్డుదారులకు మంత్రి శ్రీధర్ బాబు తిపికబురు..



**హైదరాబాద్, జనవరి,28, తెలంగాణ పత్రిక :** తెలంగాణలో రేషన్ కార్డుదారులకు మంత్రి శ్రీధర్ బాబు శుభవార్త చెప్పారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అన్ని రంగాలను ఆదుకునే ప్రయత్నం చేశామని అన్నారు. చిన్నాభిన్నమైన తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నాం, మహిళలకు ఏడాదిగా ఫ్రీ బస్ ప్రయాణం కల్పిస్తున్నాం, గత అప్పులకు 10 నెలల్లో రూ.50 వేల కోట్ల వడ్డీ కట్టామని చెప్పారు.

## డివిజన్ ఆర్గనైజర్ సెక్రటరీగా యశ్వంత్..



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 28: విద్యుత్ సంస్థ టిఆర్వికెఎస్ ఆర్గనైజర్ సెక్రెటరీగా ఇనుగుర్తి లైన్మెన్ ఎం. యశ్వంత్ ను ఎన్నుకున్నారు. టిఆర్వికె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి జాన్సన్ సమక్షంలో డివిజన్ బాడీ ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ మేరకు యశ్వంత్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యశ్వంత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన రాష్ట్ర,రీజనల్,డివిజన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌడ సంఘము నూతన క్యాలెండరు ఆవిష్కరణ



నూతనకల్ జనవరి 28(తెలంగాణ పత్రిక)గౌడ సంఘం నూతన క్యాలెండర్ ను మంగళవారం మండల కేంద్రంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి గీత పని వారిల సంఘం 2025 సంవ త్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు అనంతరం, మాట్లాడు గీత కార్మికుల శ్రేయస్సు కొరకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేస్తారని గీత కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీతా పనివారల జిల్లా సంఘ అధ్యక్షుడు సంఘం నాయకులు తొట్ల ప్రభాకర్ గౌడ్,సొసైటీ అధ్యక్షుడు బూడిద మల్లయ్య గౌడ్,బండపల్లిసాగర్,మద్దెల రామ్మూర్తి,మొగుళ్ల వెంకన్న, బండపల్లి మహేష్, గణేష్, శంకర్ తదితరులున్నారు

## ప్రభుత్వ పాఠశాలలో స్పోర్ట్స్ కోట్ల పంపిణీ




నార్సింగి జనవరి 28 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలోని గ్రీన్కో సోలార్ కంపెనీ యాజమాన్యం ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా ఈ సంవత్సరం కూడా శంకాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ ఆటలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్లను,బుక్స్,డ్రాయింగ్ కిట్స్, వంటివి అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం తరపున క్లస్టర్ ఎస్ బాబు,సైట్ ఇన్చార్జి మహేష్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు కంపనీ తరపున ఆట వస్తువులను అందజేస్తామని, గడిచిన సంవత్సరం విద్యార్థులకు ఆట వస్తువులు జీ.కే బుక్స్ లాంటివి అంద జేశామని వారు తెలిపారు. పిల్లలు మంచి క్రమశిక్షణ గా వుండి మంచిగా చదువుకోవాలని అన్నారు. అనంతరము అంగన్వాడి పిల్లలకు పలకలు,స్వీట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వామి,గ్రీన్కో సోలార్ కంపెనీ సిబ్బంది గణేష్, సాయి బాబు,అభిలాష్ గౌడ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు - హుస్సాముద్దీన్

నార్సింగి జనవరి 28 తెలంగాణ పత్రిక : మెదక్ జిల్లా నార్సింగి మండలం నర్సంపల్లి లోని ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హుస్సాముద్దీన్ తనిఖీ చేశారు. స్టోర్ రూంలోని కూరగాయలు, వంట సరుకు లను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు భోజనంలో రుచి, శుభ్రత, నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని,పౌష్టికాహారాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి,చదివించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు బొల్లా ప్రశాంత్,చేగుంట మండల ఉపాధ్యక్షుడు బోయిని శ్రీకాంత్,నార్సింగి యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ సెక్రెటరీ కనుసన్నగల్లు లో బౌలాంతస్తులు నిర్మాణం

**కనీసం హెచ్చరిక బోర్డు కూడా పెట్టని అధికారులు.గతంలో ఈ అధికారి పైన ఆరోపణలు ఉన్నాయి.**




కొత్తగూడెం ఆర్ సి జనవరి 28 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ లో గ్రామ సెక్రెటరీ కాసులకు కక్కుర్తి పడి అడ్డగోలుగా ఇంటి నిర్మాణపు పర్మిషన్ ఇస్తూ ఒక గ్రామ పంచాయతీ స్థాయిలో ఒక ఫ్లోర్ లేకపోతే రెండోది అంతకంటే పర్మిషన్ ఉండదు కానీ ఈ సెక్రటరీ ఐదు అంతస్తుల భవన నిర్మాణాలకు పర్మిషన్ ఇస్తూ అడ్డగోలుగా డబ్బులు దోచుకుంటున్నాడు కానీ ఈ అధికారి పైన ఏ అధికారి కూడా చర్యలు తీసుకోవట్లేదు ఇకనైనా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆ గ్రామపంచాయతీలో నివసిస్తున్న ప్రజలు కోరుకుంటున్నారు

ఇలాంటి అధికారులు మాకొద్దు వాళ్ళు ఇచ్చే ముడుపులకు కక్కుర్తి పడి బప్పర్ జోన్ లో కూడా పరమేశ్వరిస్తున్నారు. ఇక్కడ పైనున్న అధికారులు కూడా ఆయన పైన చర్యలు తీసుకోకుండా ఆయనకు అనుకూలంగా మాట్లాడుతున్నారు ఇలాంటి అధికారులు నీ సస్పెండ్ చేయాలని ప్రజల కోరుకుంటున్నారు. ఈ అధికారి ఏ గ్రామ పంచాయతీలో పని చేసిన ఆయన మీద తప్పుడు ఆరోపణలు తప్ప ఈ అధికారి మంచోడని ఏ గ్రామపంచాయతీ సర్పంచ్ గాని ఎంపీటీసీ గాని వార్డు నెంబర్లు గాని ఈ సెక్రటరీ మాకు వద్దు అని అన్నవాళ్లే తప్ప ఎవరు కూడా మంచోడిని అనలేదు. ఇలాంటి అధికారే మాకొద్దు అంటూ గ్రామంలో కూడా ప్రతి ఒక్కరు కూడా ఇంటి పనులు విషయంలో కూడా ప్రజలను అధికారులు ఇబ్బంది పెట్టే విధంగా ఆయనకు ఎవరైతే ముడుపులు ఇస్తారో వాళ్లకి తప్ప పేద ప్రజలకు అండగా నిలవడం లేదు ఈ ప్రాంత ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల పేర్లు తారుమారు చేసి అధికార పార్టీ వాళ్లకు వత్తాసులో పలుకుతూ పేద ప్రజలకు పంగనామాలు పెడుతూ ప్రజా పాలన పెట్టిన దరఖాస్తులను పరిశీలించకుండా ఇందిరమ్మ కమిటీతో కుమ్మక్కై ధనవంతుడికి ఇల్లు మంజూరు చేసి పేద ప్రజలకు ఉంటానికి గూడు లేకపోయినా కనీసం ప్రభుత్వ పథకాలు అందకపోగా ఇలాంటి అధికారుల వల్ల పేద ప్రజలకు న్యాయం జరగదు కాబట్టి ఈ అధికారులు తప్పించి వేరే అధికారిని మా గ్రామపంచాయతీకి తీసుకురండి అని చెప్పి వేడుకుంటున్నారు.

# బ్యాంకుల వద్ద పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ఉండాలి

**-అదనపు ఎస్పీ డి.చంద్రయ్య**



సిరిసిల్ల, జనవరి28,(తెలంగాణ పత్రిక) జిల్లాలోనే బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం సెంటర్లో వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని అదనపు ఎస్పీ డి.చంద్రయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు ఎస్పీ డి.చంద్రయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం భద్రతా ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ డి.చంద్రయ్య మాట్లాడుతూ, బ్యాంకులు ,ఏటీఎం కేంద్రాల వద్ద ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ఉత్తమం అని అన్నారు. బ్యాంకు బ్రాంచ్, ఏటిఎం కేంద్రాలు నిర్దేశిత భద్రత ప్రమాణాల పాటించాలని సూచించారు. ప్రతి బ్యాంక్ బ్రాంచ్ వద్ద ఎలక్ట్రానిక్ అలారం సిస్టం అందుబాటులో ఉండాలని, బ్యాంకు కార్యాలయాలు, ఏటిఎం సెంటర్ వద్ద తప్పనిసరిగా పని చేసే సీసీ కెమెరాలు ఉండాలని ఎస్పి పేర్కొన్నారు. ఏటీఎం సెంటర్ లోపల మాత్రమే కాకుండా బయట కూడా సీసీ కెమెరాలు ఉండాలని అన్నారు . ఏటిఎం సెంటర్ వద్ద సెక్యూరిటీ గార్డ్ లను అప్రమత్తంగా ఉండాలని, చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అదనపు ఎస్పీ తెలిపారు. బ్యాంకుకు సంబంధించి క్యాష్, గోల్డ్ లాకర్స్ తాళాలు డూప్లికేట్ ఉండకుండా చూడాలని అన్నారు. బ్యాంకు కార్యాలయంలో స్టేషనరీ రూమ్, డైనింగ్ మొదలగు అన్ని రకాల రూమ్ లను క్లోజ్ చేయాలని అన్నారు. బ్యాంకు వద్ద భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అతను భద్రత వ్యవహారాలు తప్ప మిగిలిన ఎటువంటి పనులు చేసేందుకు వీలు లేదని అన్నారు. బ్యాంకులలోకి ఎటువంటి ప్రమాదకరమైన వస్తువులు, ఆయుధాలు అనుమతించడానికి వీలులేదని అన్నారు. హెల్మెట్, మాస్క్ వంటివి బ్యాంకులలో నిషేధించాలని అన్నారు. బ్యాంకు వద్ద ఏదైనా సమస్య వస్తే అలారం సిస్టం నుంచి నేరుగా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, బ్యాంక్ కంట్రోలర్స్, బ్యాంక్ మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు వాసవి వనిత క్లబ్బుల ఆర్థిక సహాయం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 28:-నేరేడుచర్ల కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందినకందిబండ షబీనా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె కూతురు కందిబండ సాన్విత ఉజ్వల భవిష్యత్తు కోసం స్థానిక వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు, సాన్విత భవిష్యత్తు అవసరాల వినియోగం కోసం స్థానిక పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేసి పాస్ పుస్తకాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్టిక్ పి ఆర్ ఓ గరిణె అరుణకుమారి, డిస్ట్రిక్ట్ ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ అమ్మకు గౌరవం ఇంచార్జ్ కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లీ లక్ష్మీనరసింహారావు ,వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అయిత సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు చెరుకు కవిత, మాజీ అధ్యక్షులు గొళ్ల సుధాకర్, పాల్వాయి కృష్ణమూర్తి, ఊటుకూరి నటరాజ్, గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, గజ్జల కోటేశ్వరరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, జూలూరు అశోక్, గరిణె లక్ష్మీనారాయణ ప్రసాద్, కందిబండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు నిమ్స్ ఆస్పత్రికి ఎలక్ట్రిక్ బగ్గీ బహుకరణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 28) రాజ్యసభ సభ్యులు వద్దిరాజురవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రముఖమైన,పెద్ద ఆస్పత్రి అయిన నిమ్స్ కు ప్రతినిత్యం రోగులు,వారి సహాయకులు, సందర్శకులు వేల సంఖ్యలో వస్తూ పోతూ ఉంటారు. వీరి సౌకర్యార్థం, సౌలభ్యం కోసం రవిచంద్ర తన ఎంపీ నిధుల నుంచి ఎలక్ట్రిక్ బగ్గీ అందజేశారు. దీనిని ఎంపీ వద్దిరాజు నిమ్స్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్ తో కలిసి మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఎంపీ రవిచంద్ర కొబ్బరికాయ కొట్టి,ఆకు పచ్చజెండా ఊపి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి బగ్గీని నడిపారు. ఎంపీ వద్దిరాజు ఈ ఆస్పత్రికి గతంలో కూడా రెండు బగ్గీలను సమకూర్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను డాక్టర్ లక్ష్మీభాస్కర్, పీఆర్వోలు సత్యాగౌడ్, వరలక్ష్మీ,ఉషా తదితరులు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బగ్గీని ప్రారంభించిన సందర్భంగా ఎంపీ వద్దిరాజు, డాక్టర్ లక్ష్మీ భాస్కర్



లను యూత్ లీడర్ సూర్య విష్ణు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు అనుచరులు బండి సంజీవ్,యాదా క్రాంతి,బండారి అనిల్, అభిమానులు వెంకట్ గౌడ్,పీ.శ్రీరామ్,జీ.అరుణ్, ఆస్పత్రి లేబర్ కాంట్రాక్ట్ సూపర్ వైజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




తుర్కపల్లి ,జనవరి 28 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం ఔషపూర్ గ్రామంలోని ట్రాలీ రిసార్ట్స్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, లింగయ్య, రాజయ్య లను ఘనంగా సన్మానించారు. 40 సంవత్సరాల తర్వాత గుర్తుపెట్టుకుని ఉపాధ్యాయులను పిలిచి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు . పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయ సభ ఏర్పాటు చేసుకొని తాము చదువుకున్న నాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు . ఈ కార్యక్రమంలో తొలిచుక్క కుమారస్వామి పలుగుల రవీందర్ ,తడక లక్ష్మణ్, కూరెల్ల లక్ష్మీనారాయణ, కుకుటపు అశోక్, సముద్రాల నరసయ్య, పలుగుల రామ్మోహన్ ,నమిలే కేదారి, తడక నాగరాజు, పోతరాజు శంకర్ ,తొలిచుక్క వెంకట నరసయ్య ,మెరుగు పద్మ, తాడెం యశోద ,కుకుటపు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ముస్తాబాద్ జనవరి 28 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడు లేని విధంగా ప్రజా ఆరోగ్యం పై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుంది ఈ ప్రజా ప్రభుత్వం అన్నారు. మంగళవారం రోజున దాదాపు 33 చెక్కుల పంపిణీ చేసి పేద మధ్య తరగతి ప్రజలకు దాదాపు 6,72,000 లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరింది అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం పేద మధ్యతరగతి మరియు సకల జనులకు న్యాయం చేకూరుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి కి ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 28 :యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన జిల్లా మరియు వివిధ మండలాల పాఠశాల కరస్పాండెంట్లు కలిసి ఇటీవల బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి కి పూలమాలవేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బడ్జెట్ పాఠశాలల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ..నాపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి జిల్లా బడ్జెట్ స్కూల్ యాజమాన్యనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిరియాల దుర్గ ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, శ్రీరామ్, చెంద్రశేఖర్,బాల్ రెడ్డి,మైపాల్ రెడ్డి, పడాల వెంకటేశం,మజీద్ బాబా,జానీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచారం కేసులో ముగ్గురి రిమాండ్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 28:వ్యభిచారం కేసులో నందిపేట్ పోలీసులు ముగ్గురిని రిమాండ్?కు తరలించారు. మండలంలోని చింరాజ్?పల్లి శివారులోని సురేష్ నగర్ కాలనీలో వ్యభిచార గృహంపై ఈ నెల 24న పోలీసులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్?కు తరలించినట్లు ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత




అనంతగిరి,జనవరి28:(తెలంగాణ పత్రిక):మున్నేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లని మంగళవారం ఉదయం తమ్మర శివారులో అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ పట్టుకున్నారు, వివరాల్లోకి వెళితే జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామానికి చెందిన బోయిన నాగరాజు మరియు అంబాజీ నాగేంద్రబాబు అనువారు తమ యొక్క ట్రాక్టర్లు 1)ఏపి39టిఈ7337, మరియు 2)ఏపి20ఏపి7349 లలో మల్కాపురం గ్రామ శివారులో గల మున్నేరు వాగు నుండి ఇసుకను ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా తమ ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తుండగా తమ్మర గ్రామ శివారులో పట్టుకొని స్టేషన్ కి తరలించి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు

## బెస్ట్ రైటర్ అవార్డు అందుకున్న హెడ్ కానిస్టేబుల్ గద్దల లక్ష్మీనారాయణ

పినపాక ఆర్ సి,, జనవరి 28,,తెలంగాణ పత్రిక :పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గద్దల లక్ష్మీనారాయణ ఉత్తమ రైటర్ గా జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు, ప్రశంస పత్రం అందుకున్నారు. గతంలో మణుగూరులో విధులు నిర్వహిస్తున్నప్పుడు సైతం ప్రజలందరికీ ఫ్రెండ్లీ పోలీస్ గా ఉంటూ తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. పినపాకలో సైతం అదే పేరు కొనసాగిస్తూ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బెస్ట్ రైటర్ అవార్డు అందుకున్నారు. ఏడూళ్ళ బయ్యారం హెడ్ కానిస్టేబుల్ గద్దల లక్ష్మీనారాయణ ను స్టేషన్ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.



# సంపాదకీయం

## కుబేర వర్గాల గుప్పిట్లో ట్రంప్ పాలన

డోనాల్డ్ ట్రంప్ ప్రారంభోపన్యాసం, అధ్యక్షుడుగా మొదటి రోజున ఆయన జారీ చేసిన అధికార ఉత్తర్వుల పరంపరను బట్టి చూస్తే ఆయన ఏం చేస్తానని చెప్పాడో అదే చేశాడని అర్థమవుతుంది. మరోసారి అమెరికా గొప్ప దేశంగా చేస్తానని చెప్పిన ప్రకారం ట్రంప్ పనామా కాల్వను స్వాధీనం చేసుకుంటామని బెదిరింపుకు దిగాడు. 1977లో పనామా ఒప్పందం ప్రకారం దానిపై అదుపు పనామాకు అప్పగించబడింది. 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో'కు 'గల్ఫ్ ఆఫ్ అమెరికా' అని కొత్తగా నామకరణం చేశాడు. ఇటీవలి చరిత్రలో ఏ అమెరికా అధ్యక్షుడూ చేయని విధంగా తమ భూభాగం విస్తరించుకోవడం కోసం మరిన్ని సామ్రాజ్యవాద విస్తరణ చర్యలు చేపడతానని ప్రకటించారు. మెక్సికోతో దక్షిణ సరిహద్దులో ఎమర్జన్సీ ప్రకటించి వలసదార్లు సరిహద్దు దాటి రాకుండా సైన్యాన్ని మోహరించాలని ఆదేశాలిచ్చారు. పుట్టుకతోనే పౌరసత్వ హక్కును రద్దు చేయడంతో సహా మరిన్ని వలస నిరోధక చర్యలు కూడా ప్రకటించారు. ఇవన్నీ కూడా జాతి వ్యతిరేకతను పెంచి పచ్చి మితవాద శక్తులకు ఊతమిచ్చేవే. మరో రకం అధ్యక్ష ఉత్తర్వుల ప్రకారం పారిస్ వాతావరణ పరిరక్షణ ఒప్పందం నుంచి అమెరికా ఉపసంహరించు కుంటుంది. దేశంలో అంతర్గతంగానూ పర్యావరణ పరిరక్షణ చర్యల వ్యవస్థ విచ్ఛిన్నమవుతుంది. చమురు కంపెనీల లాబీ ఎలాంటి నిబంధనలు లేకుండా విచక్షణా రహితంగా వ్యవహరించడానికి ఈ స్వేచ్ఛ పొందబోతున్నది. ట్రంప్ మలి దఫా అధ్యక్ష పీఠం అధిష్టించడంలో కొట్టొచ్చినట్టు కనిపించిన అంశం సాంకేతిక కుబేరుల, మహా సంపన్నుల బహిరంగ మద్దతు. ఇది ప్రమాణ స్వీకారంలో గ్రాఫిక్స్‌తో సహా గోచరమైంది. ప్రపంచ ధనాఢ్యులలోనే ప్రథముడైన ఎలన్ మస్క్ ఇంకా ఇతర మహా సంపన్నులు పాలనా యంత్రాంగంలో నిర్వహించిన పాత్రను బట్టి చూస్తే ఇది మహా కుబేర రాజ్యం (ప్లూటోక్రసీ)గా కనిపిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థను కుదించడం వల్ల సామాజిక భద్రతా సదుపాయాలు, సామాజిక సంక్షేమ వ్యయం దెబ్బతిని పోతాయనే భయాలు అలుముకున్నాయంటే అందుకు స్పష్టమైన ఆధారాలున్నాయి. బడా వ్యాపారవేత్తలకూ కార్పొరేట్ ప్రయోజనాలకు యథేచ్ఛగా అవకాశమిచ్చే పాలనా వ్యవస్థ ఇది. అంతర్జాతీయ సంబంధాల విషయంలో ట్రంప్ అధ్యక్ష కాలం బహుళ పక్ష వ్యవహారాలను, వాణిజ్య సుంకాలు వాతావరణ మార్పుల రక్షణ చర్యలను విచ్ఛిన్నం చేయడం జరిగినా మౌలికంగా అమెరికా ప్రయోజనాలను కాపాడుకోవడం మాత్రం కొనసాగుతుంది. బైడెన్ ప్రభుత్వం పరిశేష నయా మితవాద విదేశాంగ విధానాన్ని అమలు చేయడంలో అపఖ్యాతి మూటకట్టుకుంది. గాజాలో ఇజ్రాయిల్ మారణ యుద్ధానికి నిధులు సమకూర్చింది. ఉక్రెయిన్‌కు నిరాటంకంగా సైనిక, ఆర్థిక సాయం అందించడం ద్వారా రష్యా ఉక్రెయిన్ ఘర్షణ పూర్తి స్థాయి యుద్ధంగా మార్చడానికి కారణమైంది. చైనాతో సంఘర్షణను పెంచడానికి, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కూటములు కట్టడానికి బైడెన్ ప్రభుత్వం పాల్పడింది. ట్రంప్ ప్రభుత్వం పొందికను బట్టి చూస్తే లాటిన్ అమెరికాలో అది మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని అంచనా వేయొచ్చు. క్యూబా, వెనిజులాలలో మరింతగా జోక్యాలు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికాకు ఎగుమతయ్యే భారతీయ సరుకులపై సుంకాల విషయంలోనూ ఆంక్షలతో కూడిన వీసాల విషయంలోనూ ట్రంప్ ఎలాంటి చర్యలు తీసుకుంటాడనేది మోడీ ప్రభుత్వం ఆతృతగా ఎదురుచూస్తున్నది. సరైన పత్రాలు లేని వలసదారులను గనక వెనక్కు పంపేయడమనే తన బెదిరింపును ట్రంప్ అమలు చేసేట్టయితే ఇప్పటికే గుర్తించబడిన, కొంత ప్రక్రియ జరిగిన 20 వేల మంది భారతీయులను వెనక్కు పంపేయ వచ్చు. మరింత ముఖ్యమైన విషయమేమంటే మోడీ ప్రభుత్వం ట్రంప్ విశ్వసనీయమైన మంచి మిత్రుడని ఎలాగోలా నిరూపించడానికి తాపత్రయ పడుతున్నది. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ గత కొద్ది వారాల్లో వాషింగ్టన్‌లో రెండు సార్లు మకాం వేశారు. ప్రమాణ స్వీకారానికి హాజరు కావడం కోసం వెళ్లిన ఆయన క్వాడ్ కూటమికి చెందిన ఇతర విదేశాంగ మంత్రులతో పాటు అమెరికా నూతన విదేశాంగ మంత్రిని కలుసుకున్నారు. కానీ ట్రంప్‌తో ఫోటో తీసుకునే అవకాశం మాత్రం ప్రమాణ స్వీకారానికి ముందు జరిగిన విందు సందర్భంలో ముఖేష్, నీతా అంబానీలకే దక్కింది. ఇప్పుడు వాషింగ్టన్ లో మంత్రుల కన్నా మహా కుబేరులకే ఆధిక్యత వచ్చింది. మోడీ సర్కారు ట్రంప్ చాంచల్యాలపైన ఆధారపడి అడుగులు తప్పుగా వేయడంగాక మరింత వ్యూహాత్మక స్వాతంత్ర్యం పునరుద్ధరించుకునే విధంగా తీవ్రమైన మందగమనంలో పడిన భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి తగిన విధంగా తన వ్యూహాన్ని పునరుల్లేఖించుకోవాలి. కానీ, విదేశీ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ చేస్తున్న బెదిరింపులు, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) నుంచి, వాతావరణ మార్పులకు సంబంధించిన పారిస్ ఒప్పందం నుంచి అమెరికా బయటకు వస్తుందన్న ప్రకటనలు ప్రపంచ వ్యాపితంగా తీవ్ర ప్రభావం చూపుతాయి. భవిష్యత్తరాలకు అరిష్టదాయకంగా పరిణమించనున్నాయి. కోవిడ్–19 మహమ్మారిని అదుపు చేయడంలో డబ్ల్యుహెచ్ఓ విఫలమైందనీ, చైనా పట్ల పక్షపాతిగా వ్యవహరించిందని ఆరోపిస్తూ రానున్న 12 నెలల్లో ఆ సంస్థకు చెల్లిస్తున్న మొత్తాలను పూర్తిగా నిలిపివేస్తామన్నారు. డబ్ల్యుహెచ్ఓ నుండి వైదొలగే నిర్ణయం అసలు ఊహించనిది కాకపోయినా తొలిరోజునే అంతటి దుర్మార్గంగా ప్రకటిస్తారని అనుకోలేం. ఆయన అధ్యక్షునిగా ఉన్నపుడు డబ్ల్యుహెచ్ఓ ను 'పూర్తిగా చైనా యాజమాన్యంలోని.. దాని నియంత్రణలోని సంస్థ' వంటి తీవ్ర విమర్శలు చేసిన వ్యక్తి డోనాల్డ్ ట్రంప్. ఆ సంస్థకు నిధుల విడుదల నిలుపుదల చేస్తూ 2020 సంవత్సరంలో ప్రయత్నించినా పదవీకాలం ముగుస్తున్న దశలో అది ఆచరణకు రాలేదు కనుక ప్రపంచ మానవాళికి ఊరట కలిగింది. తాజాగా ట్రంప్ చేసిన ప్రకటన అమలులోకి వస్తే డబ్ల్యుహెచ్ఓ కు సమకూరే నిధుల్లో 18 శాతం మొత్తాలు ఆగిపోతాయి. ఆ సంస్థ ఆరోగ్య కార్యకలాపాలకు ముఖ్యంగా ఎయిడ్స్, టిబి వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణకు, ప్రమాదకరమైన అంటువ్యాధుల అదుపునకు చేపడుతున్న చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. అంతేగాక ప్రాణ రక్షక ఔషధాలు ప్రపంచవ్యాప్తంగా హెచ్చుతగ్గులు లేకుండా అందరికీ అందుబాటున ఉండేలా చూడడం, విశ్వమంతటా ఆరోగ్య వ్యవస్థలు పటిష్టంగా నిర్వహింపజేయడంలో డబ్ల్యుహెచ్ఓ నిర్వహిస్తున్న పాత్ర బలహీనపడే ప్రమాదం ఏర్పడుతుంది. 2015 డిసెంబరులో పారిస్‌లో ఒక ఒప్పందానికి వచ్చినా అనేక తర్జన భర్జనల అనంతరం 2016 సెప్టెంబరులో అమెరికా అందులో చేరింది. ప్రపంచంలో అత్యధిక స్థాయిలో హరిత వాయువులను విడుదలజేసే అతి పెద్ద కాలుష్యకారి అమెరికా. ట్రంప్ మొదటిసారి అధికారంలోకి రాగానే పారిస్ ఒప్పందానికి చెల్లు చీటీ ఇచ్చారు. 2021లో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జో బైడెన్ పారిస్ ఒప్పందంలో అమెరికా తిరిగి చేరేందుకు ఉద్దేశించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తొలి సంతకం చేశారు. ట్రంప్ రెండో సారి శ్వేత సౌధంలోకి అడుగిడిన వెంటనే చేసిన పారిస్ ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం

# ఏజెన్సీలో ప్రాంతంలో వీరు రూటే సపరేటు !

## ఇసుక వద్ద నుండి బంగారం వరకు అన్ని మావద్దే తాకట్టు ?

- ఏ అధికారి వచ్చిన విందులతో సరిపెడతాం.... వ్యాపారస్తులు- అక్రమాలు కు కేరాఫ్ అడ్రస్ మా వర్గమే !- ఎన్ని కథనాలు రాసుకున్న రాసుకోండి.. బడాబాబులు- చరవాణిల సైతం తాకట్టు పెట్టుకుంటున్న కిలాడీలు- అమాయక గిరిజలను నిలువు దోపిడీ చేస్తున్న పత్తి వ్యాపారస్తులు




అశ్వారావుపేట జనవరి 28 (తెలంగాణ పత్రిక):ఏజెన్సీ ప్రాంతంలోని అమాయకమైన గిరిజనులకు వ్యవసాయం పేరుతో పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చిన సమయానికి కొందరు వ్యాపారస్తులు గిరిజనులను రాబందుల పీకు తింటూ వారికి నచ్చిన రేట్లు నిర్ణయిస్తూ పండించిన పం టను తక్కువ రేట్లకే విక్రయాలు జరిపి అధిక మొత్తంలో లాభాలను అర్చిస్తున్నారు ఇంతే కాకుండా కొందరు ఆయా గ్రామాలలో దిష్టి వేసి వారి వద్ద ఉన్న ఇసుక నుండి బంగారం వరకు తాకట్టు రూపంలో పెట్టుకుని వారిని హింసిస్తుంటారు చివరికి గిరిజనులను సమాచారం కోసం ఉపయోగించే చరవాణిని సైతం తాకట్టు పెట్టుకునే స్థాయికి చేరుకోవడం శోచనీయంగా మారింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని దిగు ప్రాంతాలు అయినా రామన్నగూడెం, బచువా రు గూడెం, గుమ్మడవల్లి, వడ్డెరంగాపురం, చెన్నాపురం, ఆసుపాక, నందిపాడు, మావుళ్ళవారిగూడెం, రెడ్డిగూడెం తిరుమల కుంట. వంటి ప్రాంతాలలో పట్టణానికి చెందిన ఒకే వర్ణానికి చెందిన బంధుమిత్రులు వివిధ ప్రాంతాల్లో పత్తి, కందులు, పెసర, ధాన్యం, చింతపండు, తేన. వంటి అటవీ ఉత్పత్తులను యదేచ్ఛగా విక్రయాలు జరిపి వీటిని ఆంధ్ర ప్రాంతానికి చెందిన రాజమండ్రి, గుంటూరు, కాకినాడ, మచిలీపట్నం. తెలంగాణలోని హైదరాబాద్, మహబూబ్నగర్, కరీంనగర్. వంటి ప్రాంతాలకు భారీ వాహనాలు( లారీలు) తో తరలించి అక్రమ చీకటి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి వాటిని అరికట్టాల్సిన అధికార యంత్రాంగం మౌనంగా ఉండటం గల కారణం కేవలం అశ్వరావుపేట మండలం అంతా ఒకే వర్గానికి చెందిన వారు శాసించటమే ప్రధానంశం.

**పట్టణం వాసులు మా బంధువులే అన్నట్టు ధీమా !**

పట్టణంలోని కొందరు వ్యాపారస్తులు మాటున ఏజెన్సీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు అక్రమ చీకటి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు నిజానికి ఏజెన్సీ ప్రాంతంలో ఉంటున్న వారికి పట్టణంలో ఉన్న వారికి ఎటువంటి సంబంధం లేకపోయినప్పటికీ ఎక్కడో సుదీర్ ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాలకు వలసలు వచ్చి ఆ ప్రదేశంలో ఉన్న గిరిజనులకు వ్యవసాయం పేరుతో పెట్టుబడిలు ప్రారంభించి వారి వద్ద నుండి అధిక మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్న వీరును మాత్రం కాపాడేది ఒకే వర్గానికి చెందిన వారిని చెప్పుకోవచ్చు అటువంటి వర్గానికి చెందిన వారు అశ్వరావుపేట పట్టణంలోని కొందరు మీడియాలో కొనసాగుతూ మరికొందరు వ్యాపార రంగంలో చక్కని తిప్పుతుంటారు ఇటువంటి వారిని చూసుకొని ఏజెన్సీ ప్రాంతంలో కొందరు పత్తి వ్యాపారస్తులు ఏజెన్సీ



చట్టాలను ఉల్లంఘిస్తూ అమాయక గిరిజనుల చరవణీలను సైతం తాకట్టు పెట్టుకొని వడ్డీలను బకాసురుల్ల మింగేస్తున్నారు.

**పండిన పంట రేటు నిర్ణయంలో సిండికేట్**

ఏజెన్సీ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలైన గిరిజనులకు వ్యవసాయం పేరుతో పెట్టుబడులు పెట్టిన తరువాత పంట చేతికి వచ్చే సమయానికి అశ్వరావుపేట పట్టణంలో వ్యాపారాలు చేస్తున్న బడాబాబులు ఏజెన్సీ ప్రాంతంలో నివాసాలను ఏర్పాటు చేసుకున్న పత్తి వ్యాపారస్తులు ఓ సిండికేట్ గా ఏర్పడి గిరిజనులు పండించిన పంట పై రేట్లు సైతం నిర్ణయించి మీకు పెట్టుబడి పెట్టాము. కదా ! మాకే ఇవ్వాల్సిందే ! మేమే విక్రయాలు జరుపుతూ ! అంటూ గిరిజనులను చిత్రహింసల గురి చేస్తున్న సంఘటన లేకపోలేదు. ఇటువంటి ఘటనలు అశ్వరావుపేట



మండలంలో ఉన్న 30 పంచాయితీలో ఇదే ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటువంటి వారిని కాపాడేందుకు పట్టణంలో ఉన్న కొందరు అన్నదండలు ఉండటమే ప్రధానంశం. ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి చీకటి దండాలు నడుపుతున్న బడాబాబులకు అండదండలు అందించే వారు ఉండటంతో పత్రికల్లో ఎన్ని కథనాలు రాసిన మాకు ఒరిగేదేమీ లేదంటూ దేమా వ్యక్తం చేస్తున్న ఘటనలు ఏజెన్సీ మండలంలోని దిగువ ప్రాంతాలైన నందిపాడు, కొడుములపాడు, రామన్నగూడెం. వంటి



ప్రాంతాల్లో ఘటన లేకపోలేదు. ఏజెన్సీ ప్రాంతాల్లో చేస్తున్న వ్యాపారాలు అక్రమ వ్యాపారాలు అయినప్పటికీ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి అక్రమ చీకట వ్యాపారాలు కొనసాగుతున్న వీటిని ప్రోత్సహించడమే కాకుం డా ఎవరు నిర్మూలిస్తారో వారి అంతు చూస్తూ ఖబర్దార్ అంటూ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న బడాబాబులు ఛాలెంజ్లు విసరటంపై సర్వోత్తరం చర్చలు జరుగుతున్నాయి పత్రికా ప్రకటనలో ప్రకటించినప్పటికీ మాకు ఒరిగేదేమీ లేదంటూ దేమా వ్యక్తం చేయటం నిజానికి ఏజెన్సీ ప్రాంతాన్ని కొల్లగొట్టటమే ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ చీకట వ్యాపారాల వ్యాపారస్తులపై నిగా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అశ్వ రావుపేట పట్టణ వాసులు కోరుకుంటున్నారు

## మాజీ మంత్రి వనమాను కలిసిన మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్స్‌శాలువా కప్పి ఘన సత్కారం..





కొత్తగూడెం ఆర్ సి జనవరి 28 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని మాజీ మంత్రి వర్మ వెంకటేశ్వర గారి నివాసంలో.కొత్తగూడెం మున్సిపాలిటీ పాలకవర్గం పూర్తయిన సందర్భంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు ను మర్యాద పూర్వకంగా కలిసిశాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్స్ అంబుల వేణుగోపాల్, కేసంశెట్టి సుజాత, వేముల ప్రసాద్ బాబు, మాజీ కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, దూడల కిరణ్ కలిసారు.బి ఫామ్ ఇచ్చి గెలిపించడంతో పాటుగా వార్డుల అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు.

## రైతు మహా ధర్నాకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు



గరిడేపల్లి,జనవరి 28(తెలంగాణ పత్రిక):నలగొండలో మంగళవారం జరిగిన రైతు మహాధర్నకు గరిడేపల్లి మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సర్వారం పిఎసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటనారాయణ, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి రామ్ సైదులు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మా శెట్టి శ్రీహరి, భాస్కర్ కీతారామారావు మాజీ ఎంపీటీసీలు శోభన్ బాబు హేమ్లా నాయక్ ప్రధాని సైదులు వినోదు కుక్కునూరు అంజయ్య, సోమ శేఖర్, లింగయ్య, నగేష్ పాల్గొన్నారు

## మాదిగ జాతి ముద్దుబిడ్డ మందా కృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేసిన దళిత నాయకులు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 28: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల మఠంపల్లి మండల కేంద్రంలోని మంగల వారం అంబేద్కర్ ప్రధాన కోడలిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ ఆనాది నుండి అంటరానితనానికి గురవుతున్న మాదిగలను మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా బాహ్య ప్రపంచానికి పరిచయం చేశారని ఈరోజు సగర్వంగా నేను మాదిగను అని గర్వంగా చెప్పుకుంటున్నామంటే ఆ ఘనత కృష్ణ మాదిగకే దక్కిందని కృష్ణ మాదిగ అంటే మాదిగల నాయకుడే కాకుండా సబ్బండ వర్గాల జాతి బిడ్డగా ఆయనను గుర్తు చేసుకుంటున్నారని గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినప్పటికి మందా కృష్ణను ఎవరు గుర్తించలేదని ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు ను ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయం అని అన్నారు. మందకృష్ణమాదిగ 30ఏళ్ల పోరాటానికి అరుదైన గౌరవం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడిబొడ్డున జరిగే వెయ్యి గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమానికి మండలంలోని ప్రతి గడప నుండి డప్పుతో తరలిరావాలని, గడపకో డప్పు గ్రామానికో బస్సు నినాదంతో కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో. దళిత నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడాసామాగ్రి పంపిణీ




నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:–జనవరి 28: పి ఎం జె ఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్ గారి సౌజన్యంతో రూ 10, 000/ లు విలువ కలిగిన క్రీడా సామాగ్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమంలో మదన్ మోహన్ గారు మాట్లాడుతూ విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు కార్యక్రమంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి లయన్ కంభంపాటి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ ఖాన్ కొణతం ఉన్న వెంకటరెడ్డి ఎడవల్లి జానయ్య నెమ్మది వెంకటేశ్వర్లు పిడి ఎం యాదగిరి కురివెళ్ల శ్రీనివాసరావు మాధవి అన్నపూర్ణ భానుమతి నాగమణి పాల్గొన్నారు.

## ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

# ఎన్నికల కోసమే ప్రజలను మభ్యపెట్టడమే ప్రభుత్వం పని

పినపాక ఆర్ సి,, జనవరి 28,,తెలంగాణ పత్రిక :అడ్డమైన పథకాలతో ప్రజలను మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పథకాలతో మండలంలోని ఒక గ్రామమును ఎంచుకొని కేవలం అర్హులైన రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వడాన్ని తీవ్రంగా విమర్శించారు.ఏజెన్సీ ప్రాంతంలో ఎంతోమంది గిరిజన గిరిజనేతరులు రైతులు పోడు భూములు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.అలాంటి అర్హులైన రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడం ఇదెక్కడి న్యాయమని తెలిపారు.కేసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి రైతుకు రైతుబంధు తోపాటు రైతు చనిపోతే రైతు బీమా ఇచ్చిందని అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రైతు భరోసా రుణమాఫీ చేస్తానని చెప్పి తిండి పెట్టే రైతులను తీవ్ర ఇబ్బందులు పెట్టడం సరికాదని అన్నారు.గిరిజనుల సమస్యలు చెప్పుకుందాం అనుకుంటే కనీసం గిరిజన శాఖ మంత్రి, కూడా లేరని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వల్లో గిరిజన శాఖ మంత్రి లేరని,అసలు గిరిజన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండి ఏం చేస్తున్నారని మండిపడ్డారు.పంట పండించే ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ నిలపాడి



రైతు భరోసా వచ్చేంత వరకు పోరాడుతామని అన్నారు.అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న సమయంలో కాంగ్రెస్ అధిష్టానం మయ పథకాలతో ప్రజలను మభ్యపెట్టడం కోసమే చేస్తున్న పని అని, గ్రామాలలో ఎవరు కూడా వినే పరిస్థితి లేదని తెలిపారు. ఎన్నికల్లో ఆరు గ్యారంటీల తోపాటు 420 హామీలు ఇస్తామని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు ఈ సమావేశంలో పోగు వెంకటేశ్వర్లు బుడగం రాము ఊకె రామనాథం బైరిశెట్టి చిరంజీవి రావుల కనకయ్య ఎస్డి ఫజల్ గుడ్ల రంజిత్ చిట్టి మల్ల ప్రవీణ్ దాసరి సాంబయ్య కల్లూరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# డాక్టరమ్మకు మద్దతుగా పినపాక యువత,పెద్దలు

- రోగుల ను కంటికి రెప్పలా కాపాడుకునే వైద్యురాలు దుర్గ భవాని
- అర్ధరాత్రి ఫోన్ చేసినా కూడా స్పందించే గుణం మా మంచి డాక్టర్ అమ్మ ది
- వైద్య సిబ్బంది మధ్య విభేదాలు ఉంటే అంతర్గతంగా పరిష్కరించుకోవాలి తప్ప రోడ్డున పడకూడదు
- ప్రజా వైద్యురాలు దుర్గ భవాని ని ఇబ్బందులకు గురిచేస్తే మూల్యం తప్పదు
- డాక్టర్ దుర్గ భవానికి సంఘీభావం తెలిపిన పినపాక యువత, కాంగ్రెస్ పార్టీ పెద్దలు

పినపాక ఆర్ సి,, జనవరి 28,,తెలంగాణ పత్రిక :వైద్యో నారాయణో హరి అనే నానుడికి కట్టుబడి పినపాక ప్రాథమిక కేంద్రానికి చెందిన వైద్యర్యాలు దుర్గాభవాని రోగుల మండల పొందారని పినపాక యువత, కాంగ్రెస్ పార్టీ పెద్దలు అన్నారు. మంగళవారం వారు పినపాక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంలో ఆ ప్రాథమిక కేంద్రంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న వివాదాలపై ఆరా తీశారు. అనంతరం ఆ ప్రాథమిక కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. కుటుంబం అన్నాక అనేక సమస్యలు ఉంటాయని వాటిని అంతర్గతంగా పరిష్కరించుకోవాలి తప్ప ఇలా వీధికి ఎక్కడం తగదని అన్నారు. అనంతరం పలువురు యువకులు మాట్లాడుతూ%ొా% పినపాక ప్రాథమిక కేంద్రం వైద్యురాలు దుర్గ భవాని రోగుల మన్ననలు పొందిందన్నారు. ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన 24 గంటలు అందుబాటులో ఉంటున్న ప్రజా వైద్యురాలు దుర్గ భవాని అని



అన్నారు. ప్రభుత్వ వైద్యశాల అంటేనే చీదరించుకుని ఈ రోజులలో%ొా% పినపాక ప్రాథమిక కేంద్రానికి ఓపి గణనీయంగా పెరిగిందంటే ఆ వైద్యురాలు అందిస్తున్న వైద్య సేవలే కారణమన్నారు. వైద్య వృత్తిని అంకిత భావంతో నిర్వహిస్తున్న దుర్గ భవాని పై అనుచిత వ్యాఖ్యలు చేసిన, ఉన్నతాధికారులు ఒత్తిళ్లకు తలొగ్గి ఎలాంటి చర్యలకు పూనుకున్న నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నా.రు

## పరీక్షకు ఫీజు కట్టిన ప్రతి ఒక్క విద్యార్థి

# పరీక్షలకు హాజరు కావాలి

**- పరీక్షలకు హాజరుకాని విద్యార్థులకు ఫెల్ అయినట్లు రిపోర్టు ఇవ్వడం జరుగుతుంది - కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు**

వెల్దుర్తి మండలం జనవరి 28 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంశ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తి. పత్రికా ముఖంగా తెలియజేయు తెలియజేస్తున్నామని కళాశాలలో చదువుతున్న ప్రథమ సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంబంధించిన పరీక్షలు కళాశాలలో నిర్వహించడం జరుగుతుంది పరీక్ష ఫీజు చెల్లించిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా హాజరు కావాలని తెలియజేస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రింది పరీక్షలు ఎవరైనా రాయకపోతే వార్షిక పరీక్షల్లో ఫెయిల్ అయినట్లు



రావడం జరుగుతుందని హాజరు కావాలని ప్రథమ సంవత్సర విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష జనవరి 30. వా తేదీన ఉదయం 10:00 నుండి మధ్యా హ్నం 1:00 వరకు నిర్వహించడం జరుగుతుంద ని. ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష జనవరి 31వ తేదీ.రోజు ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం1:00 నిర్వహిం చడం జరుగుతుందని ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ 1.2.2025 10:00 నుండి మధ్యాహ్నం 1:00 నిర్వహించడం జరుగుతుందని పరీక్షకు సంబంధించినటువంటి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు తెలియజేయ

## ఘనంగా వాసవి మాత దేవాలయంలో

# సామూహిక కుంకుమార్చన





సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 28సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని 2వరోజు మంగళవారం సామూహికంగా మహిళలతో కుంకుమార్చన కార్యక్రమం ఘఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు120 మంది మహిళలు ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వాసవి మాలాధారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్, కల కోట లక్ష్మయ్య మాట్లాడుతూ ఈనెల 31న వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని ఐదు రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 2వ రోజు కుంకుమార్చనలు, వాసవి మాత పారాయణం, లలితా పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించినట్లు తెలిపారు. నేడు బుధవారం 102 కలశములతో మాలధారణ స్వాములతో శోభాయాత్ర నిర్వహించి శ్రీ వాసవి మాతకు మహా అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30న పెద్ద ఎత్తున సాయంత్రం శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు. భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, తోట శ్యాంప్రసాద్, పోలా రాధాకృష్ణ, వెంపటి శబరినాథ్,ఈగ దయాకర్, బిక్కుమల్ల కృష్ణ, నూక రవిశంకర్, మంచాల శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, తోట రమేష్, మీలా వంశీ, బజ్జూర్ శ్రీనివాస్, దోగుపర్తి ప్రవీణ్, గుమ్మడవెల్లి శ్యామ్, యామ సంతోష్, వంగవీటి రమేష్, సింగరకొండ ప్రదీప్ కుమార్ ,చిలుకల స్వాతి శ్రీనివాస్, సింగిరికొండ కరుణశ్రీ, దేవరశెట్టి ఉమారాణి, తెడ్లపల్లవి, లకుమారపు పద్మ, తెడ్ల రాధిక, పోలా సుధామని, కలకోట అనిత, తేడ్ల పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

## మందా కృష్ణ మాదిగ చిత్రపటానికి

# పాలాభిషేకంచేసిన ఎం జె ఎఫ్ పాత్రికేయులు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి జనవరి 28:సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో మాదిగ జర్నలిస్ట్ ఫారం ఆధ్వర్యంలో మంగళవారం మఠంపల్లి ప్రధాన రహదారిపై పద్మశ్రీ అవార్డు గ్రహీత సామాజిక ఉద్యమనేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మాదిగ జర్నలిస్ట్ ఫారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాదిగ జర్నలిస్ట్ ఫారం అధికార ప్రతినిధి దేవపంగు బాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల నుండి సుదీర్ఘ పోరాటం చేస్తూ అనేక సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుట్టి వారికి న్యాయం చేసిన మరో అంబేద్కర్ మందకృష్ణ మాదిగ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక ఏర్పాటు చేయడంతో పాటు, సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ గురించి సహకారం అందించి ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ తీర్పునివ్వడం ఆశించదగ్గ విషయమని, దీనిలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగా ఎస్సీ వర్గీకరణ కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ తెస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో తలపెట్టిన "లక్ష డబ్బులు వేయి గొంతుకలు" కార్యక్రమానికి మాదిగ మాదిగ ఉప కులాలు ప్రజలు, విద్యార్థులు, మహిళలు ,మాదిగ జర్నలిస్టులు,యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు పల్లె సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, జిల్లా నాయకులు కాంపాటి సందీప్, నియోజకవర్గ అధ్యక్షులు బయ్యారపు రవీందర్, కోశాధికారి రుద్ర పందు శ్యామ్,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాస్ గోపి, మఠంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జయరాజు ,మఠంపల్లి మండల ఉపాధ్యక్షులు చిలక సైదయ్య, ప్రధాన కార్యదర్శి మంగయ్య, కోశాధికారి కొత్తపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

# ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలి

**- విద్యాశాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 28 (తెలంగాణ పత్రిక):జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మార్చి 21 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులకు సిద్ధం చేయడం కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల వారిగా పదవ తరగతి పరీక్షలలో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధించడం కోసం ఆయా పాఠశాలలు అనుసరిస్తున్న విధానం గురించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల మాదిరిగానే జిల్లా పదవ తరగతి పరీక్షలో ఈ సంవత్సరం కూడా పై భాగంలో నిలిచేలా ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేకంగా చదివించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణకు ఇంకా నెలన్నర సమయం మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థుల వెనుకబడి ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించి 100శాతం ఉత్తీర్ణత తీసుకురావాలని అన్నారు. జనవరి మొదటి వారం వరకే సిలబస్ పూర్తి అయినందున ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమయం కేటాయించి చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకొని చదివించాలని అన్నారు. అదనపు సమయాల్లో చదివిస్తున్నందున విద్యార్థులకు స్నాక్స్ కొరకు 25 లక్షల రూపాయలు అందిస్తానని వాటిని ఉపయోగించి విద్యార్థులకు స్నాక్స్ అందించాలని అన్నారు. అన్ని సబ్జెక్టులలో ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని విద్యార్థుల వారీగా టెస్టుల వారీగా అసైన్మెంట్ షీట్




అన్ని పాఠశాలలో ఉండాలని అన్నారు. అలాగే పిల్లల అభ్యసన స్థాయి విషయాన్ని పేరెంట్స్ కు తెలియజేసి పిల్లలు బాగా చదివేల వారిని కూడా ఇన్వాల్వ్ చేయాలని అన్నారు. అనాధలు మరియు నిరుపేద విద్యార్థులపై వారి వ్యక్తిగత సమస్యలు ప్రభావం చూపకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అవసరమైతే ఇతర శాఖల సహకారం కూడా అందిస్తామని తెలిపారు. ఈ నెలన్నర రోజులు విద్యార్థులు ఆబ్సెంట్ కాకుండా చూడాలన్నారు. విద్యార్థులు స్వేచ్ఛ చదివే అవకాశం ఇవ్వాలని, వారికి పెట్టే ఆహారం కూడా పూర్తిస్థాయిలో తినేలా చూడాలని అన్నారు. విద్యార్థి జీవితంలో కీలకమైన ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే భవిష్యత్తులో ఎప్పటికీ మిమ్మల్ని విద్యార్థులు గుర్తుంచుకుంటారని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలు, కేజీబీవీలలో 10,815 మంది విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారని వారందరూ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ద్వారా పరీక్షకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాలో ప్రైవేట్ స్కూళ్లలో 3,309 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారని అన్నారు. ఉమ్మడి పరీక్ష సెక్రటరీ షౌకత్ అలీ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మయ్య, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్యం అందించాలి

**ప్రోగ్రామ్ అధికారి రణధీర్**


ఏటూరునాగారం(ములుగు) జనవరి28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము ములుగు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ఆదేశానుసారం ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలను అందించేందుకు ఒక్కరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మరియు డాక్టర్ పవన్ కుమార్ లు మాట్లాడుతూ జాతీయ నాణ్యత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలను ప్రజలకు అందించినట్లయితే గ్రామస్థాయిలో ప్రజలకు ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఇచ్చే ఆరోగ్య కార్యక్రమాలు మరియు సేవలు మెరుగుపడి వైద్య ఆరోగ్య శాఖపై నమ్మకం పెంపొందించే దిశగా శిక్షణ కార్యక్రమంఉపయోగపడుతుందని తెలిపారు.



స్త్రీలకు గర్భిణీ స్త్రీలు,పిల్లలు, యుక్త వయస్సు వైద్య సేవలతోపాటు కుటుంబ సంక్షేమంలోని నియంత్రణలో పాటించాల్సిన తాత్కాలిక పద్ధతులు మరియు శాశ్వత పద్ధతులపై ,సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు మరియు రోగి హక్కులు భద్రత పై సమగ్ర శిక్షణను కల్పించారు.ఈ కార్యక్రమంలో డిపివో చిరంజీవి, శరత్,డెమో సంపత్,హెచ్ ఈ ఓ సురేష్ బాబు, ఎమ్ ఎల్ ఎచ్ ఈ పి మరియు ఏ ఎన్ ఎమ్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కానీ కలెక్టర్ లేని గ్రీవెన్స్ ఎందుకు ప్రజలను మోసం చేయడానికా?

## అడిషనల్ కలెక్టర్ ను ప్రశ్నించిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్



కొత్తగూడెం ఆర్ సి జనవరి 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించేటటువంటి ప్రజావాణిలో జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన కలెక్టర్ గారు ప్రజావాణిలో ఉండకపోవడం, ప్రజల సమస్యలు పరిష్కారం కాకపోవడం, సమస్యలు పరిష్కారం కానీ ప్రజావాణి ఎందుకని కలెక్టర్ రాని ప్రజావాణి ఎందుకని ఈరోజు ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ గారిని ప్రశ్నించిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్. దీనికి అడిషనల్ కలెక్టర్ సమాధానం చెబుతూ కలెక్టర్ ఢిల్లీ వెళ్లారు అందుకే లేరు అని చెప్పగా, ఈ యొక్క గ్రీవెన్స్ డే కి కాదు మునుపుగూడ కలెక్టర్ ప్రజావాణిలో అందుబాటులో ఉండట్లేదు, సమస్యల పరిష్కారం కావట్లేదు. సమస్యల పరిష్కారం కానీ, ప్రజలను మోసం చేసే ప్రజావాణిని బంద్ అయిన పెట్టండి లేదా కలెక్టర్ గారు ప్రజావాణిలో ఉండాలనిలేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళనలు చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నవతన్, వాసు మల్ల. గౌతం, శ్రీకాంత్ మూర్తి బీసీ సంఘం నాయకులు పెచ్చటి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పీడిఎస్ రేషన్ బియ్యం 430 బస్తాల పట్టివేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, అప్ప రాజు పల్లి గ్రామంలోని రాజరాజేశ్వరి రైస్ మిల్లును కేంద్రముగా చేసుకొని, బొలెరో, టాటా ఏస్, లెక్కలేనన్ని ఎక్సెల్ బండ్ల సహాయంతో ముమ్మురంగా కొంతమంది స్థానిక అధికారుల, అండదండలతోనే వారి అక్రమ వ్యాపారానికి అవధులు లేకుండా పోయాయి. కాని చివరకు ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి పోవడంతో, దీన్ని తీవ్రంగా పరిగణించిన నేపథ్యంలోనే, పిడిఎస్ రేషన్ బియ్యం అక్రమ దందా, గత కొంతకాలంగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు, ఒక లారీ పీడియస్ బియ్యం పట్టుకోవడం జరిగిందని, ఓ ఎస్ టి. టాస్క్ ఫోర్స్ ప్రభాకర్ రావు తెలిపారు.



# ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా అందిస్తుంది

**- కంచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 28. మీడియా ద్వారా మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంఅని ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా అందిస్తుందని గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి అన్నారు. వలిగొండ మండల కేంద్రంలో మాట్లాడుతూ .ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా డబ్బులను ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సాంకేతిక లోపం వల్ల డబ్బులు ఖాతాలలో జమ కావడం కొంచం ఆలస్యం అయినంత మాత్రాన బీ ఆర్ ఎస్ నాయకులు రాద్ధాంతం చెయ్యడం ఇకనైనా మానుకోవాలని. చిల్లర రాజకీయాలు మానుకొని మంచిని స్వాగతించాలని అదే నిజమైన రాజకీయ నాయకుడి లక్షణం అని హితవు పలికారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన గోపు రాజేష్

జనవరి 28 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అపద్బాంధవుడు అత్యవసర పరిస్థితుల్లో అవసరమున్న వారికి వెంటనే స్పందిస్తూ రక్తదానం చేస్తూ సామాజిక సేవ కార్యకర్త గోపు రాజేష్ అత్యవసర చికిత్స నిమిత్తం హరిత పేషెంట్ కి ప్లేట్లెట్లు అవసరం అవ్వగా స్పందించి ప్లేట్లెట్స్ అందజేయడం జరిగింది.



# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

జనవరి 28 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణానికి చెందిన 202 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 2 కోట్ల 2 లక్షల రూపాయల విలువగల చెక్కులను, 59 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 19 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామ్మోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు పట్టణ వార్డు నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు




భీమారం జనవరి 28(తెలంగాణ పత్రిక ): భీమారం మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఉన్నటువంటి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 368 లో 5 ఎకరాల భూమిని క్రీడా ప్రాంగణం కోసం కేటాయించారు. స్థానిక నాయకులు నల్లాల రాజలింగు పొడేటి రవి మాట్లాడుతూ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వెంకటస్వామి మరియు పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ దృష్టికి తీసుకెళ్లంగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులకు క్రీడా ప్రాంగణం చుట్టూ సరిహద్దులు వేయాలని ఆదేశాలు జారిచేసారు.సోమవారం రోజున రెవెన్యూ అధికారులు క్రీడా ప్రాంగణానికి హద్దులు వేయగా స్థానిక కాంగ్రెస్ నాయకులు పోడేటి రవి సొంత డబ్బులు 50 వేల రూపాయలు అదేవిధంగా నల్లాల రాజలింగు 20 వేల రూపాయలు విరాళం అందించి ఈ డబ్బులతోటి రెండు జెసిబి లు మూడు బ్లేడ్ ట్రాక్టర్ లను తీసుకొచ్చి గ్రౌండ్ లో గల చెట్లను తీసివేస్తూ గ్రౌండ్ చేసే చదును చేసే కార్యక్రమం చేపట్టారు.ఈ క్రీడా ప్రాంగణానికి హద్దులకు సహకరించిన ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యేకి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉప్క మల్ల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్ నాయ క్, నర్సింగాపూర్ మాజీ సర్పంచి మల్లేష్, వేల్పుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి భూక్య తిరుమల లక్ష్మణ్, సంధనవేణి అజయ్, మండల యువజన నాయకులు ఆవిడపు రవితేజ, చెన్నూర్ నియోజకవర్గ యూత్ ఇన్చార్జ్ అరకాల రమేష్, కొక్కుల నరేశ్, కొక్కుల శేఖర్, కొత్త సత్తి రెడ్డి, ఎలికేశ్వరం మాజీ సర్పంచ్ కొడిపె సమ్మయ్య, దాసరి ప్రకాష్, కొమ్ము అశోక్ యాదవ్, కాల్వ శ్రీను, పెద్దల బాపు,అనపర్తి రమేష్,బలరాం రెడ్డి, దాడి తిరుపతి రేణిగుంట్ల అశోక్,విజయ నాయక్, ఎండి ఫక్రుద్దీన్,మరియు యువత,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఊరడమ్మ లక్ష్మీ మాత బోనాల జాతర ఉత్సవాలు


తెలంగాణ పత్రిక జనవరి 28న్యాల్కల్ మండల పరిధిలోని మల్గి గ్రామంలో అంగరంగా వైభవంగా ఊరడమ్మ లక్ష్మీ మాత బోనాల జాతర లో భాగంగా మరియమ్మకు బోనాలు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి జగన్నాథ సామాజికవేత్త కొలన్ నర్సింహారెడ్డి లక్ష్మీ మాత ఆలయం కమిటీ సభ్యులు సిద్దారెడ్డి భూమా రెడ్డి విట్టల్ రాజు సంజు రెడ్డి బీమన్న అర్జున్ యువనాయకులు ప్రతాప్ రెడ్డి జైపాల్ రెడ్డి నర్సింహారెడ్డి దత్తు మారుతి కృష్ణ మహేష్ నగేష్ సునీల్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు





# చీకుర్తి లో యుపిఎస్ పత్రాల కాల్చివేత...

తెలంగాణ పత్రిక జనవరి 28 న్యాల్ కల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తి లో యూనియన్ పెన్షన్ స్కీం పత్రాలు కాల్చివేయడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు రేష్మ యాస్మిన్ తెలిపారు. ఇప్పటికే సిపిఎస్ వల్ల ఉపాధ్యాయులకు తీరని నష్టం జరుగుతుందని మరియు ఏప్రిల్ 1 నుంచి అమలు చేసే యుపిఎస్ వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ తీరని నష్టం జరుగుతుందని ఆమె అన్నారు వెంటనే యూపీఎస్ అమలు నిర్ణయం వెనక్కి తీసుకోవాలని యుపిఎస్ పత్రాలను కాల్చి వేయడం జరిగింది ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని కోరడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు



స్వరూప రాణి రాజేశ్వరి హంస నీలకంఠయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదు...

**- సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ**



మునగాల - ప్రతినిధి, జనవరి 28, (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలను ఇచ్చి కాలయాపన చేయడం దురదృష్టకరమని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో రకాల హామీలు ఇచ్చి, కేంద్ర పార్టీ పెద్దలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను తీసుకుని వచ్చి వారితో కూడా చెప్పించారు. అలాగే వారి పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే డిసెంబర్ 9 న అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారు. అదికారం చేపట్టిన తర్వాత వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి విస్మరించారు. ఆపైన పార్లమెంటు ఎన్నికల్లో దేవుళ్ల మీద ఒట్లు వేసి నమ్మించి పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందారు. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా అమలు చేస్తామని ఆ తదుపరి డాక్టర్ అంబేద్కర్ సాక్షిగా రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 న కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా నాలుగు పథకాలను అమలు చేస్తామని చెప్పి ఆరోజు అర్ధరాత్రి నుంచి అర్హులైన వారి అకౌంట్ లలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎమౌంట్ వేస్తామని చెప్పి చివరికి మండలానికి ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా గుర్తించి కేవలం ఆయా గ్రామాల్లో పూర్తిగా అర్హత గల వారిని కూడా విస్మరించటం బాధాకరమని ప్రజలు మీ మీద నమ్మకంతో అధికారం ఇస్తే ఇలా చేయడం వంచించడమేనని నాడు ఇచ్చిన హామీలను వెంటనే బేషరతుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి గురవుతారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# వేములవాడ బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల జాతర

వేములవాడ, జనవరి 28,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బద్ది పోచమ్మ ఆలయం భక్తులతో జాతరను తలపిస్తోంది. సోమవారం రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆనవాయితీ ప్రకారం మంగళవారం అనుబంధాలయమైన బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకుని బద్దిపోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించారు. వేలాది మంది తరలిరావడంతో అమ్మవారికి బోనం సమర్పించడానికి సుమారు రెండు గంటలకు పైగా క్యూలైన్లలో నిరీక్షించాల్సి వచ్చింది. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.



# మల్లాపూర్ లో సంబరాలు జరుపుకున్న ఎంఆర్పిఎస్ నాయకులు....

మల్లాపూర్ జనవరి 28 2025 (తెలంగాణ పత్రిక) కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించడంతో మల్లాపూర్ మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అనేక సామాజిక ఉద్యమాలు నడిపి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని, 1994లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని స్థాపించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కొరకు పోరాటం చేశారని అన్నారు. 30 సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ఎన్నడూ పదవులను ఆశించకుండా ప్రజల వైపు నిలిచి అనేక సామాజిక ఉద్యమాలను నడిపారని అన్నారు. ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల మాదిగ సంఘాలు ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ, ఏఎంసి డైరెక్టర్ నూతిపల్లి రాజం,పెద్దిరెడ్డి లక్ష్మణ్, ఎర్ర రమేష్,మాట్ల సోమయ్య, నల్ల రాజేశ్వర్, మాట్ల శ్రీనివాస్, నల్ల లక్పతి, మాట్ల శేఖర్, ఆకుతోట రంజిత్, మాట్ల ఆంజనేయులు, కనక సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క ఆదేశాల మేరకు వృద్ధులకు చలి దుప్పట్లు పంపిణీ చేసిన పోలీసు అధికారులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం- జనవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, స్థానిక కొత్తగూడ మండల కేంద్రం కార్లయిలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సూచనల మేరకు, వృద్ధులకు చలి దుప్పట్లు పంపిణీ చేసిన, గూడూరు సిఐ, జి. సూర్య ప్రకాష్, ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎస్ఐ పి. కుశకుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, కొత్తగూడెం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, మాజీ ఎంపీపీ, డి సి సి జనరల్ సెక్రటరీ భానోత్ విజయ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఈర్ప రాజేశ్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కేదాస్ ప్రసాద్, గ్రామ దొర, పటేల్ గ్రామ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి ప్రజలకు వారధి పాత్రికేయులు...

**- :జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ వసంత**

జగిత్యాల జనవరి 28(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు నిలుస్తున్నారని జిల్లా పరిషత్ తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన పాలకవర్గ కమిటీ సభ్యులనుకలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నది కేవలం పాత్రికేయులేనని ఆమె అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పాత్రికేయులు అందరికీ ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమం చేయడానికి తమ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని,పాత్రికేయులు సహకారం అందివ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు వాసరీ రవి



ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్,సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సింగిడి శంకరయ్య,సీనియర్ పాత్రికేయులు సయ్యద్ రసూల్ ,ఏనుగంటి రవి,వాసం లింబాద్రి, అనుపురం లింబాద్రి గౌడ్,పాత్రికేయులు మాణిక్యం గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలో కార్గో లాజిస్టిక్స్ కౌంటర్ ప్రారంభం...




జగిత్యాల జనవరి 28(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి ): రాయికల్ మండలంలో పాత బస్టాండ్ లో కార్గో లాజిస్టిక్స్ కౌంటర్ ని కరీంనగర్ రీజియన్ ఏటీఎం రామారావు ప్రారంభించినారు. అనంతరం పట్టణంలో కరీంనగర్ రీజినల్ మార్కెటింగ్ టీం తో కార్గో సేవల పైన మరియు హోమ్ డెలివరీ పైన ప్రతి షాప్ షాప్ కి పాంప్లెట్ పంచుతూ ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా కరీంనగర్ రీజినల్ ఏటీఎం రామారావు మాట్లాడుతూ మండల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు కార్గో లాజిస్టిక్స్ సేవలు అందుబాటులో ఉండాలని రాయికల్ ప్రారంభించడం జరిగింది కావున పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు కార్గో సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకై రాయికల్ ఏజెంట్ శ్రీకాంత్ 9949970018 కి సంప్రదించాలని తెలిపారు.


## అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరించిన రాజారం యాదవ్



మల్లాపూర్ జనవరి 28 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర టెంపుల్ ఆవరణలో మండల యాదవుల సమక్షంలో అఖిల భారత యాదవ మహా సభ 2025 క్యాలెండర్ ను యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారం యాదవ్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ లక్కం మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు సంఘ గంగరాజం, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బస్ రాజేందర్, బైరి రవికుమార్ తొట్ల రవి, పోతార్ల ప్రవీణ్ తొట్ల మహేందర్ కంటే నరసయ్య, సంపతి హరీష్, బైరి రాజకుమార్ సౌకాని శ్రీను, సంఘ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## రైతు ఖాతాలో రైతు భరోసా...

### - టేకుల సోమారం మాజీ ఎంపీటీసీ రేకల ప్రభాకర్ .



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 28 మీడియా ద్వారా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంఅని ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా అందిస్తుందని టేకుల సోమవారం మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ అన్నారు. వలిగొండ మండల కేంద్రంలో మాట్లాడుతూ .ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా డబ్బులను ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సాంకేతిక లోపం వల్ల డబ్బులు ఖాతాలలో జమ కావడం కొంచం ఆలస్యం అయినంత మాత్రాన బీ ఆర్ ఎస్ నాయకులు రాద్ధాంతం చెయ్యడం ఇకనైనా మానుకోవాలని . చిల్లర రాజకీయాలు మానుకొని మంచిని స్వాగతించాలని అదే నిజమైన రాజకీయ నాయకుడి లక్షణం అని హితవు పలికారు.

## పర్సు దొంగిలించిన మహిళ.. కేసు నమోదు




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 28 నందిపేట మండలంలోనిమార్కెట్?లో పర్సు దొంగిలించిన మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. సోమవారం మార్కెట్?లో భవిష్య అనే మహిళ కూరగాయలు కొనుగోలు చేస్తుండగా.. ఆమె పర్సును మరో మహిళ దొంగిలించిందని పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితురాలిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# బిజెపికి పాట పాడిన వాళ్లకే పద్మ శ్రీ అవార్డులు ఇస్తారా..?

- గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి..
- గద్దర్ పోరాటాన్ని ప్రధాని మోడీ పొగిడింది మర్చిపోయావా బండి సంజయ్
- గాడ్సే కు భారతరత్న ఇవ్వాలనే రకం బండి సంజయ్..
- గద్దర్ ను ఆలింగం చేసుకున్నప్పుడు ఆయన భావాజాలం గుర్తుకు రాలేదా..?
- కార్పొరేటర్ వా కేంద్ర మంత్రి వా.. ? సోయ్ లేకుండా మాట్లాడితే ఎలా..?
- కేంద్ర మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్?



కరీంనగర్ జనవరి 28 (తెలంగాణ పత్రిక) : ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ ను ఆ పార్టీ అధిష్టానం కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇయ్యమని చెప్పడానికి బండి సంజయ్ ఎవరని ప్రశ్నించారు. నీకు గద్దరు గురించి మాట్లాడే కనీస అర్హత లేదని పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నక్సలిజం ద్వారా పేదలకు భూ పంపిణీ జరగడం నువ్వు ఓర్వలేకనా.. బడుగు బలహీన వర్గాల కోసం వారు చేస్తున్న పోరాటం నువ్వు సహించలేవా.. బండి సంజయ్ అని రాజేందర్ రావు నిలదీశారు. గాంధీని చంపిన గాడ్సే కు భారతరత్న ఇవ్వాలనే రకం నీది అన్నారు. గాడ్సే బుల్లెట్లు ఛాతిలో ఉండగా చివరి నిమిషంలో కూడా హే రామ్ అంటూ తనువు చాలించిన అసలు సిసలైన హిందూ గాంధీ అని కొనియాడారు. బండి సంజయ్ నీలాగా రామున్ని, దేవున్ని, ఆలయాన్ని, ధర్మాన్ని, దీప ధూపాలను, భక్తిని, పూజలను, నైవేద్యాన్ని ఓట్ల కోసం వాడుకునే నీచ సంస్కృతి నుంచి పుట్టినాయన కాదని స్పష్టం చేశారు. హిందువులపేరిట వారి జపం చేస్తూ ఓట్లు దండుకునే రకం నీది అని మండిపడ్డారు. బిజెపికి చెందిన బీహార్ డిప్యూటీ సీఎం సుశీల్ కుమార్ మోడీ, బిజెపి నేతలు అరుణ్ జైట్లీ, సుష్మా స్వరాజ్, రామ్ నాయక్, ఓ రాజగోపాల్, మనోహర్ పారికర్, సుందర్లాల్ పట్వా, మురళీ మనోహర్ జోషి, మరియు అనేకమంది నేతలు సంఘ్ పరివార్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన వారేనని పేర్కొన్నారు. ఈ దేశం, నీ సొంతం, మీ భావాజాలం సొంతం కాదు అని పేర్కొన్నారు. భిన్నమైన జాతులు, భిన్నమైన అభిప్రాయాలు, భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులు కలది ఈ భరతమాత అని మర్చిపోయి బండి సంజయ్ అని రాజేందర్ రావు ప్రశ్నించారు. పిచ్చి ప్రేలాపనలు చేస్తే బండి సంజయ్ పిచ్చాసుపత్రికి పోవాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. రోజు రోజుకు ఏమి చేస్తున్నారో, ఆయన ఏమి మాట్లాడుతున్నారో ప్రజలకే అర్థం కావడం లేదని అన్నారు. గద్దర్ చనిపోయినప్పుడు ఆయన పోరాటాన్ని పొగుడుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని నరేంద్ర మోడీ రాసిన లేఖ విషయాన్ని బండి సంజయ్ మర్చిపోయారా అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రతి ఒక్కరిని కదిలించిన వ్యక్తి గద్దర్ అని, తెలంగాణ ఉద్యమంలో సంజయ్ పాత్ర ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ రాముల వారి మీద ఒట్టు వేస్తావా.. రాజ్యాంగం మీద ఒట్టు వేస్తావా.. కేంద్ర మంత్రిగా చేస్తున్న వ్యాఖ్యలు దురుద్దేశంతోనే చేస్తున్నట్లు అర్థమవుతుందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసే విధంగా రోజుకు ఒక అంశంపై రెచ్చగొట్టడం దారుణమని, వీటి ద్వారా ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. బిజెపికి పాట పాడిన వారికి ఆ పార్టీకి జై కొట్టిన వారికే పద్మ అవార్డులు ఇస్తారా అని బండి సంజయ్ ని రాజేందర్ రావు ప్రశ్నించారు. మరి నక్సల్స్? భావజాలం నుంచి వచ్చిన ఈటల రాజేందర్?ను బీజేపీలో ఎందుకు చేర్చుకున్నారని నిలదీశారు. సంజయ్? కార్పొరేటర్ రా.. కేంద్ర మంత్రా అని ప్రజలే ముక్కున వేలేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బిజెపి భావాజాలం ఉన్న వారికే పద్మ అవార్డులు ఇస్తామన్నట్లు ఆయన కామెంట్లు ఉన్నాయని విమర్శించారు. నాడు పరేడ్ గ్రౌండ్ లో మోడీ మీటింగ్ కు గద్దర్ వచ్చిన విషయం బండి సంజయ్ కుమార్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన పద్మశ్రీ అవార్డులపై సంజయ్ వ్యాఖ్యలు చేసి మోడీ ప్రభుత్వాన్ని దిగజార్చారని ఆరోపించారు. గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాడు బిజెపి నేతలు గద్దర్ ను ఆలింగనం చేసుకున్నప్పుడు ఆయన భావజాలం బీజేపీ నేతలకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బిజెపి వారికే పద్మశ్రీ అవార్డులు ఇవ్వాలని ఏమైనా రాజ్యాంగంలో ఉందా అని నిలదీశారు. గద్దర్ ని అవమానించినట్లు మాట్లాడిన బండి సంజయ్ గద్దర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని వెలిచాల రాజేందర్? రావు డిమాండ్ చేశారు.

# వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ పదవీ బాధ్యతల స్వీకరణ...

- ఫలించిన ప్రణవ్ వ్యూహం,కమిటీ నియామకంపై తనదైన శైలిలో వ్యూహరచన.
- మూడేళ్ల తర్వాత కొలువుదీరిన నూతన పాలకవర్గం.
- కమిటీకి సహకరించిన మంత్రులు ఉత్తమ్,పొన్నం,తుమ్మల,ఇంచార్జి ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం.
- రైతులకు,ప్రభుత్వానికి వారధిగా ఉండాలని ప్రణవ్ సూచన.



హుజూరాబాద్ జనవరి 28 (తెలంగాణ పత్రిక) ఎప్పుడు ఎప్పుడా అనీ ఎదురుచూస్తున్నటువంటి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మంగళవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆసియా లో రెండవ అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కొలువుదీరింది.జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి డి.ప్రకాష్ ఈ కార్యక్రమానికి హాజరై పదవీస్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.అనంతరం మార్కెట్ చైర్మన్ గా పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి,డైరెక్టర్లుగా కామిడి శ్రీపతి రెడ్డి,నల్లగోని సతీష్,మాదాసి సునీల్,నాయినేని రాజేశ్వరరావు,తాళ్లపల్లి శ్రీనివాస్,ఎగ్గేటి సదానందం,మనుపటి సురేష్,గడ్డం దీక్షిత్,ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,ఎండి రషీద్ పాష,కందల తిరుపతి,దొడ్డ శ్యామ్ కుమార్,కటంగూరి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి ప్రణవ్ అభినందనలు తెలియజేశారు.రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ,రైతు సమస్యలే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్లాలని,మార్కెటింగ్ వ్యవస్థ పై మరింత నమ్మకం కలిగించేలా పాలకవర్గం పనిచేయాలని,మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

### రైతుల సంక్షేమానికి కృషి చేస్తా..స్వప్న..

తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు మరింత సేవ చేస్తానని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న-సదానందం తెలిపారు.భాద్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ లో న్యాయం చేస్తారని,నాపై నమ్మకం ఉంచి ఈ పదవీ బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షుడు మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేషం,గ్రేడ్ టూ కార్యదర్శి రాజా,మార్కెట్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, అంబేద్కర్ సెంటర్లో, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో, అదేవిధంగా కొత్తగూడ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదానంతరం ఫిబ్రవరి 7న చలో హైదరాబాదులో, లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు కళా సంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ నాయకుడు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ పిలుపునిచ్చారు. తదానంతరం కొత్తగూడ మండలం ఎం.ఆర్. పి ఎస్., ఎం ఎస్ పి.జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్. 1994 లో స్థాపించిన, నాటినుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముస్లిం అగ్రకుల పేదల, బ్రాహ్మణుల అన్ని వర్గాల సమస్యల పైన పోరాటాలు చేసి, వారికి రావలసినటువంటి వాటా కోసం మాట్లాడిన చరిత్ర మందకృష్ణ మాదిగది అన్నారు.




30 ఏళ్ల పోరాటాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం, పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడం గూడూరు, కొత్తగూడ, గంగారం కొత్తగూడ మండలాల పక్షాన సంతోషం వ్యక్తం చేస్తూ.. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ అవార్డుకు సహకరించిన పెద్దలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా, వెంకయ్యనాయుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో



రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి మాదిగ, జిల్లా నాయకులు బోడ వెంకన్న మాదిగ, హెచ్ శివ మాదిగ, కందిగా కృష్ణ మాదిగ కందిక శంకర్ మాదిగ, ఎం ఎస్ పి. జిల్లా ఉపాధ్యక్షులు తీగల ప్రేమ సార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న మాదిగ, ప్రచార కార్యదర్శి బాల్య శంకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 28, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం డిసెంబర్ 25 న ముగిసింది. ఈ క్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పూల మొక్కను అందజేశారు.

## డిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ చేసిన ఎంఈఓ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 28డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ (డి టి ఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ మంగళవారం రోజున రాజపేట మండలం వనరుల కేంద్రం లో ఎంఈఓ చందా రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ కట్ట ఎలేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ,సిపిఎస్ రద్దు చేయాలని డి టి ఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జిల్లా ప్రభాకర్ రాజపేట మండల డిటిఎఫ్ అధ్యక్షుడు కొత్తోజు నాగరాజు ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్లతో సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి,జనవరి 28, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు దుబాయ్ పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత మంగళవారం నాడు వారి నివాసంలో శంషాబాద్, మణికొండ నార్సింగ్ బండ్లగూడ మున్సిపల్ కమిషనర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కమిషనర్లతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రత్యేక అధికారితో సమన్వయంతో పనిచేయాలని, జటిలమైన ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని వారికి సూచించారు. ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు లేకుండా అందరికీ అందుబాటులో ఉండి సమన్వయంతో ఉండి పని చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర,నార్సింగ్ కృష్ణమోహన్ రెడ్డి ,మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, శంషాబాద్ కమిషనర్ సుమన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల పార్కింగ్ కొరకు స్థలం చదును



పాలకుర్తి జనవరి 28(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో టూ వీలర్ పార్కింగ్ కొరకు బస్టాండ్ ఎదురుగా ఉన్న స్థలంలో డోజర్ తో ముళ్ళ చెట్లను తొలగించి చదును చేయిస్తున్న పాలకుర్తి ఎస్ఐ లింగారెడ్డి. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తమ యొక్క వాహనాలను రోడ్డుమీద ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా చదును చేసిన పార్కింగ్ ప్లేస్ లో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు

# బండి సంజయ్ పై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు...

**- బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం..**

హుజురాబాద్ జనవరి 28 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్,దిష్టిబొమ్మ దహనం చేశారు .మాజీ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేసి ఈ దేశానికి సేవలందించిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ని ఉగ్రవాది తో పోల్చడంపై బండి సంజయ్ వాఖ్యలను జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండించారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి ఈ విధంగా మాట్లాడడం నీతిమాలిన చర్య అని యూత్ కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో, ఇందిరమ్మ ఫోటో ఉంటే మీకు ఇల్లు ఇవ్వము అని చెప్పడం ఒక దుర్మార్గమైన చర్యగా మేము భావిస్తున్నామని అలాగే ఇందిరమ్మ ఇండ్లు పథకంలో 100 లో 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు అయితే, మీ బిజెపి ప్రభుత్వం 15 శాతం వాటా ఇస్తే మీ ప్రభుత్వం నువ్వు ఏ విధంగా మాట్లాడుతున్నావో తెలుసుకొని మాట్లాడాలని బుడిగె శ్రీకాంత్ అన్నారు. అలాగే ప్రజా యుద్ధనౌక గద్దర్ పైన నక్సలైటు హంతకుడు బిజెపి భావాజాలం లేని వ్యక్తికి మేము ఎలా అవార్డులు ఇస్తామని మీడియా వేదికగా అనడం జరిగిందని . మరి ఉస్మానియా



విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదివినప్పటికీ విదేశాలలో ఉద్యోగం చేస్తూ బంగారు జీవితాన్ని గడిపే అవకాశం ఉన్నప్పటికీ, పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం తన గళంతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించారని . అలాంటి వాగేయకారుడైన గద్దర్ ని మీరు అవహేళన చేయడం ఏమాత్రం సరికాదని మీరిచ్చే అవార్డులు రివార్డులు గద్దర్ లాంటి గొప్ప వ్యక్తికి అవసరం లేదని! వారు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల హృదయాలలో ఉన్నాడని కొనియాడారు. ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని బండి సంజయ్ కి సూచన ఇచ్చారు,తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న నీవు రాష్ట్రానికి ఏ నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఆదరణను ఓర్వలేక అవాకులు -



చేవాకులు మాట్లాడుతున్నావని, నీ అర్థం పర్థం లేని మాటలతో తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నావని, ఇలాగే కొనసాగితే ఖబర్దార్ బండి సంజయ్ నిన్ను రాబోయే రోజులలో రోడ్ల మీద తిరగనియ్యమని, ఎక్కడికక్కడ సంజయ్ ని అడ్డుకుంటామని యూత్ కాంగ్రెస్ తరపున హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్, సంపత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అభిలాష్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, వెంకటేష్, నాయకులు గణేష్, జావిద్, రాజ్ కుమార్, అష్రఫ్, శివ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనానికి స్పందించిన అధికారులు

- పలు నిర్మాణలకు నోటీసులు ఇచ్చిన అధికారులు
- గ్రామ సభల నిర్వహణ వల్ల సర్వే చేయలేకపోయాం
- గౌరమ్మ కుంట సర్వే కోసం ముగ్గురు అధికారులతో సర్వే టీం ఏర్పాటు చేశాం
- తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి
- ఎలాంటి నిర్మాణం అయినా పంచాయతీ పర్మిషన్ తీసుకోవాల్సిందే
- పంచాయతీ సెక్రటరీ రాంప్రసాద్



నోటీసు

Panchayath Secretary
G.P. BOBBAIPALLY

కుకునూరుపల్లి, జనవరి 28,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని బొబ్బాయిపల్లి గ్రామంలో గౌరమ్మలో కుంట వద్ద నిర్మాణం పట్ల తెలంగాణ పత్రికలో వచ్చిన ప్రత్యేక కథనానికి అధికారులు స్పందించారు. ప్రభుత్వ భూముల పర్యవేక్షణ దిశగా అడుగులు వేస్తున్నారు. గౌరమ్మ కుంటలో నిర్మాణం తమ దృష్టికి వారం రోజుల క్రితమే వచ్చిందని, గ్రామసభల నిర్వాహణలో భాగంగా సర్వే చేయలేకపోయామని, గౌరమ్మ కుంటలో సర్వే కోసం ఆర్ఐ, ఇరిగేషన్ ఏఈ, సర్వేయర్లతో కూడిన టీంను సర్వే కోసం నియామకం చేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన అనుమానాలను నివృత్తి చేసి, అది ప్రభుత్వ భూమా..!? కాదా..!? అనేది నిర్ధారణ చేయవల్సిన బాధ్యత అధికారులుగా తమపై ఉందని కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణం



చేయడం చట్ట రీత్యా నేరమని, ప్రయివేట్ వ్యక్తుల భూమి వ్యవసాయ బావుల వద్ద ఎలాంటి నిర్మాణం చేపట్టుకున్న ఆ భూమిని గజాలలోకి మార్చుకుని, నాలా కన్వర్షన్ చేసుకొని గ్రామ పంచాయతీ పర్మిషన్ తీస్కొని నిర్మాణం చేస్కోవాలని బొబ్బాయిపల్లి పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. గౌరమ్మ కుంట, ధర్మ చెరువు నిర్మాణలకు నోటీసులు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో సర్వే జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచుతామని అధికారులు స్పష్టం చేశారు.

# శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

ఊరుకొండ జనవరి 28 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట గ్రామ శివారులో గల శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమం మంగళవారం తెల్లవారుజామున నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొనడం జరిగింది.రథోత్సవ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే ఈ బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది.ఒక్క సారిగా ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ యొక్క శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు తేది 01-02-2015 శనివారం వరకు కొనసాగుతాయి.





# కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలి...

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29.మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం, స్పోర్ట్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కష్టపడి ప్రతీరోజూ చదవాలని, పరీక్షలకు కేవలం 30 రోజుల వ్యవధి మాత్రమే ఉందని తెలిపారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సు లను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా సాగాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని 20 ప్రభుత్వ కళాశాలల్లో నీ ఎంపిక చేసిన విద్యార్థులకు జే.ఈ.ఈ. వంటి పరీక్షలలో సీటు సాధించేందుకు కోచింగ్ తరగతులు ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆన్ లైన్ తరగతుల ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే కోచింగ్ తరగతులు నిర్వహించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కోచింగ్ లో హాజరయ్యే అవకాశం కల్పించికోవాలని తెలిపారు. దాతల సహకారంతో కళాశాలకు అవసరమైనవి




సమకూర్చుకోవాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి షేక్ సలాం మాట్లాడుతూ, పరీక్షల లో మంచి ర్యాంకులు సాధించాలని, కష్టపడి చదవాలని, సమయం వృధా చేయకూడదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారీ మాట్లాడుతూ, తాను ఇదే కళాశాలలో చదువుకున్నానని, ఇదే కళాశాలల్లో ప్రిన్సిపాల్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. గత సంవత్సరం వార్షిక పరీక్షలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 45 శాతం, రెండవ సంవత్సరంలో 72 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 80 శాతం టార్గెట్ గా నిర్ణయించామని తెలిపారు.




అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదవాలని ప్రతీసారి విద్యార్థులకు తెలియజేస్తున్నమని అన్నారు. సమయం వృధా చేయకూడదని తెలిపారు. స్థానిక డాక్టర్లు నగదు ఆర్థిక సహకారం అందించారని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ ను తిలకించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు కలెక్టర్ అందజేశారు. దాతలను శాలువా,మెమోంటో లతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ జి.రవీందర్ రెడ్డి, డాక్టర్ ఆర్వింద్, డాక్టర్ కృప, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదవారికి న్యాయం చేసేదే నిజమైన ప్రభుత్వం...

- పార్టీలకు అతీతంగా పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని ప్రతి గడపకు తీసుకెళ్తాం
- కోట్లు ఖర్చు పెట్టి కూలిపోయే కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన కేసీఆర్ ప్రభుత్వం
- ఏడాది కాలంగా నియోజకవర్గ ప్రజలకు కనిపించని మాజీ సీఎం కేసీఆర్
- కేసీఆర్ గజ్వేల్ ప్రజల కోసం నియోజకవర్గంలో పనిచేయాలి లేదా రాజీనామా చేయాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు
- గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన శ్రీకాంత్ రావు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 28, (తెలంగాణ పత్రిక)పేదవారికి న్యాయం చేసేదే నిజమైన ప్రభుత్వమని, ఆదిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. గత పది ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ పదేళ్లపాటు ప్రజల్ని మోసం చేసిందని బండారు శ్రీకాంత్ రావు మండిపడ్డారు. సోమవారం ఆయన గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ రావు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పేదల కోసం నాలుగు పథకాలు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా పేదవారికి పథకాలను అందజేయాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని, 500 కే గ్యాస్ అమలు చేస్తుందని గుర్తు చేశారు. అదేవిధంగా వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలను సైతం భర్తీ చేస్తుందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ, రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా సీఎం రేవంత్ రెడ్డి రూ. లక్ష 75 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువచ్చారని హర్షం ప్రకటించారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని సైతం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని ప్రతి గడపకు చేరువ చేస్తామని స్పష్టం చేశారు. టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం కేంద్రంలో ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నాయకులకు ఇబ్బందిగా ఉండేదన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ కేంద్రంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. త్వరలోనే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నమ్ టోల్ ఫ్రీ నెంబర్ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలందరితో పాలు నీళ్లలా కలిసిపోయి వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని సూచించారు.

### ఏడాదికాలంగా నియోజకవర్గ ప్రజలకు కనిపించని మాజీ సీఎం కేసీఆర్...

గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు కేసీఆర్ ను నమ్మి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు పనికి వచ్చే పనులు చేయలేదని శ్రీకాంత్ రావు విమర్శించారు. ఎమ్మెల్యేగా గెలిచి 14 నెలల వస్తున్న గజ్వేల్ ప్రజలకు కనిపించకుండా ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని ఆరోపించారు. కేసీఆర్ ఇప్పటికైనా నియోజకవర్గంలో పర్యటించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, లేని పక్షంలో రాజీనామా చేసి గమ్మున ఉండాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఊపు ఎన్నిక వస్తే బీఆర్ఎస్ కు డిపాజిట్ గల్లంతా ఇవ్వడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యం అన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ ఇదే విజయమని, గజ్వేల్ మున్సిపాలిటీలోని 20 వార్డులను కైవసం చేసుకుని కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని ధీమాను వ్యక్తం చేశారు. వేల కోట్లు ఖర్చుపెట్టి కూలిపోయే కాలేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారని బండారు శ్రీకాంత్ రావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో అవినీతి లేకుండా పారదర్శకంగా పనిచేస్తున్న ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మరో నాలుగు ఏళ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలను ఏ విధంగా అమలు చేశామో ప్రస్తుతం కూడా అదే విధంగా అమలు చేస్తామని బండారు శ్రీకాంత్ రావు స్పష్టం చేశారు. భూమి లేని వ్యవసాయ కూలీల కోసం ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని శ్రీకాంత్ రావు గుర్తు చేశారు. అలాంటి కూలీలకు కూడా సంవత్సరానికి 12 వేల రూపాయలను ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించి అమలు చేయడంపట్ల హర్షం వెలిబుచ్చారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు వర్తింపజేస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ సమావేశంలో గజ్వేల్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అన్నగారి రాజిరెడ్డి, బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, కొండపోచమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ హనుమంతరెడ్డి, సీనియర్ నాయకులు న్యాయవాది బెజగామ గోపాలరావు, చేతి రెడ్డి వెంకటరామిరెడ్డి, సంతోష్ రెడ్డి, మహమ్మద్ ఫరూక్ జానీ, సమీర్ ఇర్షాద్, అనిల్ రెడ్డి, నాయకం శ్రీనివాస్, కప్ప భాస్కర్, బాలయ్య గారి రాజుగౌడ్, శేర్ల భాస్కర్, మామిడి కృష్ణ, కృపాకర్, పంజాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్లతో సమావేశమైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి,జనవరి 28, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు దుబాయ్ పర్యటన ముగించుకొని వచ్చిన తర్వాత మంగళవారం నాడు వారి నివాసంలో శంషాబాద్, మణికొండ నార్సింగ్ బండ్లగూడ మున్సిపల్ కమిషనర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కమిషనర్లతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ప్రత్యేక అధికారితో సమన్వయంతో పనిచేయాలని, జటిలమైన ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని వారికి సూచించారు. ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు లేకుండా అందరికీ అందుబాటులో ఉండి సమన్వయంతో ఉండి పని చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో బండ్లగూడ



జాగిర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర,నార్సింగ్ కృష్ణమోహన్ రెడ్డి ,మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, శంషాబాద్ కమిషనర్ సుమన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల గారి పేరుని అడ్డం పెట్టుకొని 57 డివిజన్ కార్పొరేటర్ మహిళ భర్త ఎండి ముస్తఫా దళితుల భూమిపై ఎర వేశారు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 28) దోజర్ చేస్తున్న మాజీ రౌడీషీటర్ ఒకప్పుడు మళ్లీ అదే బాటలో మళ్లీ మొదలుపెట్టిన ముస్తఫా కానీ అక్కడ నిజమేంటంటే ఆ ల్యాండ్ పవర్ పట్టా ఉన్నటువంటి భూమి 1950 నుండి 2017 వరకు పహానిలు పాసుబుక్కులు ఉన్నటువంటి బీడు భూమి దీని అసలు పట్టేదారులు ఇది మా ల్యాండ్ మా మీదికి మా ల్యాండ్ మీదికి మీరు ఎందుకు వచ్చారు అని నిలదీస్తే ఈ ల్యాండ్ నా సొంత లాండు నీ ల్యాండ్ మీదికి ఎవరు వచ్చినా సరే కేసులు పెడతా చికాకుల్ని చేస్త మిమ్మల్ని నాన్న ఇబ్బందులకి గురి చేస్తానని అసలు ల్యాండ్ పట్టేదారులను తీవ్ర ఇబ్బందులకు మనస్థాపానికి గురి చేస్తున్నాడు. కావున దీనిమీద శ్రద్ధ తీసుకొని మాకు న్యాయం చేయాలని, ఈ భూమికి సంబంధించి పహానిలు ఎమ్మార్వో గారి రిపోర్టు ఆర్డిఓ గారు రిపోర్టు ఇవన్నీ ఈ పైన తెలపబడినటువంటి వాటిలో సమకూర్చి మీకు అందిస్తున్నామనీ తెలియజేస్తున్నాము. మంత్రి తుమ్మల మరియు పెద్దలు మా గోడు విని ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా మాకు న్యాయం చేయవలసిందిగా అభ్యర్థించుకుంటున్న చింతమల్ల గురుమూర్తి అతని కుటుంబ సభ్యులు ఈ సమస్యను పరిష్కరించాలని వారికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఎంతో మనోవేదనతో ఎవరికి చెప్పాలో తెలియని పరిస్థితుల్లో ఈ సమస్యను తుమ్మలకు మరియు కలెక్టర్ కూడా సమస్యను పరిష్కరించగలరని అర్జీ





పెట్టుకున్నానని తెలియజేశారు.దయవుంచి మాకు న్యాయం చేయగలరని కోరుకుంటూ మీ శ్రేయోభిలాషి చింత మాల గురుమూర్తి ల్యాండ్ ఓనర్.

## వరి పొలాన్ని పరిశీలించిన అధికారులు...

మునగాల – ప్రతినిధి, జనవరి 28, (తెలంగాణ పత్రిక) వరి పొలాలు నాటు పెట్టిన 45 రోజుల్లోనే ఈనుతున్న సమస్యపై మండల వ్యవసాయ అధికారులు బుధవారం పరిశీలించారు. తాడ్వాయి గ్రామంలో జినెక్స్ కంపెనీకి చెందిన చిట్టి పొట్టి రకం విత్తనాలు నాటిన 45 రోజులకి ఈని కంకులు వస్తున్నాయని ఫిర్యాదు రావడం వలన ఆ వరి పొలాలను కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్యతో, పాటు మండల వ్యవసాయ అధికారి రాజు పరిశీలించారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి యాసంగి సీజన్ లో ముందుగా వరి నాట్లు వేసిన పొలాల్లో, ఇలా కొన్ని కంపనీలకు చెందిన సన్న గింజ రకాలకు ముందుగానే కంకులు రావడం జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా 45 రోజులకే కంకులు రావడం గల కారణాలను కనుగొనడానికి, ఇది విత్తన నాణ్యత లేకపోవడం వలన జరిగిందా? లేక వాతావరణ పరిస్థితుల వలన జరిగిందా? అనేది పూర్తి అంచనా కోసం శాస్త్రవేత్తలను రప్పిస్తామని వారు ఆ పంట పొలాలను పరిశీలన చేసిన తర్వాత, వారిచ్చే తుది నివేదికను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భవాని, రైతులు కోలా ఉపేందర్, శివకృష్ణ, మహేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 28 (తెలంగాణ పత్రిక): ఈనెల జనవరి 26 నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ వంటి నాలుగు పథకాలను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టటం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 26 నుంచి మొదట ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు సంబంధిత పత్రాలను అందజేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా అధికారులు ఆదివారం లోకేశ్వరం మండలంలోని బాగాపూర్ గ్రామంలోని లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేయడం జరిగింది. దీంతో ఆనందం వ్యక్తం చేస్తూ బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో లోకేశ్వరం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అర్న ప్రసాద్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సృజన్, లబ్ధిదారులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు మహేందర్, రాకేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన గౌడ కులస్తులందరికీ గీతా కార్మిక లైసెన్సులు అందిస్తాం

**- ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 29.అర్హులైన గౌడ కులస్తులందరికీ గీతా కార్మిక లైసెన్సులు అందిస్తామని ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. గౌడ కులస్తులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గౌడ సమస్యల పరిష్కారానికి జై గౌడ ఉద్యమం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షులు రంగోళ్ళ మురళి గౌడ్, జిల్లా ప్రధాన



కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, తలమడ్ల మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వ్యాధులు ప్రథమ చికిత్స పై అవగాహన సదస్సు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 28 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున కేజీ టు పీజీ ప్రాంగణంలోని డిగ్రీ కళాశాలలో మరియు కేజీబీవీ హాస్టల్లో ప్రముఖ సైకియాట్రిస్ట్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో హాస్టల్లోని బాలికలకు, మరియు విద్యార్థులకు మానసిక వ్యాధులు పై మరియు ప్రథమ చికిత్స పై అవగాహన సదస్సు నిర్వహించారు ఎవరికైనా మానసిక బాధ తీవ్ర ఒత్తిడికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 14416 నెంబర్ కు కాల్ చేసి తమ సమస్యను తెలిపితే దానికి పరిష్కారం చెబుతరన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ సిహెచ్ఓ రమేష్ , ప్రిన్సిపల్ విజయలక్ష్మి, వసంత, ఏఎన్ఎం రాజేశ్వరి ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఖమ్మం మామిళ్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 28):-ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల నందు మామిళ్లగూడెంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఆ వేడుకలలో పిల్లలు చక్కగా వివిధ రకాల స్కిట్లు, నృత్య ప్రదర్శనలు, చక్కని పాటలతో మరియ సందేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. కార్య క్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు గణతంత్ర దినోత్సవం గురించి చక్కగా వివరించారు. చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ అమూల్యమైన సందేశాలను విద్యార్థులకు అందించారు. డీన్ రాము,మరియు ఇన్చార్జి సుకన్య , పిపిటి ఇంచార్జి గీత ,ఉపాధ్యాయ బృందం గణతంత్ర దినోత్సవం గురించి

# గ్రామీణ నేపథ్యం... వ్యవసాయ పరిశోధనలపై ఆధిపత్యం

**కృషి ఉంటే మనుషులు రుషులవుతారు. పనిలో అంకితభావం చిత్తశుద్ధి ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఇష్టమైన రంగంలో అద్భుతాలు సృష్టిస్తారు. ఇందుకోసం అంది వచ్చిన అవకాశాలను చక్కగా వినియోగించుకుంటారు. మారుమూల గ్రామీణ ప్రాంతంలోని సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి ఈ యువకుని ప్రస్థానం దీనికి నిదర్శనం. ప్రభుత్వ పాఠశాలలో చదివి వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తగా, సహాయ ఆచార్యుడిగా పలు ప్రాజెక్టుల్లో కీలక పాత్ర పోషించిన ఈ యువకుడి ప్రస్థానం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల ఫుడ్ టెక్నాలజీలో పీహెచ్డీ ని అందుకున్న యువకుని ప్రస్థానంపై ప్రత్యేక కథనం...**

### - ప్రభుత్వ పాఠశాల చదివి వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎదిగిన పోశాద్రి

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్ధుంపూర్ గ్రామానికి చెందిన అచ్చిన పోశాద్రి ఫుడ్ టెక్నాలజీలో పీహెచ్డీ పూర్తి చేసి గురువారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మహారాష్ట్రలోని మరత్వాడా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఆయన పీహెచ్.డీ పూర్తి చేశారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ప్రోబయోటిక్ ప్యాక్డ్ ఫుడ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ వరించింది. గురువారం యూనివర్సిటీలో నిర్వహించిన స్నాతకోత్సవంలో పోశాద్రికి మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ డాక్టరేట్ పట్టా అందించారు. పోశాద్రి ప్రస్తుతం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో సహాయ ఆచార్యుడు (అసిస్టెంట్ ప్రొఫెసర్)గా పని చేస్తున్నారు. పీహెచ్.డీ డాక్టరేట్ అందుకున్న పోశాద్రిని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు



### ప్రభుత్వ పాఠశాలల్లో చదివి...

మగ్ధుంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అచ్చిన మల్లయ్య పెద్ద కుమారుడైన అచ్చిన పోశాద్రి ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో సహాయ ఆచార్యుడు (అసిస్టెంట్ ప్రొఫెసర్)గా పనిచేస్తూనే ప్రభుత్వ పాఠశాలలో చదివి మగ్ధుంపూర్ ప్రాథమిక పాఠశాలలో 1-5 తరగతి వరకు , సిద్ధన్నపేటలోని ప్రాథమికోన్నత పాఠశాల 6-7 తరగతి వరకు, హత్నూరలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 8-12 తరగతి వరకు చదివారు. బాపట్లలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీటెక్(ఫుడ్ టెక్నాలజీ) కోర్సును చదివి 2007లో ఉత్తీర్ణులు అయ్యారు. 2007 జనవరి 1వ తేదీ నుంచి అదే సంవత్సరం జూన్ 7వ తేదీ వరకు ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ ఫుడ్స్ లో ఇంటర్న్ షిప్ చేశారు. జాతీయస్థాయి ఎంటెక్ ప్రవేశ పరీక్ష-2007 లో మొదటి ర్యాంకు సాధించారు. దీంతో మహారాష్ట్రలోని మరత్వాడా వ్యవసాయ విశ్వవిద్యాలయం(యూనివర్సిటీ)లో ఎంటెక్(ఫుడ్ టెక్నాలజీ) సీటు వచ్చింది. అక్కడ చదివిన పోశాద్రి 2009లో ఎంటెక్ (ఫుడ్ టెక్నాలజీ) పూర్తి చేశారు. అదే ఏడాది అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అయిన అంతర్జాతీయ సమశీతోష్ణ మండల మెట్ట పంటల పరిశోధన సంస్థ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్-ఇక్రిశాట్) శాస్త్రవేత్తగా ఎంపికై 2011 ఏప్రిల్ 30వ తేదీ వరకు పనిచేశారు. తర్వాత ప్రవేట్ ఆహార పరిశ్రమ బాంబినో అగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీలో పరిశోధన మరియు అభివృద్ధి మేనేజర్ గా 2011 మే 1వ తేదీ నుంచి 2013 మే 20వ తేదీ వరకు పని చేశారు. ఫుడ్ టెక్నాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సహాయ ఆచార్యుడు)గా 2013 సంవత్సరంలో ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యుడిగా సేవలు అందిస్తున్నారు. అక్కడ సహాయ ఆచార్యుడిగా పనిచేస్తూనే 2020వ సంవత్సరంలో పి.హెచ్ డి ప్రవేశ పరీక్ష రాశారు. ప్రవేశ పరీక్షలో మొదటి ర్యాంకు సాధించారు. దీంతో భారత వ్యవసాయ పరిశోధన మండలి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ మంజూరు చేసింది. మహారాష్ట్రలోని మరాత్వాడా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో 2020 నుండి 2023 వరకు ఆయన పీహెచ్.డీ చేశారు. ఆరోగ్యానికి ఉపయోగపడే ప్రోబయోటిక్ ప్యాక్డ్ ఫుడ్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. గురువారం (ఈ నెల 23 వ తేదీన) యూనివర్సిటీలో నిర్వహించిన స్నాతకోత్సవంలో మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

### పాఠ్యపుస్తకాలు పరిశోధనా పత్రాల రచయితగా...

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కోసం ఫుడ్ టెక్నాలజీపై మూడు పాఠ్య గ్రంథాలను,16 వీడియో మాడ్యూల్స్ ను రచించారు. వివిధ అంతర్జాతీయ జర్నల్స్ పోశాద్రి రాసిన 54 పరిశోధన పత్రాలను ప్రచురించాయి. వీటిలో పది వ్యాసాలను ఉత్తమ ప్రచురణలుగా గుర్తించి నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్(నాస్-ఎన్ఎఎఎస్) 6.7 నుంచి 9.61 రేటింగ్ ఇచ్చింది. రాష్ట్రంలో ఆహార పరిశ్రమల ఆవశ్యకత, మెరుగైన జీవనోపాధి, రైతుకు రెట్టింపు ఆదాయం మొదలైన అంశాలపై అన్నదాత, రైతు నేస్తం, ఏరువాక, వ్యవసాయ పాడిపంటలు వంటి వ్యవసాయ పత్రికలలో 120 పైగా



Vasantrao Naik Marathwada Krishi Vidyapeeth
(Agricultural University)
Parbhani (Maharashtra) India
Certificate
We, The Chancellor, Pro-Chancellor, Vice-Chancellor and members of the Executive Council of the Vasantrao Naik Marathwada Krishi Vidyapeeth (Agricultural University), Parbhani certify that
A. Poshadri
has successfully completed the requirements for the Degree of
Doctor of Philosophy
(Food Technology)
of this University in March, 2024 in the subject of
Food Technology
and the Degree has been conferred on him/her at Parbhani
In testimony whereof are set the seal of the said University and the signature of the Vice-Chancellor
Date: 23rd January, 2025
Prof. Indra Mani
Vice-Chancellor

వ్యాసాలు(పాపులర్ ఆర్టికల్స్) రాశారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై 60 కి పైగా ప్రసంగాలు చేశారు. ఆల్ ఇండియా రేడియోలో వ్యవసాయంపై చేసిన 64 ప్రసంగాలు ప్రసారమయ్యాయి. రాష్ట్ర స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, పంట కోత అనంతరం తీసుకోవలసిన చర్యల పైన వివిధ ప్రభుత్వ కమిటీలలో పనిచేశారు.

### వివిధ ప్రాజెక్టుల నిర్వహణలో....

వ్యవసాయ పరిశోధనల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నిర్వహణలో పోశాద్రి పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య, పరిశ్రమల శాఖ నిధులతో ఇక్రిశాట్ లో అగ్రి బిజినెస్ అండ్ ఇన్నోవేషన్ ప్లాట్ ఫారం కోసం చేపట్టిన ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ న్యూట్రి ప్లస్ నాలెడ్జ్ ప్రోగ్రాం ప్రాజెక్టుకు 2009 ఆగస్టు నుండి 2011 ఏప్రిల్ వరకు సహ ఇంచార్జిగా వ్యవహరించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐకార్), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలోని రుద్రూర్ లో ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఏర్పాటు చేసిన కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ఇన్చార్జి ఆఫీసర్, డీడీవోగా 2015 జులై నెల నుంచి 2017 మే నెల వరకు పనిచేశారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద మంజూరైన నిధులతో తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలలో ఎస్సి, ఎస్ టి వర్గాల జాతీయ భద్రత ఆర్థిక అభివృద్ధి లో భాగంగా చేపట్టిన ఎంటర్ప్రెన్యూర్షిప్ అభివృద్ధి ప్రాజెక్టుకు సహ ఇన్చార్జిగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, చేపట్టిన పీఎం-ఎఫ్ఎంఈ పథకాల అమలు కోసం జిల్లా స్థాయిలో డి ఆర్ పి లకు మాస్టర్ ట్రైనర్ గా 2020 నుంచి 2024 వరకు వ్యవహరించారు. ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్, మొబైల్ ప్యాడి డ్రైయర్ కొనుగోలు కోసం 2024 ఖరీఫ్ సీజన్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకుడి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కమిటీలో మెంబర్ ఇన్ ఎక్స్పర్ట్ గా పని చేశారు.

### అవార్డులు అందుకుని....

2023లో మైసూర్ లోని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సీఎఫ్టీఆర్ఐ)లో జరిగిన ఇంటర్నేషనల్ ఫుడ్ కన్వెన్షన్ (ఐఎఫ్ కాన్)లో నగదు పురస్కారంతో పాటు ఉత్తమ రీసెర్చ్ పోస్టర్ అవార్డు2022లో ఏరువాక ఫౌండేషన్ ఉత్తమ శాస్త్రవేత్త(బెస్ట్ సైంటిస్ట్) అవార్డుఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐకార్)- పీ హెచ్ డి సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్(ఎస్ ఆర్ ఎఫ్) పరీక్ష-2020లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ పొంది 2020-23 ఎస్ ఆర్ ఎఫ్ అవార్డు పొందారు. 2019 లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ నుండి జిల్లా స్థాయి ఉత్తమ శాస్త్రవేత్త అవార్డు. 2013లో మైసూరు లోని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సీఎఫ్టీఆర్ఐ)లో జరిగిన ఇంటర్నేషనల్ ఫుడ్ కన్వెన్షన్ (ఐఎఫ్ కాన్)లో ఉత్తమ పరిశోధన పోస్టర్ అవార్డుఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐకార్)-పీజీ ప్రోగ్రాం జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్(జె ఆర్ ఎఫ్) పరీక్ష-2007 లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ పొంది 2007-09 కాలనీకి జె ఆర్ ఎఫ్ అవార్డ2002లో ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ (సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ) ప్రతిభా అవార్డు(మెరిట్ సర్టిఫికేట్) అందుకున్నారు.

### ఆహార ఉత్పత్తుల అభివృద్ధిలో...

ఫుడ్ ప్రాసెసింగ్, న్యూట్రిషన్-సెన్సిటివ్ అగ్రికల్చర్లో పరిశోధన, అభివృద్ధిలో 15 సంవత్సరాల అనుభవం ఉన్న డాక్టర్ అచ్చిన పోశాద్రి, స్నాక్స్, బేకరీ ఐటమ్స్, మిల్లెట్ మీల్స్, శిశు ఆహారాలు, పాస్తా, మిఠాయి, సిన్‌బయోటిక్ లలో వినూత్న ఆహార ఉత్పత్తులను అభివృద్ధి చేశారు. ఇక్రిశాట్ లో అగ్రిబిజినెస్ ఇంక్యుబేషన్లో భాగంగా ఫుడ్ రీసెర్చ్ లాబొరేటరీని స్థాపించడంలో కీలకపాత్ర పోషించాడు. స్థిరమైన జీవనోపాధి కోసం ఆదిలాబాద్లోని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె )ద్వారా గిరిజన రైతులు, స్వయం సహాయక బృందాలు, రైతు ఉత్పత్తి సంస్థ(ఎఫ్‌పిఓ)లలో ఆహార వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు.



**సీనియర్ జర్నలిస్టు-**
**కత్తుల లక్ష్మారెడ్డి,**
**సిద్దన్నపేట,నంగునూరు.**
**(సిద్దిపేట జిల్లా )**

# ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక







### - అధ్యక్షులుగా శివచరణ్- ప్రధాన కార్యదర్శిగా కిరణ్ తేజ

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఎస్ ఎఫ్ ఐ మండల మహాసభ నిర్వహించారు అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షులుగా శివ చరణ్ ప్రధాన కార్యదర్శిగా కిరణ్ తేజ ఉపాధ్యక్షులుగా నవీన్ అరుణ్ కమిటీ మెంబర్లుగా తేజ భానుచందర్ రాకేష్ విజయ్ కుమార్ గౌతమ్ గౌడ్ శివ మహేష్ మనిషా సాయి మేఘన అక్షయ అంకిత భారతి నూతన కమిటీగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంఘం ముందడుగులో ఉంటుందని తెలిపారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని అద్దె భవనాలు నడుస్తున్న కేజీబీవీ గురుకులకు పక్క భవనాలు నిర్మించాలని విద్యార్థులకు అనుగుణంగా పెరిగిన నిత్యవసర ధరలకు మేస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 5 6 తేదీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరగబోయే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విద్యార్థి మిత్రులు మేధావులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు

# ఫోటో వీడియో గ్రాఫర్లు ఐక్యతతోనే అభివృద్ధిచెందుతారు



### - అధ్యక్షుడు నాగుల విజయ్ కుమార్

( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 28)ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు ఐక్యతతో ఉన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని సదాశివపేట ఫోటో, వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు సంఘం సమావేశం శ్రీకృష్ణ మందిరం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సదాశివపేట పట్టణ మరియు మండల గ్రామాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. ఇట్టి విషయంపై ఏ కాభిప్రాయంతో ఐక్యమత్యంగా ధరలను నిర్ణయించి ఒక్కతాటిపై నడవాలని అన్నారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగుల విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కొత్త టెక్నాలజిల కెమెరాల కోసం లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. అందుకు అనుగుణంగా ధరలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫోటోగ్రాఫర్స్ అందంగా ఫోటోలు తీయడానికి.. వాటిని అపురూపంగా మార్చడానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఫోటోగ్రాఫర్లు మ్యారేజ్ ఈవెంట్లకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బిట్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి జయచింతన్, కోశాధికారి కరుణాకర్, శ్రీనివాస్,అశోక్, నరేష్, మధు, రాము, సంగమేష్, రుమాండ్ల రాజు, నాగేష్. వీరేశం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ లో అయోడిన్ పై అవగాహన

### - ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 28రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అయోడిన్ లోపం ద్వారా యుక్త వయస్సు మహిళల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లల్లో మందబుద్ధి శారీరక ఎదుగుదల లోపిస్తుందని గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అందుకు గర్భవతులు, పాలిచ్చే తల్లులు, విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు, రొయ్యలు, మరియు కూరగాయలు, పాలు,పెరుగు నాణ్యమైన



పౌష్టిక ఆహారం, మంచి భోజనం తీసుకోవాలని ఐ జి డి ద్వారా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత, అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మార్కండేయ జయంతోత్సవ కరపత్రికను పులిమామిడి రాజుకు అందించిన ఆలయ కమిటీ చైర్మన్ చిలువెరి రవి

(తెలంగాణ పత్రికా ప్రతినిధి సదాశివపేట జనవరి 28)సదాశివపేట పట్టణంలోని స్థానిక ఈశ్వర మార్కండేయ దేవస్థానం, పాతకేరి నందు నెలకొనియున్న మృత్యుంజయుడు శ్రీ మార్కండేయ స్వామి జయంతోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజుకు ఈశ్వర మార్కండేయ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ చిలువెరి రవి కుమార్ కరపత్రికను అందజేసి ఆహ్వానించారు. తదుపరి పులి మామిడి రాజు మాట్లాడుతూ శ్రీ మార్కండేయ స్వామి చిన్నప్పటినుండే ఆ పరమశివుని భక్తుడని, చిరంజీవి వర ప్రసాదితుడని మహా మేధస్సు కలవాడని అందుకే 12 సంవత్సరాలకే మహా భక్తితో ఆ పరమ శివుణ్ణి మెప్పింపజేసి మృత్యుంజయుడు అయ్యాడాని పులిమామిడి రాజు అన్నారు. కావున తేది :01-02-2025 శనివారం రోజున జరిగేటువంటి శ్రీ మార్కండేయ మహర్షి వారి జన్మదినమును పురస్కరించుకొని నిర్వహించేటువంటి ఈ జయంతి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో రావాలని ఈ



సందర్భంగా కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాతకేరి పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలువెరి రవి కుమార్, కోశాధికారి రుమాండ్ల రాజు, ప్రచార కార్యదర్శి సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్. యువ సేన నాయకులు తాలెల్మ రాము, రాగం అనిల్, ఆనంద్, అఖిల్, నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఖమ్మం మామిళ్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 28):-ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల నందు మామిల్లగూడెంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఆ వేడుకలలో పిల్లలు చక్కగా వివిధ రకాల స్కిట్లు, నృత్య ప్రదర్శనలు, చక్కని పాటలతో మరియు సందేశాలను విద్యార్థులు ప్రదర్శించారు. కార్య క్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు గణతంత్ర దినోత్సవం గురించి చక్కగా వివరించారు. చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ అమూల్యమైన సందేశాలను విద్యార్థులకు అందించారు. డీన్ రాము,మరియు ఇన్చార్జి సుకన్య , పిపిటి ఇంచార్జి గీత ,ఉపాధ్యాయ బృందం గణతంత్ర దినోత్సవం గురించి అమూల్యమైన మాటలు చెప్పారు. కార్యక్రమం అనంతరం పిల్లలకు సీట్లు ఇచ్చారు.

# నూత్ పల్లి, తొండాకూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 28నందిపేట మండలంలోని నూత్ పల్లి, తొండాకూర్ గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. నూత్ పల్లి లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. అన్నం సరిగా లేకపోవడానికి గమనించిన కలెక్టర్, గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నాసిరకంగా ఉండడం,బస్తాలకు ట్యాగ్ లు లెకుండా చిరిగిపోయి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాసిరకం బియ్యం స్థానంలో నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి గదులను సందర్శించి విద్యాబోధన తీరును గమనించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. వార్షిక పరీక్షలు సమీపించినందున సిలబస్ పూర్తి చేసి పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. అనంతరం తొండాకూర్ లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత సంవత్సరం పదవ తరగతిలో వచ్చిన ఫలితాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసారి నూటికి నూరు శాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పాఠశాలలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పూర్తి చేసుకోవాలని.అనంతరం కలెక్టర్ నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నందిపేట్ తహసీల్దార్ ఆనంద్, ఎంపీఓ లక్ష్మీప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి..



**- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేసిన మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావ్ పటేల్**

నిర్మల్ జిల్లా కుంటాల (లోకేశ్వరం) జనవరి 28 (తెలంగాణ పత్రిక):కుంటాల మండలం కల్లూరు గ్రామంలోని వాసవి హైస్కూల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో 10 వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినినీ,విద్యార్థులకు మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి పరీక్ష ప్యాడ్స్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలుగుతూ మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు నేర్పించే పాఠాలను శ్రద్ధతో విని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నారు. నేటి తరం పిల్లలు సెల్ ఫోను వాడటం, ఎక్కువగా టీవీ చూడడం చేస్తున్నారని వాటిని తగ్గించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ హాస్పిటల్‌లకు ధీటుగా ప్రభుత్వ హాస్పిటల్ వైద్య సేవలు

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**-ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**





తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 28:ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా సాగర్ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు.ఎమర్జెన్సీ ,క్యాజువాలిటీ, ప్రసవాలకు సాగర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ సాగర్ ఏరియాస్పత్రిని వినియోగించుకోవాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సాగర్ ఏరియా ఆసుపత్రిలో ప్రైవేట్ ఆస్పత్రులకు పోటీపడే విధంగా వైద్య సౌకర్యాలు, ఆధునాతన యంత్ర పరికరాలు ఉన్నాయని అత్యవసర సేవలు, క్యాజువాలిటీ, సాధారణ ప్రసవాలకు సాగర్ ఏరియా ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మంగళవారం ఆమె సాగర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓపి, క్యాజువాలిటీ , ఎమర్జెన్సీ, ఎం సి హెచ్ , లేబర్ తదితర వార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎం. హరి కృష్ణ ,ఆస్పత్రి డాక్టర్లతో మాత, శిశు సంరక్షణ, ప్రసవాలు తదితర అంశాలపై సమీక్షించారు.ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నందున ప్రసవాలతో పాటు , మాత, శిశు సంరక్షణకు డాక్టర్లు కృషి చేయాలని అన్నారు. ఎమర్జెన్సీ ,క్యాజువాలిటీ సేవలతో పాటు, సాధారణ ప్రసవాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ఏరియా ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందాలని సూచించారు.సాగర్ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ముఖ్యంగా అధునాతన యంత్ర పరికరాలు ఉన్నాయని, ఈ ఆసుపత్రికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని దివంగత ప్రధాని నెహ్రూ హయాంలో శంకుస్థాపన చేసిన ఈ ఆసుపత్రికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అలాగే ఇక్కడి డాక్టర్లు సైతం ప్రతిభావంతులు ఉన్నారని, మంచి వైద్య సేవలు అందిస్తున్నారని ఆమె అభినందించారు.ఆస్పత్రికి కావాల్సిన ఏ ఎన్ ఎం లు,ఆశ వర్కర్లు ,102 అంబులెన్స్ వాహనం డ్రైవర్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాత ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. వారి వెంట ఆస్పత్రి ఆర్ఎంవో, గైనకాలజిస్ట్, ఇతర డాక్టర్లు ఉన్నారు.

# మండల ఎం జె ఎఫ్ మండల అధ్యక్షులు గా పల్లె సుధాకర్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 28 సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల మాదిగ జర్నలిస్ట్ ఫోరం నూతన కమిటీ ఎన్నిక మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గం ఎం జె ఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ అధ్యక్షతన జరిగింది. మండల అధ్యక్షులుగా పల్లె సుధాకర్, ఉపాధ్యక్షులు చిలక సైదయ్య, కార్యదర్శిగా దేవపంగు మంగయ్య, కోశాధికారిగా కొత్తపల్లి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎం జె ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు బయ్యరపు రవీంద్ర మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణలో ఎం జె ఎఫ్ పాత్ర కీలకంగా ఉందని, ఫిబ్రవరి 7న జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు, ఎం జె ఎఫ్ నాయకులు కాంపాటి సందీప్ ,జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, అభినందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి, ఎం జె ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రుద్ర పంగు శ్యామ్,మండల ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు చిన్నపంగు విజయ్, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇరుగు ప్రభు, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కూరాకుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలకు ప్రతిరూపంగా ఉండాలి



**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్.**

ఏటూరునాగారం(ములుగు) జనవరి28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లో జర్నలిజం వాస్తవాలకు ప్రతిరూపంగా ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ 2025 నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా ఉంటూ సమస్యలను పరిష్కారానికి ముందుండాలని అన్నారు.కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోతు వెంకన్న , గౌరవ అధ్యక్షుడు భూక్యా సునీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, కార్యదర్శి శరత్, ఉపాధ్యక్షుడు పోరిక సునీల్ , ఐజేయు నాయకులు దాడుల కమిటీ చైర్మన్ జాలిగం శ్రీనివాస్, ఆవుల వెంకన్న కంచర్ల రాజు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం 25 కోట్ల నిధులు మంజూరుతో రాయికల్ మున్సిపల్ అభివృద్ధి పనులు



- జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ వసంత...



జగిత్యాల జనవరి 28(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణంలోని మండల ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మీడియా సమావేశాని నిర్వహించారు..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయికల్ మొదటి సారి మున్సిపాలిటీకి ఎన్నికైన పాలకవర్గం చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుంది.కౌన్సిలర్ అందరు మున్సిపాలిటీ వర్కర్ తూ ,పరిశుభ్రత లో,సెంట్రల్ లైటింగ్, మినీ ట్యాంక్ బండ్, ఎలా ఎన్నో అభివృద్ధి పనులకు ఆర్థిక వనరుల సమకూర్చిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి మాజీ ఎంపీ,ఎమ్మెల్సీ కవిత 25 కోట్లు మంజూరు నిధులతో పట్టణంలో శంకుస్థాపన చేసిన పనులు అన్నారు.పట్టణ మున్సిపల్ నూతన భవనం కూడా ఎమ్మెల్సీ కవిత మంజూరు చేసిన నిధులేనని,ఏడాది కాలం పూర్తి అయిన కూడా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయలేరని గుర్తుకు చేశారు.పెన్షన్ పెంపు చేస్తాం , రుమాఫీ పూర్తి కాలేదు, యువ వికాసం కింద స్కూటీ లేదు,జనవరి 26 కి రైతు భరోసా ఇస్తం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాదు,సొంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పార్టీ మారారని అన్నారు.అనంతరం రాయికల్ మున్సిపాలిటీకి కృషి చేసిన కవిత కు తాజా మాజీ జెడ్పి చైర్పర్సన్ వసంత, నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్ ,బర్కం మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎలగందుల ఉదయశ్రీ, మారంపెల్లి రాణి , మాజీ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, వల్ల కొండ మహేష్ గాడ్, మారంపల్లి సాయి కూమర్, శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, మండల సమన్వయ సమితి సభ్యులు కంటే గంగారం, అల్లీ పూర్ మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ కో ఆప్టన్ మెంబర్ సోహైల్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు శ్రీనివాస్, యువజన విభాగం నాయకులు అభికృష్ణ, కుమార్ ,నాయకులు ప్రతాప్ రెడ్డి, శ్రీను, బాబా, లక్ష్మీ ,రాంచంద్రం,మహేష్ , వినోద్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అరాంఘర్ ఫ్లైఓవర్ మీద ఘోర రోడ్డు ప్రమాదం



**- ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి.**

రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 28,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అరాంఘర్ నుండి బహదుర్ పుర వరకు నూతనంగా నిర్మించి ఇటీవల కాలంలో అందుబాటులోకి వచ్చిన కొత్త ఫ్లై ఓవర్ పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బహదూర్ పురాకు చెందిన ముగ్గురు మైనర్లు బైకు పై వెళుతుండగ శివరాంపల్లి సమీపంలో ఫ్లై ఓవర్ పిల్లర్ నెంబర్ 43 సమీపంలో అతివేగంగా ప్రయాణిస్తున్న యువకులు రోడ్డు మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాన్ని ఢీకొనడంతో డివైడర్ను తాకుతూ కింద పడిపోయారు. ఈ ఘటనలో ఖాద్రి,అహ్మద్ అక్కడికక్కడే మృతి చెందగా సయ్యద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మైనర్లకు బైకు ఇవ్వడం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. తలాబ్ కట్ట అనే ఒకే ప్రాంతానికి చెందిన ముగ్గురు యువకులు మరణించడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు.

# ప్రభుత్వ భూములు పరిశీలన: ఎమ్మార్వో హరిబాబు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 28: మిర్యాలగూడ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించిన ఎమ్మార్వో హరిబాబు.మంగళవారం రాయినిపాలెం గ్రామం సర్వే నెంబర్ 414 లో ఏ. 2.10 గుంటలు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వం సేకరించిన భూమిని పరిశీలించి హద్దులు నిర్ణయించారు.సర్వే నెంబర్ 71 లో ఏ 25.00 గుంటలు ప్రభుత్వ భూమిని పరిశీలించారు.ఆలగడప గ్రామం సర్వే నెంబర్ 795 లో ఏ 7.12 గుంటలు పట్టా భూమి గతంలో ఇండ్ల స్తలాల కోసం సేకరించిన భూమిని కూడా పరిశీలించటం జరిగింది.ఆ స్థలంలో ఇండ్లు లేనందున రద్దు చేసి ఏదైనా ప్రభుత్వ కార్యలయాలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేశారు.వారి వెంట సర్వేర్,సిబ్బంది ఉన్నారు.

# రామకృష్ణ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు



కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 28. కోరుట్ల పట్టణంలోని జూనియర్ కళాశాల వారి ఫేర్వెల్ డే విగామ ఫెస్ట్, వేడుకలను కటకం సంగయ్య ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, పిల్లల్ని ఉద్దేశించి మీరు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి అంటే ఇంటర్మీడియట్ అనేది ఒక కీలకమైన దశగా ఇంటర్మీడియట్లో ఎవరైతే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవడం జరుగుతుందో వారు భవిష్యత్తులో మంచి స్థానాన్ని అధిరోహించడం జరుగుతుందని మరియు పిల్లలు ఎవరు కూడా చెడు అలవాట్లకు బానిస కాకుండా అనగా డ్రగ్స్ అలవాటు కాకుండా ఉండగలరు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ, అంజయ్య గౌడ్ మరియు రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సకినాల రాజు, సిబ్బంది లావణ్య, సంతోష్,నాగరాజు, మహేష్, మనోహర్, మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మద్యం తాగి బండి నడిపితే జైలుకే. మందుబాబులారా!

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆరుగురికి జైలు శిక్ష

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 28 మద్యం తాగి బండి నడిపితే తెలుగు వెళ్లడం ఖాయం. మందు బాబులారా తస్మాత్ జాగ్రత్త అంటూ పోలీసులు హెచ్చరిస్తున్న మందుబాబుల తీరు మారడం లేదు. ఇదే తరహాలో తాజాగా మరో ఆరుగురికి జైలు శిక్ష పడింది. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురికి న్యాయస్థానం జైలు శిక్ష విధించిందని ఏసీపీ రాజా వెంకటరెడ్డి ప్రకటనలో తెలిపారు. %అ%నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి.హెచ్. సింధు శర్మ, ఆదేశానుసారంగా నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపడం వలన 22 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం నాడు నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారీగా పట్టుబడిన వారికి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని నేడు జిల్లా మార్నింగ్



కోర్టులో హాజరుపరచగా వారికి స్పెషల్ జ్యూడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జాన్ బేగం శిక్షలు విధించారు. అందులో సిర్పూర్ గ్రామానికి చెందిన మోత్కూర్ వంశీ గౌడ్,2కు రోజులు జైలు శిక్ష, ఖానాపూర్ కు చెందిన విపిన్ కుమార్ కు 1 రోజు జైలు శిక్ష, అంకాపూర్ గ్రామానికి చెందిన మిర్యాల నవీన్ కు ఒక రోజు జైలు శిక్ష, గౌతమ్ నగర్ కు చెందిన గడ్డం శ్రీశైలం కు 2 రోజుల జైలు శిక్ష, బోధన్ మండలంకు చెందిన ఎం. శేఖర్ కు 3 రోజుల జైలు శిక్ష, అభంగపట్నం కు చెందిన రాథోడ్ కిరణ్ కు 2 రోజులు శిక్ష విధించారని ఏసీబీ తెలిపారు మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు1 టౌన్, 3 టౌన్, 4 టౌన్, 5 టౌన్ పి.ఎస్ పరిధిలో వాహనాలను తనిఖీ చేయగా(29) ద్విచక్ర వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేనందున ఆ వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అదేవిధంగా వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని జిల్లా ప్రజలకు ఏసిపి రాజా వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించి, రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందండి..

( తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి28) ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థిని విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పై జహీరాబాద్ పట్టణలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి, విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్. జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎన్-కన్వెన్షన్ హాల్, జహీరాబాద్ పట్టణం నందు ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి, విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండినవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాల నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులునమోదుచేయడంజరుగుతుందని అన్నారు. చిన్న, చిన్న నిర్లక్ష్యాల కారణంగా ప్రతి ఏటా ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాల బారినపడి రోడ్డున పడుతున్నాయని, ఒక కుటుంబ యజమాని కోల్పోతే ఆ కుటుంబ పోషణ బారమై అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. యువత విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మోటర్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. వాహనాన్ని మితిమీరిన వేగంలో నడపరాదని, స్పీడ్ థ్రిల్లింగా ఉండొచ్చుకాని, మితిమీరిన వేగం ప్రాణాల మీదికి వస్తుందని గుర్తించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోయి రోడ్డు ప్రమాదాలు జరగటానికి అవకాశం ఉంటుందని అన్నారు. వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని ఉండి, మీ తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని అన్నారు. నూతన ట్రాఫిక్ చట్టాల ప్రకారం మద్యం సేవించి పట్టుబడితే జైలుకు పంపించడం జరుగుతుందన్నారు.అనంతరం మాదకద్రవ్యాలు దుర్వినియోగం గురించి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం మన దేశంలో నిషేదించడం జరిగిదని, మాదకద్రవ్యాలు దుర్వినియోగాయానికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్ మహమ్మారి బారినపడి యువత జీవితాలనుపాడుచేసుకుంటున్నారన్నారు. మొదట చిన్న,చిన్న సరదాలు పోయి అదికాస్త వ్యాసనంగా మారే అవకాశం ఉందని, మాదకద్రవ్యాల వినియోగంలో జీవితాలు చిత్తు అవుతాయని




గుర్తించాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, గంజాయి అక్రమ రవాణా, అమ్మకం మరియు సేవించిన వారి పై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అలవాటుపడిన నేరస్తులపై పి.డి-యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులెవరైయన మాదకద్రవ్యాలు వినియోగించినట్లు తెలిసినట్లైతే అట్టి వారిపై కేసు నమోదు చేసి, విద్యాసంస్థల నుండి టర్మినేట్ చేయించడం జరుగుతుందన్నారు. మీ తల్లిదండ్రులు మీ భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉంటారని గుర్తు చేస్తూ, వారి ఆశ వమ్ముచేయకుండా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. సైబర్ నేరాలు గురించి మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ఒక్కటే మార్గం అని అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ళు పన్నిన వలలో పడవద్దని అన్నారు. జిల్లాలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలలో జహీరాబాద్ ఒకటని, సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో విద్యావంతులే అధికం అన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. డిజిటల్ అరెస్ట్ ల పేరుతో ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరాని, డిజిటల్ అరెస్ట్ అని కాల్స్ వస్తే నమ్మరాదన్నారు. బందులు జబ్బుపడ్డారని, మీకు పార్సిల్ వచ్చిందని అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్లో సమాచారం అందించాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలని సూచించారు. అమాయక




ప్రజల బాలహీనతే, సైబర్ మోసగాళ్ల బలంగా.. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇటెలిజెన్సీఅందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. కావున ప్రతిఒక్కరు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని, ఇంటి వద్ద పెద్దవారికి కూడా ఈ సైబర్ మోసాల జరుతున్న తీసరును గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, సబ్-డివిజన్ ఎస్ఐ లు వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సబ్బండా వర్గాలకు మేలు...

**- రైతుల ఖాతాల్లో ఇందిరమ్మ రైతు భరోస.**
**- ఆనందంలో అన్న దాతలు ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకలు**
**- మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

చిన్నకోడూరు/సిద్దిపేట, జనవరి 28 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సబ్బండా వర్గాలకు మేలు జరుగుతుందని చిన్నకోడూరు మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కనీసం మహేందర్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల ఖాతాల్లో ఇందిరమ్మ రైతు భరోసా డబ్బులు జమచేసినందుకు కృతజ్ఞతగా మండలం అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, రైతుల తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వ్యసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ఉమ్మడి జిల్లా పెద్దలు మంత్రి దామోదర్ రాజనార్సింహా, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చిత్రపటలకు మంగళవారం పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన లో భాగంగా అమలవుతున్నటువంటి ఆరు గ్యారంటీలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా అనర్హులకు బడా బాబులకు కాకుండా నిజమైన అర్హులందరికి అందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్దులై పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, వికలాంగుల విభాగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి యూసఫ్,ఫిషర్మెన్ జిల్లా సెక్రటరీ గుండు వెంకట్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నక్క రాజు, పుచ్చాకాయల వెంకట్ రెడ్డి, బర్ల స్వామి, గుడిమల్ల మల్లేశం నాయకులు భాస్కర్, మల్కా



మహేందర్,కోలన్ గణేష్, వాసరి మల్లేశం, కుమార్, మంద శ్రీకాంత్, మండల తిరుపతి రెడ్డి, రాజు, మహిళా నాయకురాలు సింగిరాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగు నూతన బస్సు సర్వీసు ప్రారంభం

**- మహబూబాబాద్ నుండి కేసముద్రం, గూడూరు మీదుగా నర్సంపేటకు నూతన బస్సు సర్వీసు ప్రారంభం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి కేసముద్రం, గూడూరు మీదుగా నర్సంపేటకు పల్లె వెలుగు బస్సును నూతనంగా ప్రారంభించినట్లుగా డిపో మేనేజర్ ఎం. శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ బస్సు ఉదయం 7: 20 నిమిషాలకు మహబూబాబాద్ నందు బయలుదేరి, కేసముద్రం 8:00 గంటలకు చేరుకొని, 8:20కి అక్కడినుండి బయలుదేరి, ఉప్పరపల్లి, అర్పణపెల్లి, తీగలవేణి, బొల్లేపల్లి మీదుగా, గూడూరుకు 8: 45కు చేరుకొని, అక్కడినుండి నర్సంపేటకు 9:20 గంటలకు చేరుకుంటుంది. మళ్లీ నర్సంపేట నుండి సాయంత్రం 4:45 నిమిషాలకు బయలుదేరి, గూడూరు,తీగలవేణి, అర్పణపెల్లి మీదుగా కేసముద్రం సాయంత్రం 05:50 చేరుకొని, మహబూబాబాద్ కు సాయంత్రం 06:35



చేరుకుంటుంది. కావున ఇట్టి బస్సు సౌకర్యం అవకాశాన్ని, కేసముద్రం గూడూరు ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని, ఆర్టీసీని ఆదరించి ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయాలని, మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం. శివ ప్రసాద్ కోరారు.

# పడుతలైయితలేదు..

## చిక్కుల్లో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ..?



ఆర్వీయం క్లాత్ నడుస్తున్న మరమగ్గాలు...

**కూలి తగ్గింపుపై నేతన్నల్లో ఆందోళన..! | కొత్త ఆర్డర్ అక్కరకొచ్చేనా..? | కొలిక్కిరాని కరెంటు సమస్య..! | నిరాశలో నేతన్నలు..?**

## “సిరిసిల్ల పరిస్థితులపై తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మక కథనం....

రాజన్న సిరిసిల్ల బ్యూరో. జనవరి 28. తెలంగాణ పత్రిక

**సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సమస్యలు ఒక కొలిక్కి వచ్చినట్టే వచ్చి పరిశ్రమ చిక్కులో పడుతున్న పరిస్థితులు ఉత్పన్నమావు తున్నాయి. ప్రభుత్వం ఓవైపు చేయుత అందించే ప్రయత్నాలు చేస్తున్న పరిశ్రమ తిరిగి తిరిగి సమస్యల్లోని కూరుకుపోతున్న పరిస్థితి కొనసాగుతోంది..**

**గత ప్రభుత్వం కొనసాగించిన బతుకమ్మ చీరల ఆర్డర్ల ద్వారా నేతన్నల ఉపాధికి అవకాశాలు కల్పించిన అనేక ఆరోపణలు వినిపించాయి. ఆ విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సంవత్సరం పాటు పరిశ్రమ ఇబ్బందుల్లోని కొనసాగింది. ఉపాధి కరువైన పరిస్థితులలో వస్త్ర పరిశ్రమలో పలువురు నేత కార్మికులు ప్రాణాలు తీసుకున్న విషాదాలు తెలిసినవే....**

ఈ పరిస్థితుల్లో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని అన్ని వర్గాల ఆందోళనల ఫలితంగా ప్రస్తుత వస్త్ర పారిశ్రామికులకు చెల్లించాల్సిన బకాయిలను విడతలవారీగా చెల్లించిన పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేసింది. ఈ క్రమంలోని బతుకమ్మ చీరల ఆర్డర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 379. 85 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించింది.

ఉపాధి కోసం 66 వేల ఆరివ్యం క్లాత్ తయారీకి ఆర్డర్లు ఇచ్చింది. ప్రస్తుతం వీటి ఉత్పత్తి కొనసాగుతోంది. స్వశక్తి సంఘాల మహిళలకు చీరల సంబంధించి 4. 56 కోట్ల మీటర్ల ఆర్డర్ ను అందించి. ఇలా ప్రభుత్వం స్పందించిన తీరుపై నేతన్నలలో ఆశలు చిగురించిన అంతర్గతంగా మాత్రం ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు పరిశ్రమలు కొనసాగుతున్నాయి.

### కూలి తగ్గింపుపై ఆందోళన.. కొన్ని సాంకేతిక సమస్యలు.

మరమగ్గాల సహకార సంఘాల ద్వారా ప్రస్తుతం చీరల ఉత్పత్తికి సంబంధించి ఆర్డర్లు వచ్చిన తరుణంలో ఒక వైపు హర్షం వ్యక్తం అవుతున్న మరోవైపు నేతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో బతుకమ్మ చీరల ఆర్డర్ ద్వారా అప్పటి ప్రభుత్వం ఆసాములకు సంబంధించి ఒక మీటర్ ఉత్పత్తిపై 11రూపాయలు, కార్మికులకి ఐదు రూపాయల 50 పైసలు ఇచ్చేది. ప్రస్తుతం ఆ కూలి కాస్త ఆసామికి ఒక మీటరు ఉత్పత్తికి తొమ్మిది రూపాయల 50 పైసలు, కార్మికుడికి నాలుగు రూపాయలకు తెలియడం పట్ల ప రిశ్రమలోని అన్ని వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

గతంలో బతుకమ్మ చీరల ఆర్డర్లకు సంబంధించి 64రీడ్ ఉండేది. ప్రస్తుతం 84 రీడ్ తో ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని సున్నితమైన నూలు కావడంతో ఉత్పత్తికి అనేక సమస్యలు ఉంటాయని మరమగ్గాల సొసైటీ సభ్యులోకరు తెలిపారు.

కూలి తగ్గింపు నిర్ణయం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ పడుతల పడే పరిస్థితి లేకుండా పోయిందంటూ పలువురు ఆసాములు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తోడు విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు పరిష్కారానికి నోచకపోవడం ఆందోళన కలిగిస్తుంది పలువురు ఆసాములు “తెలంగాణ పత్రిక” దృష్టికి తీసుకువచ్చారు. **కూలి తగ్గింపు విషయం మాత్రం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను కుదిపేస్తుంది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కూలీ తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని సరైన కూలి ఇప్పించాలనే అభ్యర్థన నేతన్నల్లో వ్యక్తంఅవుతుంది. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావంతో నేతన్నలు ఎదురుచూస్తున్నారు.**

### కష్టాన్ని పెంచి.. కూలి తగ్గిస్తే ఎట్లా..?



ఇప్పటికే ఉపాధి లేక నేత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి లేక కార్మికులు ప్రాణాలు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి కూడా ఉంది. సరైన కూలీ తో ఆసరా అవుతుందనుకుంటే గతంలో కంటే కూలి తగ్గించి ఇస్తామనడం సరైనది కాదు. కార్మికుల కష్టానికి తగిన కూలి అందేలా ప్రభుత్వం చూడాలి. 84 రీడ్ వల్ల కార్మికుల కంటిచూపుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. కష్టాన్ని పెంచి కూలి తగ్గిస్తే ఎట్లా...

- పంతం రవి. లాల్ బావుట పవర్ లూమ్ కార్మిక సంఘం నాయకులు.

### కరెంటు సమస్యను పరిష్కరించి కూలి పెంచాలి...



వేలల్లో కరెంటు బిల్లుల బకాయిలు పేరుకుపోయినై. కరెంటు బిల్లుల బకాయిలకు సంబంధించి సమస్యలు పరిష్కరించేలా చూడాలే.

చీరల ఆర్డర్ కు సంబంధించి కూలి తగ్గించాలని భావించడం ఆందోళన కలిగిస్తుంది. పరిస్థితులకు అనుగుణంగా కూలీ పెంచాలె.

- దూస అశోక్, మరమగ్గాల సహకారం సంఘం సభ్యులు.

### పడుతలైతలేదు... కూలి తగ్గించొద్దు...



ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం చీరలు ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం, ఇప్పటికే ప్రభుత్వం చెప్పిన మెజర్మెంట్ ప్రకారం ఉత్పత్తి చేసిన పడుతల (గిట్టుబాటు) కావడం కష్టమే. మళ్లీ కూలి తగ్గించి తయారు చేయమనడం ఆందోళన కలిగిస్తుంది. కూలి తగ్గించకుండా గిట్టుబాటు కూలి అందించాలి.

-పోరండ్ల రమేష్, మరమగ్గాల సహకార సంఘ సభ్యులు

## బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ ఈ పాత్ర పోషించా: సమంత



నవంబరు 7 నుంచి ఓటీటీ ‘అమెజాన్ ప్రైమ్ వీడియో’లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఇప్పటికే పలు ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత తాజాగా మరో మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. సిరీస్‌లో పోషించిన హనీ పాత్ర తన జీవితానికి దగ్గరైందని తెలిపారు. ”హనీ పాత్ర గురించి దర్శకులు చెబుతున్నప్పుడే నా జీవితానికి దగ్గరగా ఉండబోతుందని అర్థమైంది. నా లైఫ్‌లో చోటు చేసుకున్న పలు ఘటనలు ఆ రోల్‌తో ముడిపడి ఉండడం ఆశ్చర్యం కలిగించింది. ఆ అను భవాన్ని, ముఖ్యంగా బాల్యాన్ని గుర్తుచేసుకుంటూ ఈ క్యారెక్టర్ ప్లే చేశా. సిరీస్‌లో హనీ కూడా క్లిష్ట పరిస్థితుల్లో తానేంటో తెలుసు కుని, తిరిగి పుంజుకుంటుంది. అయితే ముందుగా ఈ సిరీస్‌ను తిరస్కరించా లనుకున్నా. మయోసైటిస్‌తో బాధపడుతున్న సమయ ంలోనే ఈ సిరీస్‌ను ఆఫర్ చేశారు దర్శకులు రాజ్, డీకే. దాంతో, నటించలేనని వారికి చెప్పా. కానీ, వారు అంగీకరించలేదు. నేను కోలుకునే వరకూ ఎదురు చూస్తామన్నారు. నేను వేరే హీరో యిన్స్‌ను ఎంపిక చేసుకోమని సూచించినా నా కోసమే వారు వె యిట్ చేశారు” అని తెలిపారు. బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ నటి సమంత ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ ‘సిటడెల్ హనీ బన్నీ’ రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించారు. స్పై యాక్షన్ సిరీస్‌గా ఇది సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా నవంబర్ 7 నుంచిప్రసారం కానుంది. ఈ నేపథ్యంలో ‘సిటడెల్: హనీ బన్నీ’ ప్ర మోషన్స్‌లో భాగంగా వరుణ్ ధావన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ప్రాజెక్ట్ విశేషాలు పంచుకున్నారు. ఇది తప్పకుండా భా రతీయ చలనపెంచుతుందన్నారు. ”సిటడెల్: హనీ బన్నీ తెరకెక్కించడంలో మేము ఎంతగానో శ్రమించాం. రిజల్ట్ చూసి ఈ సిరీస్ విషయ ంలో సంతోషంగా ఉన్నా. దీనిని అద్భుతంగా తీర్చిదిద్దాం. ఏది ఏమైనా తుది నిర్ణయం ప్రేక్షకుల చేతుల్లోనే ఉంది.


## 42 ఏళ్ల అమ్మాయితో అభిషేక్ బచ్చన్ ప్రేమకలాపం..!



బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వీరిద్దరి విడాకుల గురించే చర్చ నడుస్తుంది. మరోవైపు నటినిమ్రత్ కౌర్ తో అభిషేక్ డేటింగ్ అంటూ మరో చర్చ తెరపైకి వచ్చింది. అయితే ఇది కేవలం రూమర్స్ మాత్రమే. ఇప్పటివరకు దీనిపై అభిషేక్, ఐశ్వర్య స్పందించలేదు. నిమ్రత్ పేరు అభిషేక్‌తో కలిపి చర్చనీయాంశం కావడంతో ఆమె గురించి చాలా విషయాలు తెలుసుకోవాలని అభిమానులు గూగుల్లో తెగసెర్చ్ చేస్తున్నారు. ఇంతకీ ఆమె ఎవరు.. ?బ్యాక్ గ్రౌండ్ ఏంటీ అనే విషయాలపై చర్చ నడుస్తోంది. ఇక నిమ్రత్ కూడా 42 ఏళ్ల వయసులో కూడా ఒంటరిగానే ఉంది. నిమ్రత్ కౌర్ తండ్రిని కశ్మీర్‌లో తిరుగుబాటుదారు లు హతమార్చారు. ఈసంఘటన తర్వాతనిమ్రత్ కుటుంబజీవితం పూర్తిగా మారిపోయింది.ఘటన అనంతరం నటి కుటుంబంతో సహా ఢిల్లీకి వచ్చింది. ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేసిన నిమ్రత్ మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ ప్రారంభించిన తర్వాత, నిమ్రత్‌కు చాలా ప్రకటనలలో నటించే అవకాశం వచ్చింది.

నిమ్రత్ 2006లో విడుదలైన వన్‌నైట్ విత్ దికింగ్ చిత్రంలో బాలీవుడ్‌లోకి అడుగుపె ట్టింది. కానీ 2012లో విడుదలైన ‘పెడ్లర్స్’ సినిమా ఈనటికి పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఎన్నో సినిమాల్లో నటించిన ఈభామకు‘లంచ్‌బాక్స్’సినిమాతో మరింత గుర్తింపువచ్చింది. ఆతర్వాత అభిషేక్ బచ్చన్‌తో కలిసి ‘దసవి’ సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది. సినిమాలో అభిషేక్ భార్య పాత్రలో నిమ్రత్ నటించింది. అప్పటి నుంచే వీరిద్దరీ మధ్య రిలేషన్ మొదలైనట్టు టాక్.

## తనతో నన్నెలా పోలుస్తారు..? : కృతిసనన్



బాలీవుడ్ నటి కృతిసనన్ నటించిన సరికొత్త చిత్రం ‘దో పత్తి’. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన చిత్రమిది. శశాంక చతుర్వేది దర్శకత్వం వహించారు. నెట్‌ఫ్లిక్స్ ఫిల్మ్‌గా అక్టోబర్ 25న ఇది విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే కృతిసనన్ ప్రమోషన్స్‌లో బిజీగా పాల్గొంటున్నారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన సోదరి నుపూర్ గురించి మాట్లాడారు. బంధువులు తమని ఒకేలా చూడరని అన్నారు. అందుకు తాను ఎన్నోసార్లు బాధపడ్డానని చెప్పారు. వారి ప్రవర్తన వల్ల చాలాసార్లు కోపం కూడా వచ్చిందన్నారు. ‘’నుపూర్, నేను ఎంతో సరదాగా ఉంటాం. అన్ని విషయాలు షేర్ చేసుకుంటాం. తను కూడా ఇటీవల నటిగా తెరంగేట్రం చేసింది. విభిన్నమైన చిత్రాల్లో యాక్ట్ చేస్తూ నటిగా గుర్తింపు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంది.

## ప్రశాంత్ నీల్ లైనప్.. డౌట్స్ అక్కర్లే!



ఇండియా వ్యాప్తంగా ఎన్నో భాషలు ఉన్నా.. అందులో కొన్ని ఇండస్ట్రీల్లో మాత్రమే పాన్ ఇండియా రేంజ్‌లో పేరున్న దర్శకులు ఉన్నారు. మరీ ముఖ్యంగా సౌత్ ఇండియాలో ఇప్పటికే కొందరు డైరెక్టర్లు తమదైన మార్కును చూపించారు. అలాంటి వారిలో కన్నడ ఇండస్ట్రీకి చెందిన ప్రశాంత్ నీల్ ఒకడు. ‘కేజీఎఫ్’ ఫ్రాంచైజీతో దేశ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపించిన అతడు.. వరుస ప్రాజెక్టులతో దూసుకెళ్తున్నాడు. ‘కేజీఎఫ్’తో వరల్డ్ ఫేమస్ అయిన ప్రశాంత్ నీల్.. ఆ తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో ‘సలార్: సీజ్‌ఫైర్’ సినిమాను చేశాడు. ఇది మంచి రెస్పాన్స్‌ను అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ మీద భారీ ప్రభావాన్నే చూపించింది. దీని తర్వాత అతడు ఈ చిత్రం సీక్వెల్‌ను చేస్తున్నట్లు ప్రకటించాడు. అలాగే, జూనియర్ ఎన్టీఆర్‌తోనూ ఓ భారీ ప్రాజెక్టును అనౌన్స్ చేసేశాడు. ప్రశాంత్ నీల్ తన తదుపరి ప్రాజెక్టును జూనియర్ ఎన్టీఆర్‌తోనే చేస్తాడని, ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన వర్క్‌నే చేస్తున్నాడని జోరుగా వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని హొంబళే ఫిల్మ్స్ సంస్థ ‘సలార్ 2’ సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రశాంత్ లైనప్‌పై అనుమానాలు పెరిగిపోయాయి. వాస్తవానికి ప్రశాంత్ నీల్ ముందుగా జూనియర్ ఎన్టీఆర్ సినిమానే చేయాలని అనుకున్నా.. హొంబళే సంస్థ ‘సలార్ 2’నే కంప్లీట్ చేయాలని పట్టుబట్టినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ప్రభాస్ ఇప్పుడు వరుసగా ‘ది రాజా సాబ్’తో పాటు ‘ఫౌజీ’ మూవీలను చేసేందుకు ప్లాన్ చేసుకున్నాడు. కాబట్టి ‘సలార్ 2’ మూవీకి ఇప్పట్లో డేట్లు కేటాయించలేడు. కాబట్టి ఈ విషయంలో ప్రశాంత్ నీల్ సేఫ్ అయిపోయాడని అనుకోవచ్చు. జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇప్పుడు ‘వార్ 2’ సినిమా షూటింగ్‌లోనే పాల్గొంటున్నాడు. వచ్చే జనవరి లేదా ఫిబ్రవరి వరకూ అతడు కూడా ఖాళీగా ఉండడు. కాబట్టి అప్పటి వరకూ ప్రశాంత్ తన పనులతో తాను బిజీగా ఉండొచ్చు. ఆ తర్వాత ఎన్టీఆర్ సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉంది. అంటే ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ ఓటు తారక్‌కు మాత్రమే వేయాలని చూస్తున్నట్లు చెప్పుకోవచ్చు.

ఈ టైంలో అతడు ఈ సినిమాకు సంబంధించిన బౌండెడ్ స్క్రిప్టును రెడీ చేసుకోవాలని చూస్తున్నట్లు తెలిసింది. మొత్తానికి ఇద్దరు బడా హీరోలతో కమిట్‌మెంట్లు ఉన్నా.. వాళ్ల వాళ్ల పనుల వల్ల ప్రశాంత్ నీల్‌పై మాత్రం ఎలాంటి ఒత్తిడి లేదని చెప్పొచ్చు. ఇది ఒకరకంగా అతడి రాబోయే ప్రాజెక్టుకు ప్లస్ అవుతుందని విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## అనుమానాస్పదస్థితిలో యువ రైతు మృతి




మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి28 తెలంగాణ పత్రిక:వ్యవసాయ పొలం వద్ద అనుమానాస్పద స్థితిలో ఓ యువ రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం నాడు మాసాయిపేట మండలం హక్కింపెట్ గ్రామానికి చెందిన చేతన్ కుమార్ (35)తన వ్యవసాయ పొలంలో నీళు చూసి వస్తానని ఇంట్లో తన భార్య రజితకు చెప్పి వెళ్లి తిరిగి రాకపోవడంతో తమ్ముడు వెంకటేష్ భార్య రజిత పొలం వద్దకు వెళ్లి వెతకడంతో పొలంలో చేతన్ కుమార్ బోర్లా పడి మృతి చెంది ఉన్నాడని దీంతో భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు

## జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే...



నిర్మల్ జిల్లా ముధోల్ (లోకేశ్వరం) జనవరి 28 (తెలంగాణ పత్రిక): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కతో మంగళవారం హైదరాబాదులో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సమావేశం అయ్యారు. త్వరలో బాసరలో నిర్వహించనున్న వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై చర్చించారు. తక్షణమే రెగ్యులర్ ఈవో ను నియమించాలనిమంత్రిని కోరారు. గతం కంటే పెద్ద మొత్తంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వసంత పంచమికి రావాలని మంత్రిని ఎమ్మెల్యే ఆహ్వానించారు. అదేవిధంగా ప్రభుత్వం బాసర ఆలయ పునర్నిర్మాణానికి వెచ్చించిన 42 కోట్ల నిధులకు సంబంధించిన పనులను ప్రారంభించాలని కోరారు. నియోజకవర్గంలో పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రిని ఎమ్మెల్యే పటేల్ కోరడం జరిగింది. పటేల్ తో పాటు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ఉన్నారు.

## కొనసాగుతున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28. కామారెడ్డి జిల్లాలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమం కొనసాగుతుంది. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, సైన్స్ అండ్ ఆర్ట్ కళాశాలలో మంగళ వారం విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

## ఉత్తమ కమిషనర్ అవార్డు అందుకున్న పిఎంసి కమిషనర్ త్రిలేశ్వర్ కు ప్రత్యేక సన్మానం, తుంగతుర్తి రవి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 ( తెలంగాణ పత్రిక):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వర్ కు ఉత్తమ కమిషనర్ అవార్డు వచ్చిన సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కమిషనర్ తో చర్చలు జరిపి, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా నాయకులు, అలాగే పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందండి

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థిని విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ






జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 28) రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పై జహీరాబాద్ పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి, విద్యార్థులకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు. జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఎన్-కన్వెన్షన్ హాల్, జహీరాబాద్ పట్టణం నందు ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి, విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండినవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాల నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. చిన్న, చిన్న నిర్లక్ష్యాల కారణంగా ప్రతి ఏటా ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాల బారినపడి రోడ్డున పడుతున్నాయని, ఒక కుటుంబ యజమాని కోల్పోతే ఆ కుటుంబ పోషణ భారమై అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. యువత విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మోటర్ సైకిల్ నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. వాహనాన్ని మితిమీరిన వేగంలో నడపరాదని, స్పీడ్ థ్రిల్లింగా ఉండొచ్చుకాని, మితిమీరిన వేగం ప్రాణాల మీదికి వస్తుందని గుర్తించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మద్యం మత్తులో ఏకాగ్రత కోల్పోయి రోడ్డు ప్రమాదాలు జరగటానికి అవకాశం ఉంటుందని అన్నారు. వాహనాలు నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని ఉండి, మీ తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని అన్నారు. నూతన ట్రాఫిక్ చట్టాల ప్రకారం మద్యం సేవించి పట్టుబడితే జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. అనంతరం మాదకద్రవ్యాలు దుర్వినియోగం గురించి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం మన దేశంలో నిషేదించడం జరిగిదని, మాదకద్రవ్యాలు దుర్వినియోగాయానికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్ మహమ్మారి బారినపడి యువత జీవితాలను పాడు చేసుకుంటున్నారన్నారు. మొదట చిన్న,చిన్న సరదాలు పోయి అదికాస్త వ్యాసనంగా మారే అవకాశం ఉందని, మాదకద్రవ్యాల వినియోగంలో జీవితాలు చిత్తు అవుతాయని గుర్తించాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని, గంజాయి అక్రమ రవాణా, అమ్మకం మరియు సేవించిన వారి పై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అలవాటుపడిన నేరస్తులపై పి.డి-యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులెవరైయన మాదకద్రవ్యాలు వినియోగించినట్లు తెలిసినట్లైతే అట్టి వారిపై కేసు నమోదు చేసి, విద్యాసంస్థల నుండి టర్మినేట్ చేయించడం జరుగుతుందన్నారు. మీ తల్లిదండ్రులు మీ భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో ఉంటారని గుర్తు చేస్తూ, వారి ఆశ వమ్ముచేయకుండా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. సైబర్ నేరాలు గురించి మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ఒక్కటే మార్గం అని అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల పన్నిన వలలో పడవద్దని అన్నారు. జిల్లాలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలలో జహీరాబాద్ ఒకటని, సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో విద్యావంతులే అధికం అన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు డిజిటల్ అరెస్ట్ ల పేరుతో ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరాని డిజిటల్ అరెస్ట్ అని కాల్స్ వస్తే నమ్మరాదన్నారు బందులు జబ్బుపడ్డారని మీకు పార్సిల్ వచ్చిందని అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్లో సమాచారం అందించాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలని సూచించార అమాయక ప్రజల బాలహీనతే సైబర్ మోసగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి ఎక్కువ అవకాశం ఉందన్నారు. కావున ప్రతిఒక్కరు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని, ఇంటి వద్ద పెద్దవారికి కూడా ఈ సైబర్ మోసాల జరుతున్న తీసరును గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని యన్.సి.ఆర్.బి.పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు సబ్-డివిజన్ ఎస్ఐ లు వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అపరిచిత వ్యక్తులను నమ్మవద్దు....

### -సిద్దిపేట సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి

నంగునూరు, జనవరి 28 (తెలంగాణ పత్రిక):ఆడపిల్లలు భద్రత ఉన్న చోటనే ఉండాలి అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని సిద్దిపేట సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఎస్.స్వాతిరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కేజీబీవీ విద్యార్థినిలతో పాటు, నర్మెట్ట ఉన్నత పాఠశాల బాలికలకు చట్టాలు, బాలల హక్కులపై న్యాయ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ సిద్దిపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎస్. స్వాతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా కోర్టుకు వచ్చి ఉచితంగా న్యాయం పొందవచ్చని తెలిపారు. అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా సంప్రదించ వచ్చని అన్నారు. ఏదైనా సంఘటన జరిగినచో 100 నంబర్ ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మైనర్ బాలికలను లైంగికంగా వేధించినట్లయితే ఫోక్సో చట్టం నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఫోక్సో చట్టం కఠినంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని చెప్పారు.




బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు. బాల్య వివాహం జరిగినప్పటికీ, కోర్టును ఆశ్రయిస్తే వివాహం అట్టి వివాహం చెల్లనేరదని,రద్దవుతుందని చెప్పారు. సైబర్ క్రైమ్ నేరాలపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు సాధ్యమైనంత వరకు సమస్యల జోలికి వెళ్లకూడదని సూచించారు బాలల చట్టాలపై, హక్కులపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సిఐ ఎం శ్రీను, రాజగోపాల్ పేట ఎస్ఐ ఎండి ఆసిఫ్ ,సీనియర్ న్యాయవాది సాదుల ఆత్మరాములు, కేజీబివి ఇంచార్జి ప్రత్యేక అధికారి అమీదా బేగం, మాజి ఎంపీటీసీ సభ్యుడు బాబు, నాయకులు కనకయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై పి బాబును సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 28 ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో మంగవారం మఠంపల్లి గ్రామ అధ్యక్షుడు కురాకుల సైదులు, ఉపాధ్యక్షుడు ఆరాల అంజి, ప్రధాన కార్యదర్శి పల్లేపంగు రాధాకృష్ణ గౌరవ సలహాదారులు దైదా రాయేలు ఆరాల సైదులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కూరాకుల నరసయ్య, దళిత నాయకులు కొత్తపల్లి కృపానందం, దేవపంగు ప్రసాద్, కాస్తాల వెంకటేశ్వర్లు,గుండె పంగు కృష్ణయ్య,చిన్నాపంగు ఆదినారాయణ ఎస్ఐ.పి బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### -కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ పూజల హరికృష్ణ

నంగునూరు, జనవరి 28 (తెలంగాణ పత్రిక):గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం లోని జేపీ తండా, పాలమాకుల, రాంపూర్ గ్రామాల్లో మంగళవారం ఎస్డీఎఫ్ నిధులతో మంజూరు అయిన నూతన బోర్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ సహకారంతో అభివృద్ధి పనుల కోసం సిద్దిపేట నియోజకవర్గానికి సుమారు రూ.22 కోట్ల నిధులను మంజూరు చేయించామని తెలిపారు.నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించిందని తెలిపారు. గ్రామాల అభివృద్దిలో భాగంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి సంక్షేమ



కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పెట శంకర్, టీ పీ సీ సీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, రాపోలు రాజ బహదూర్ రెడ్డి, ఎండీ.ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, రంగు అశోక్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎనగందుల నితిన్ కుమార్, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, ఎనగందుల యాదగిరి, శ్రీనివాస్, మల్లేశం, రాజేశ్వర్, కరుణాకర్ , శ్యామ్ రెడ్డి, శివ, అశోక్, సాయి శ్యామ్, వాహబ్, రాసిద్, ప్రతాప్, మహేశ్ తదితరులుహాపాల్గొన్నారు

## ఇందిరా గాంధీ,గద్దర్ ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి, యూత్ కాంగ్రెస్ బోడుప్పల్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 ( తెలంగాణ పత్రిక )ఇందిరా గాంధీ పై గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, యువజన కాంగ్రెస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఉప్పల్ డిపో వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేసింది. ఈ నిరసన కార్యక్రమానికి మెడిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల అజయ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పొన్నం తరుణ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అజయ్ బొమ్మక్, అసెంబ్లీ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎలిమినేటి సురేష్, మేకల సాయికిరణ్ నాయకత్వం వహించారు. అలాగే, అనేక అసెంబ్లీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సెక్రటరీలు యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అపార్ ఐడీ నమోదు వేగవంతం చేయాలి

### మండల విద్యాధికారి మంతెన హేమలత..

హుజురాబాద్ జనవరి28 (తెలంగాణ పత్రిక)ప్రతి విద్యార్థి యొక్క అపార్ ఐడీ వివరాలను యూడైస్ ప్లస్‌లో నిక్షిప్తం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జమ్మికుంట ఇంచార్జ్ మండల విద్యాధికారి మంతెన హేమలత పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు.. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు సందర్శించారు.. ఈ సందర్భంగా మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ ఒక విద్యార్థి ఒక దేశం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యూడైస్ ప్లస్ విధానంలోకి విద్యార్థుల వివరాలను నమోదు చేయాలని, విద్యార్థుల సర్వే అపార్ ఐడీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ ఐడీ ఉండాలన్నారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణివ్వడానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తుందన్నారు. ఈ క్రమంలోనే విద్యార్థుల



విద్యార్హత, విద్యపై సమగ్ర వివరాలను సేకరిస్తుందన్నారు. అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థుల అపార్ ఐడీని నూరుశాతం జనవరి 31లోగా నమోదు పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

## రెండు దశాబ్దాలుగా ప్రోటోకాల్
# పాటించని వారే మాట్లాడడం విడ్డూరం

### - టీ పీ సీ సీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, జనవరి 28 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట నియోజకవర్గంలో 20 ఏళ్ళ నుంచి ప్రోటోకాల్ పాటించకుండా, స్థానిక ప్రజాప్రతినిధులను కనీసం లెక్కలోకి కూడా తీసుకోని బీ ఆర్ ఎస్ నాయకులు ప్రోటోకాల్ గురించి మాట్లాడటం వింతగా ఉందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి విమర్శించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవులపల్లి యాదగిరి మాట్లాడారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో పదేళ్ల పాటు తెలంగాణ ఉద్యమం పేరుతో ఆ తర్వాత పదేళ్లపాటు అధికారం ముసుగులో బీ ఆర్ ఎస్ నాయకులు అడుగడుగునా ప్రోటోకాల్ ను ఉల్లంఘించారని ఆరోపించారు. సర్పంచ్ మొదలుకుని ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పిటిసి పదవుల ప్రతి పదవిలో తల్లికి బదులుగా కొడుకులు, భార్యకు బదులుగా భర్తలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని ఆరోపించారు. మంత్రిగా వ్యవహరించిన హరీష్ రావు పాల్గొన్న అధికారిక కార్యక్రమాలలో బీఆర్ఎస్ నాయకులు ప్రతి కార్యక్రమంలో పాల్గొన్న విషయం నియోజకవర్గంలో చిన్నపిల్లవాడిని అడిగినా తెలుస్తుందన్నారు. ఈనెల 26వ తేదీన ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నాగరాజు పల్లిలో జరిగిన గ్రామ సభలో బాధ్య తగల పౌరులుగా అధికారులతో కలిసి పాల్గొన్నామని తెలిపారు. అక్కడ అధికారులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల మంజూరు ఉత్తర్వులను లబ్ధిదారులకు అందజేస్తున్నప్పుడు గ్రామ ప్రజల కోరిక మేరకు అధికారులతో పాటు తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ గ్రామ సభకు వచ్చిన బీ ఆర్ ఎస్ కు చెందిన చెందిన పిఏసిఎస్ చైర్మన్లను గౌరవంగా చూసిన విషయం మర్చిపోవద్దన్నారు. సమావేశానికి రాకుండా, ప్రోటోకాల్ ఉల్లంఘించారని మాట్లాడే నైతికత బిఆరెస్పార్టీ నాయకులకులేదని చెప్పారు. సిద్దిపేట నియోజక వర్గంలో 20 ఏళ్లుగా ప్రోటోకాల్ పాటించని బిఆర్ ఎస్ నాయకులు నేడు ప్రోటోకాల్ ఉల్లంఘణ జరిగిందని కలెక్టర్ కు పిర్యాదు వేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఏద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ ముసుగులో పదేండ్లు, అధికారం ముసుగులో మరో పదేండ్లు భజన బ్యాచ్ మొత్తం యాదేచ్ఛగా ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించని వారు నేడు ఫిర్యాదులకు దిగడం హాస్యాస్పదం అన్నారు. నాలుగు సంక్షేమ పథకాలను వందశాతం మంజూరు చేయించిన నాగరాజుపల్లిలో గ్రామ ప్రజలే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ గ్రామానికి ఆహ్వానించి ఇంచార్జి ద్వారానే సంక్షేమ పథకాల పత్రాలను తీసుకుంటామని అధికారులకు చెప్పి, వారి చేతుల మీదుగా తీసుకున్నారని చెప్పారు. దీనిలో అధికారులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రజలలో ప్రభు త్వం పైన పథకాల పైన మంచి స్పందన చూసి పు జీర్ణించుకోలేని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు చిల్లర రాజకీయాలకు దిగుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు అనరాజు నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బాగు శ్రీకాంత్ యాదవ్, నాయకులు ఎనగందుల యాదగిరి, గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, జంగిటి శ్రీనివాస్, గౌరబోయిన సంపత్ కుమార్, సాయి శ్యామ్, మోతెకాని కనకయ్య, దాసరి కిషన్, కరెడ్ల వెంకట్ రెడ్డి, తుపాకుల శ్రీనివాస్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేష్, రాంరెడ్డి, పంగ శేఖర్ రెడ్డి, బంగారు నర్సింలు, మల్లయ్య, పాకాల భూమయ్య, బోనాల ఇస్తారి, మంకాల కనకయ్య, బందారం నర్సింలు, మోతెకాని అశోక్, అఖిల్, హరిప్రసాద్, మహిపాల్ రెడ్డి, రజనీకర్ రెడ్డి, మల్లారెడ్డి, కిషన్ రెడ్డి, ఆదిమూలం మైసయ్య, మూల రాం రెడ్డిలు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను
# విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ నల్లగొండ సభకు ఆధ్వర్యంలో తరలి వెళ్లిన టిఆర్ఎస్ శ్రేణులు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 28కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు .మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి నల్లగొండలో జరిగే రైతు మహాధర్నా కు తరలి వెళ్లే వాహనాలను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ పాలన సాగిస్తుందని మండిపడ్డారు. రైతు భరోసా ఎకరానికి 15000, ఇస్తానని చెప్పి కేవలం 12 వేలకే పరిమితమైందని కౌలు రైతులను గుర్తించకపోవడం దారుణం అన్నారు .కృష్ణా జలాల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేలా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు చేపట్టిన రైతు మహా ధర్నా కు ప్రజలంతా మద్దతిస్తున్నారని తెలిపారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో లతీఫ్ సందీప్, కళ్యాణ్, ధర్మపురం గ్రామమాజీ సర్పంచ్ నెమ్మది నగేష్, వేణు ,కక్కిరేణి వెంకటేష్, కార్తీక్ ,నున్న యాదగిరి ,దొంగరి లింగస్వామి, రాజశేఖర్ ,సైదులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లో తనకంటూ
# ప్రత్యేక ముద్ర వేసుకున్న చైర్మన్

### - తక్కలపల్లి రాజేశ్వరరావు..-శాలువా కప్పి ఘనంగా సన్మానించిన స్థానిక ప్రజలు...



హుజురాబాద్ జనవరి 28 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలకు స్పందించి సకాలంలో పరిష్కరించి పట్టణ అభివృద్ధికి తోడ్పడి, ప్రజల మనసులో జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మెన్ గా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న తక్కల్లపెల్లి రాజేశ్వరరావును మంగళవారం తన నివాసంలో ప్రజలు, సన్నిహితులు, అభిమానులు, పలు వార్డుల పెద్దమనుషులు శాలువాలతో ఘనంగా సన్మానిం చారు.మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు చైర్మెన్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారాని పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని కొనియాడారు. పట్టణంలోని ముప్పై వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పించారని తెలిపారు.ఐదు సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు ఎంతో సేవ చేశారాని ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని చెప్పారు.భూపతి సంతోష్, నరసన్న, రాజగోపాల్, సతీష్, చందు, రమేష్,ఋషి, సాగర్, సంపత్,గంగన్న,అశోక్, కిరణ్,చారి,రమేష్,జగదీశ్వర్, రామ్మూర్తి, రామన్న, ఎల్లయ్య,చిరంజీవి,రవి, మహేష్ మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కులదురహంకార హత్యలను ఆరికట్టండి

### రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 28, (తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా కేంద్రంలో దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి (32) కులదురహంకార(పరువు)హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, రాష్ట్రంలో కుల వివక్షను, కుల దురహంకార హత్యలను ఆరికట్టాలని, కులాంతర వివాహ జంటలకు రక్షణ కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన సూర్యపేట జిల్లా కేంద్రంలోని మామిండ్ల గడ్డ ప్రాంతంలో నివసిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి (32) సూర్యపేట తాళ్ళగడ్డకు చెందిన గౌడ కులానికి చెందిన బార్గవిని గత ఐదు నెలల కింద నకిరేకల్ లో ప్రేమ వివాహం చేసుకున్నాడన్నారు. వారు ప్రేమ వివాహం చేసుకుంటారనే సమాచారంతో బార్గవి తండ్రి సైదులు, సోదరులు నవీన్ లు కులాంతర వివాహాన్ని అడ్డుకోవడానికి ఓ కానిస్టేబుల్ తో పెండ్లి నిశ్చయానికి యత్నించగా బార్గవి తన ఇంటి నుండి వచ్చి కృష్ణను పెండ్లి చేసుకున్నదని, నాటి నుండి కృష్ణను హత్య చేయడానికి ప్రయత్నంచేసి 2025 జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజు సాయంత్రం పథకం ప్రకారం తన స్నేహితుడైన బర్ల మహేష్ తో ఫోన్ చేయించడంతో నమ్మి వెళ్ళిన కృష్ణను బార్గవి సోదరుడు నవీన్ తన మిత్రులతో కలిసి ఓ ఇంట్లో బంధించి కండ్లల్లో పొడిచి హింసించి ఉరివేసి హత్య చెశారన్నారు. మృత దేహాన్ని సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిల్లల మర్రి గ్రామ కేసీ కెనాల్ కట్టపై పడేశారని, మృతుడు తండ్రి పిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నంబర్ 30/2025 బిఎన్ఎస్, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినం దున నిందితులందరిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిబి ఎఫ్ డిమాండ్ చెస్తుందన్నారు.ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో దళిత యువకుడు శ్రీకాంత్ ను కులాంతర వివాహం చేసుకున్న మహిళ కానిస్టేబుల్ నే తన తమ్ముడు అత్యంత దారుణంగా హత్య చేశాడని గుర్తు చేశారు. జరుగుతున్న కులదురహంకార హత్యలను ఆరికట్టాలని, కులాంతర వివాహం చేసుకున్న జంటలకు రక్షణ కల్పించాలని, రాష్ట్రంలో కుల వివక్షతను నిర్మూలించేందుకు ప్రణాళికబద్దంగా ప్రతినెల చివరన పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగహన కల్పించాలని ఏగొండస్వామి కోరారు.

## మున్సిపాలిటీల్లో
# 100 శాతం పన్నులు వసూలు చేయాలి

### - మున్సిపల్ అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 28 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో 100 శాతం పన్నులు వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమీషనర్ మరియు ఇతర సిబ్బందితో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోనీ అన్ని మున్సిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్, షాప్ రెంట్స్, ట్రేడ్ లైసెన్స్ పీజు మరియు ఇతరత్రా పన్నులకు సంబంధించి 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. ఫిబ్రవరి మాసం పూర్తిఅయ్యేవరకు పన్ను వసూలు పూర్తి అయ్యోలా మున్సిపల్ సిబ్బంది పని చేయాలన్నారు. ప్రతి మున్సిపాలిటీలో పక్కా ప్రణాళికతో ఫీల్డ్ లో పన్ను వసూలు చెయ్యాలని తెలిపారు. పన్ను వసూలు కోసం మెప్మా అధికారులు మరియు ఇతర సిబ్బంది సైతం పనిచేయ్యాలని సూచించారు. రోజువారిగా పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎలా పర్యవేక్షణ జరుగుతదో పెండింగ్ బకాయిలను సైతం వసూలు కూడా అదే ప్రాతిపదికన చెయ్యాలని మున్సిపల్ కమిషనర్లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల మున్సిపల్ కమిషనర్లు నరసయ్య, రమేష్, మల్లికార్జున్, నాగేందర్, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫోన్ మాట్లాడుతూ
# డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరం

### - గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 28, (తెలంగాణ పత్రిక):సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి సింగయ్య పల్లి గ్రామ శివారులో గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీట్ బెల్ట్ వాడకం, హెల్మెట్ వాడకం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో యన్ ఎస్ ఎస్
# విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 ( తెలంగాణ పత్రిక)ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు, విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలను వివరిస్తూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. విజయకుమార్ అధ్యక్షత వహించగా, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవికుమార్, డా.సిహెచ్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పల్ ట్రాఫిక్ సిఐ జి మల్లేష్, మరో సిఐ ఆర్. బాబ్యనాయక్లు ముఖ్య అతిథులుగా విచ్చేసి వాలంటీర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అతివేగం ప్రమాదకరమని, హెల్మెట్ , లైసెన్స్ తప్పనిసరి అని, మద్యపానం చేసి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కళాశాల ఎన్ ఎస్ కమిటీ డా.ఎన్ రాజశ్రీ, డా. జి.తిరుపతయ్య, పి.వెంకటేశ్వర్లు, కె.గీత, పి.విజయ్ కుమార్, డా. ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు , ఆర్ చంద్రసాగర్, పి.ధనలక్ష్మి, జి.శ్రీదేవి,మమత, భాగ్యలత, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోడిగుడ్లు, రెండు కూరలు అందించలేము

### మధ్యాహ్న భోజన నిర్వాకుల సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరు చక్రపాణి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28. ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో కోడిగుడ్లు, రెండు రకాల కూరలు అందించలేమని మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరి చక్రపాణి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించికలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం సమర్పించరు.ఈ ధర్నాను ఉద్దేశిం చి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన పీఎం పోషణ మినరల్స్ జిల్లాలోని పాఠశాలల్లో రాగి జావా తయారు చేయడం కోసం రాగి జావా పౌడర్ బెల్లం పంపినప్పటికీ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న విద్యార్థులకు మాత్రం ఎలాంటి పారితోషికం ఇవ్వడం లేదని, ఈ పథకం కోసం తెలంగాణలో 8 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నందున నిర్వాకులకు నెలకు వెయ్యి రూపాయలు ఇప్పించాలని కోరుతున్నామన్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు పెంచాలని, ప్రతి విద్యార్థికి ఒక్కొక్కరికి 25 రూపాయలు చొప్పున స్లాబ్ రేట్ చెల్లించడంతోపాటు వంట కార్మికులను ఇష్టం వచ్చినట్టుగా తొలగించకుండా జీవోను విడుదల చేయాలన్నారు. వంట చేస్తున్న సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పదివేల వేతనం చెల్లించాలని వీటితోపాటు కోడిగుడ్లు వారానికి మూడుసార్లు పెట్టాలని అధికారులు మధ్యాహ్న భోజన నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. కోడిగుడ్డు ధర మార్కెట్లో 8 రూపాయలు ఉందనీ, ప్రభుత్వం ఇచ్చేది ఐదు రూపాయలు కాబట్టి కోడిగుడ్లు అందించలేము, మెనూ ప్రకారం పెట్టాలని అధికారులు ఒత్తిడి తీసుకొస్తా ఉన్నారు. రెండు కూరలకు చేయాలంటే 25 రూపాయలు కావాలి కాబట్టి రెండు కూరలు అందించలేము, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయిలు, సోఫియా, సంగీత, వెంకటేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ హిందూ స్మశాన వాటిక శంకుస్థాపన, అధికారులను నిలదీసిన బిజెపి నాయకులు దేవసాని బాలచందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 ( తెలంగాణ పత్రిక) చిలుకనగర్ స్మశానవాటిక అభివృద్ధి కోసం గత ఐదు సంవత్సరాలుగా చిలుకనగర్ వాసులు అనేక పోరాటాలు చేశామని, గత ఉప్పల్ కమీషనర్ ను వారి ఛాంబర్లో స్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమాన్నీ వెంటనే చేపట్టాలని గెరావ్ కూడా చేయడం జరిగింది.ఈ పోరాటాల తరువాత ఏడాది కిందటే 3 కోట్లతో స్మశాన వాటికను అభివృద్ధి చేస్తున్నామని, డీపీర్ ని తయారు చేశారు.1.98 %జతీ% తో స్మశానవాటిక నిర్మాణ వ్యహం అని శంకుస్థాపన శిలాఫలకంపై ఉండడం, డీపీర్ వేరుగా ఉండడం చూసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్, ఉప్పల్ డిప్యూటీ కమీషనర్ ఆంజనేయలు ని, పూర్వ ఈ ఈ నాగేందర్, ప్రస్తుత ఈ ఈ హరిలాల్ ను అధికారులను నిదీయడం జరిగింది.దానికి ఈ ఈ నాగేందర్ జిఎస్టి అని, సి ఈ ఎస్ ఎస్ అని చెప్పే ప్రయత్నం చేయగా దానిని ఖండిస్తూ 2 కోట్లకు గాను జీఎస్టీ 36 లక్షలు అవుతుందని మిగితా 64 లక్షల ఏమిచేస్తున్నారు, ఎక్కడికి బదలహించారు అని గట్టిగా నిలదీయగా అధికారుల వద్ద సమాధానం లేక నీళ్లు నమిలిన అధికారులు. ఈ విషయం పై జిహెచ్ఎంసి ప్రిన్సిపాల్ కమీషనర్ దాన కిషోర్ కి ఫిర్యాదు చేస్తాం అని అనగా ఈ విషయంపై జోనల్ కమీషనర్ హేమంత్ పటేల్ కలుగ చేసుకొని మిగిలిన నిధులను ఈ హిందు స్మశానవాటిక లోనే ఇతర ఇన్ఫ్రాస్టక్చర్ కి కేటాహిస్తామని, ఈ నిధులని ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు బదలాహించమని హామీ ఇవ్వడం జరిగింది.

## మానవత్వాన్ని చాటుకున్న కండక్టర్ అశ్వక్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 28)జహీరాబాద్ ఆర్టీసీ డిపో పల్లె వెలుగు బస్సు కండక్టర్ విధుల్లో భాగంగా సోమవారం రోజు సంగారెడ్డి సర్వీస్ బస్ నెంబర్ 3555 తో నిర్వహించుచున్న కండక్టర్ ఎం డి అశ్వక్ ఇ -802046 గారి బస్సులో ఒక ప్రయాణికురాలు తన ఆపిల్ లాప్టాప్ మరచిపోయారు సదాశివపేట లో గ్రౌండ్ బుకింగ్ చేయుచున్న సి రాజు ఇ -238657 గారు ఇచ్చిన సమాచారంతో వెంటనే ఎండి అశ్వకు గారు స్పందించి లాప్టాప్ వెతికి సదురు ప్రయాణికురాలికి డిపో మేనేజర్ జకీర్ హుస్సేన్ సి ఐ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఎండి ఆశ్వక్ శివకుమార్ ఎంసీ మరియు సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో అట్టి ప్రయాణికురాలికి ఆపిల్ లాప్టాప్ అందివ్వడం జరిగినది

## "రాచకొండ రన్నర్స్ "ఆరోగ్య రన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 28( తెలంగాణ పత్రిక )మంగళ వారం పీర్జాదిగూడ మున్సిపాలిటీ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి రాచకొండ రన్నర్స్ నిర్వహించబోయే మార్చి 2న జరిగే ఆరోగ్య రన్ వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది జక్కా వెంకట్ రెడ్డి మా ట్లాడుతూ నేటి యువతరం డ్రగ్స్ కి చెడ్డ అలవాట్లకు బానిసావు తున్నారు . యువతి ,యువకులు రోజు వాకింగ్ ,రన్నింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉండి మీరు ఏదైతే కలలుకుంటున్నారో చదువులో గాని ఉన్నత స్థాయి ఉద్యోగాలలో ఉండాలని లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేస్తారు ఈ రన్ లో పాల్గొని ఆరోగ్యంగా ఫిట్నెస్ గా రోజు రన్నింగ్ ,వాకింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉంటారని నేటి యువతకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాచకొండ రన్నర్స్ అధ్యక్షులు బండారు ప్రభాకర్ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ రాచకొండ రన్నర్స్ సభ్యులు సతీష్ ,డాక్టర్ ప్రశాంత్ ,రఫీ వెంకట్ నాయక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28( తెలంగాణ పత్రిక ) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం వద్ద ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భగా మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం కన్వీనర్ గంధం నాగేశ్వర్ రావు, చీఫ్ అడ్వైజరీ కందుల లక్ష్మి నారాయణ పటేల్, అధ్యక్షుడు తిపిరి రాజ బాబు నాయకులు గడ్డం శ్రీనివాస్, పంతులు నరహింహా మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి పరివర్తన్ - యువతేజం కబడ్డీ పోటీలు:డిఎస్పి కె.రాజశేఖర్ రాజు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 27:నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ - యువతేజం కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల స్థాయి, డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడును. ఫిబ్రవరి 2వ తేదీ నుండి 9 వరకు మండల స్థాయి కబడ్డీ పోటీలు గెలుపొందిన క్రీడాకారులకు మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో ఫిబ్రవరి 10 నుండి 16 వరకు నిర్వహించబడును.డివిజన్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి క్రీడ పోటీలో పాల్గొనవలసి ఉంటుంది. కావున ఆసక్తి గల అభ్యర్థులు సమీప మండల పోలీస్ స్టేషన్లో ఫిబ్రవరి 2 వ తారీఖు వరకు పేర్లు నమోదు చేసుకోవలెను.మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి 5000 రూ...., ద్వితీయ బహుమతి 25,000 రూ.... తృతీయ బహుమతి 15,00 రూ.... డివిజన్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి10000 రూ.. రెండవ బహుమతి 5000 రూ.. మూడవ బహుమతి 2500 రూ..బహుమతులు ఇవ్వబడును.ఆసక్తిగల యువత ఉత్సాహంగా క్రీడా పోటీలో పాల్గొని ప్రతిభ కనబరచాలని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు తెలిపారు.

## సీఎం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

# ఉప్పల్ నియోజకవర్గముకు భారీగా నిధులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ నియోజకవర్గంలో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,తాగునీటి సమస్యల పనులకు మోక్షం లభించనుంది. నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో ఉన్న సమస్యలను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చర్లపల్లి ,కాప్రా డివిజన్ల కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి స్వర్ణరాజ్,తో కలిసి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎండీ అశోక్ రెడ్డి ఐఏఎస్ తో సమావేశం అయ్యారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో పెండింగ్ పనులు, కొత్త డ్రైనేజీల నిర్మాణం వేగవంతం చేసేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలో కొత్త తాగునీటి పైప్ లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల అంచనాలు తయారు చేసి, వెంటనే పనులు ప్రారంభిస్తామని ఎండీ అశోక్ రెడ్డి హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో భారీగా నిధులు కేటాయించి, ఉప్పల్ నియోజకవర్గంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,తాగునీటి సమస్యలకు ముగింపు పడుతుందని పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సీఎంకు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ గోపాల్ రెడ్డి నగర్ ,రాజీవ్ ఎనక్లేవ్ , బ్యాంకు కాలనీ ,చలసాని హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగ శేషు ,పడమటి మల్ల రెడ్డి ,నాగరాజ్ ,కిషోర్ ,సందీప్ ,పూర్ణ యాదవ్ ,రాకేష్ యాదవ్ ,శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు

## ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన



వేములవాడ, జనవరి 28తెలంగాణ దినపత్రిక: వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ ప్రారంభించారు.సుమారు రెండు వందల మంది కంటి సమస్యలు ఉన్నవారు శిబిరానికి వచ్చి ఉచిత పరీక్షలను చేయించుకున్నారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, జోనల్ ఛైర్మెన్ మారం కుమార్, కటకం కిషన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, బుస్సా శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తాజా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బింగి మహేష్, నగుబోతు రవీందర్, కట్కూరి శ్రీనివాస్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, అల్లాడి రమేష్, మాజీ కౌన్సిలర్ నిమ్మచెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలి మహేష్, బిఆర్ఎస్ నాయకుడు రామతీర్థపు రాజు, బాశెట్టి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

## మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న.



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 28 నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు అగ్గు భోజన్న ప్రెసిడెంట్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలల కాలంలోనే 10 కోట్ల రూపాయలతో 58 అభివృద్ధి పనులు జరిగాయని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి పనులతో పాటు అమలు చేస్తుందన్నారు. సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ సంక్షేమ పథకాలను అందించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. పథకాలను అందించాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనతో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. నాలుగు పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ధీమాతో ఉన్నారన్నారు.మండల ప్రెసిడెంట్ పైసా ఎల్లయ్య, వీలీన కార్పొరేషన్ ప్రెసిడెంట్ కొరవ రాజేంద్రప్రసాద్, కుమార్ రెడ్డి మండల సెక్రెటరీ చిన్నాపూర్ నరసారెడ్డి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బాగా రెడ్డి, గోపనపల్లి అధ్యక్షుడు దొండులింగం, ముబారక్ నగర్ అధ్యక్షుడు చిరంజీవి పాల్గొన్నారు

# బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

## జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 28 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశమయ్యారు. ముఖ్యంగా ఇటీవల వరంగల్ మరియు బీదర్ ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి,అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏటీఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని,అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరపునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఇందులో భాగంగా కరపత్రాలను,పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీములకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి వారు జీవిత బీమాలు చేసుకునే విధంగా ప్రచారం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ సిహెచ్.నాగరాజు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ మరియు జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# బద్దెనపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 28 తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు అప్పన్న హస్తంగా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. నవీన్ కు రూ .29,000 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు ఇట్టి సీఎంఆర్ఎఫ్ చెక్కు రావడానికి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి,వేములవాడ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,తంగళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోనీ) లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, సోషల్ మీడియా అసెంబ్లీ అభినయ గౌడ్, కొక్కిరాల సూర్య రావు, గుగ్గిళ్ళ ఎల్లయ్య, ఎండి. హెూలీ ఉద్దీన్, కోదాది అంజయ్య, సర్గు కరుణాకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే కోవ.లక్ష్మీ



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జనవరి 28,తెలంగాణ పత్రిక :పేదవారికి వైద్య సౌకర్యం కొరకు అందించే ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మీ వారి నివాసంలో పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో భాగంగా రెబ్బెన గ్రామపంచాయతీలోని సింగల్ గూడ చెందిన కొట్రంగి తులసిబాయి సంబంధించిన 18000 వేల చెక్కులను ఎమ్మెల్యే కోవా లక్ష్మి బాధ్యురాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో. రెబ్బెన మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్యదేవి గారు, రెబ్బెన మండల బీఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ-మురళి గ , మాజీ ఉపసర్పంచ్ బొమ్మినేని శ్రీధర్ , పి ఎన్ రావు గారు ,తదిరులు పాల్గోన్నారు.

## కేతేపల్లి: వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం: డాక్టర్ డప్పు స్వామి



తెలంగాణ పత్రిక: పాన్ గల్ మండలం ప్రతినిధి: ఏబీసీడీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని డాక్టర్ డప్పుస్వామి అన్నారు. వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సమన్వయ కర్త ఉమ్మడి జిల్లా ఇన్చార్జి డాక్టర్ డప్పు స్వామి యాత్ర ద్వార ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నట్లు తెలిపారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించే వేయి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కళాకారులు కృష్ణయ్య, సోమనాథ్, రామకృష్ణ, ఉన్నారు. ఈ కార్యక్రమంలో రవి, వార్డు సభ్యుడు వెంకటేష్, క్రాంతి, రమేష్, శ్రీనివాసులు, వినోద్, నాగార్జున, సంజీవ, శివ, తేజ, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ బీసీ కాలనిలోని మురికి నీరు సమస్య పరిష్కరిస్తా:గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 28 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ బీసీ కాలనీలో గత 10 రోజుల నుండి మురికి కాలువ సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు గ్రామపంచాయతీ కార్యదర్శిని కోరగా నేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ మురికి కాలువ పరిశీలించారు ఈ సమస్యను త్వరలోనే తీరుస్తానని హామీ ఇచ్చారు డబుల్ బెడ్రూమ్ కాలనీవాసులు గ్రామపంచాయతీ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు

## నేరాలకు పట్టుబడిన వాహనాల వేలం



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో నేరాలకు పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో మంగళవారం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ దగ్గర నేరాలకు పాల్పడిన వాహనాలను వేలం వేశారు.ఈ కార్యక్రమం డిప్యూటీ కమిషనర్ (ప్రొహిబిషన్,ఎక్సైజ్) వరంగల్ డివిజన్,జి. అంజన్ రావు,ఆదేశాల ప్రకారం, జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి బి. కిరణ్ పర్యవేక్షణలో, ఆర్ ప్రవీణ్ (ఏపీ,ఈ ఎస్ జనగం, ఐ సి ఎస్ హెచ్ ఓ) ఆధ్వర్యంలో జరిగిందన్నారు.వేలంలో మొత్తం 57 వాహనాలు పాల్గొనగా, వాటికి ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 24,61, 550గా ఉంది. వీటిలో 53 వాహనాలు వేలంలో విక్రయించబ డ్డాయి. ఈ వాహనాలకు ధర రూ.16,73,050 కాగా, వేలం ద్వారా మొత్తం రూ. 22,47,020 ఆదాయం సమకూరింది.ఈ కార్యక్రమంలో ఎం. రవళి రెడ్డి (పి. ఈ ఎస్ ఐ),ఎన్.శంకర్ (పి. ఈ ఎస్ ఐ) సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని గణనీయంగా పెంచిందన్నారు.



## ఛలో నల్లగొండ రైతు మహా ధర్నాకు బయలుదేరిన నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు




తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 28: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశానుసారం మంగళవారం నల్లగొండలో జరరిగిన రైతు మహా ధర్నాకు హుజూర్నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రైతులు వాహనాలలో బయలు దేరి వెళ్ళారు.

## కీసర గుట్ట జాతర తేదీల ప్రకటన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ జనవరి 28( తెలంగాణ పత్రిక ):ప్రసిద్ధి చెందిన కీసర గుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం జాతర తేదీలను ఛైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఈఓ సుధాకర్ రెడ్డి ప్రకటించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 24న విఘ్నేశ్వర పూజ, 25న స్వామివారి కళ్యాణం, 26న మహా శివరాత్రి రోజున ప్రత్యేక అభిషేకాలు, పూజలు, 27న విమాన రథోత్సవం, 28న వసంతోత్సవం, పుష్పయాగం, మార్చి 1న పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు తెలుపుతూ కరపత్రాలు విడుదల చేశారు.

## జిల్లా న్యాయ సేవ సమితి సెక్రటరీ నీ కలిసిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఏ ప్రమీల జిల్లా న్యాయ సేవ సమితి సెక్రటరీ టి నాగరాణి ని మర్యాదపూర్వకంగా కలిసి శాఖ పరమైన అంశాల గురించి ఆమె సూచనలు సలహాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పనులలో వేగం పెంచాలి:జిల్లా కలెక్టర్



ఏటూరునాగారం(ములుగు) జనవరి28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతర సమీపిస్తున్నందున పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం తాడ్వాయి మండలం చింతల్ ఎక్స్ రోడ్, కన్నెపల్లి, మేడారంలలో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయ పరిధిలో అన్ని పనులు, చింతల్ ఎక్స్ రోడ్ వద్ద పార్కింగ్ స్థలాలు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలు, డ్రెస్ చేంజింగ్ రూమ్స్, శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ పరిధిలో విఐపి, వీవీఐపి పార్కింగ్ తదితర పనులలో వేగం పెంచి ఫిబ్రవరి 3వ తారీకు లోపు పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో బాలికలకు ఫేర్వెల్..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 28: మండల కేంద్రం ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 10వ,తరగతి,ఇంటర్ సీనియర్ విద్యార్థినులకు మంగళవారం ఘనంగా ఫేర్వెల్నిర్వహించారు. వీడ్కోలు బాలికలు తమ అనుభవాలను చెప్పుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.ఈ సందర్భంగా ఆలపించిన పాటలు నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణీ, తాసిల్దార్ ఆకుల రవి,ఎంఈఓ రూపారాణి, హెచ్ఎం వీరన్న, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీకాంత్, ప్రిన్సిపాల్ జయశ్రీ, ఉపాధ్యాయులు,పేరెంట్స్ పాల్గొన్నారు.

## చిలకనగర్ లో రెండు కోట్ల వ్యయంతో

# మహాప్రస్థానం శంకుస్థాపన,మేయర్ గద్వాల విజయలక్ష్మి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 28( నిజం చెబుతాం )ఉప్పల్ నియోజకవర్గంలోనే ఆదర్శంగా చిల్కానగర్ మహాప్రస్థానం ఏర్పాటు చేస్తాం,మేయర్ గద్వాల విజయలక్ష్మి ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్లో మేయర్ గద్వాల విజయలక్ష్మి సుడిగాలి పర్యటన చిల్కానగర్ డివిజన్ లో సుమారు 2 కోట్ల నిధులతో ఆదర్శనగర్ కాలనీ లోని గ్రేవ్ యార్డ్ లో మహాప్రస్థానం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ లాంఛనంగా శంకుస్థాపన చేశారు. అనంతరం చిల్కానగర్ డివిజన్ లో పలు పెండింగ్ సమస్యలపై కార్పొరేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది,బ్యాంక్ కాలనీలోని కోటి నలభై ( 1 కోటి.40 లక్షలు ) వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.చిల్కానగర్ చౌరస్తా వివేకానంద స్టాచ్యూ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు నాలుగు ఫీట్ల స్ట్రామ్ వాటర్ ట్రంక్ లైన్ ఏర్పాటు చేయాలని కుమ్మరి కుంట వాసులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మేయర్ విజయలక్ష్మి ని విజ్ఞప్తి చేయడం జరిగింది. మల్లికార్జున్ నగర్ కాలనీలో హెచ్ఎంటి నగర్ చెరువు నుండి వచ్చే ఓవర్ ఫ్లో స్ట్రామ్ వాటర్ కొరకు ప్రత్యేకమైన ఏర్పాటు చేయాలని మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. నార్త్ కళ్యాణ్ పూరి పార్కులో 30 లక్షలతో పార్కు అభివృద్ధి చేసినందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ నార్త్ కళ్యాణ్పురి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సాలువాతో సత్కరించి పార్కు లోపల ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని బయటకు తరలించాల్సిందిగా మేయర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. విశతత్ ఎంక్లేవ్ కాలనీ దగ్గర ఉన్న 6 ఫీట్ల కల్వర్టుని శంకుస్థాపన చేసి సుమారు సంవత్సరం గడిచిందని వెంటనే పెండింగ్లో ఉన్న కల్వర్టు వెడల్పు పనిని పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మేయర్ విజయలక్ష్మి ని కోరడం జరిగింది,కళ్యాణ్ ఇందిరా నగర్ కాలనీలో పోచమ్మ టెంపుల్ వద్ద ఉన్న బ్లైండ్ కరువుని వెంటనే రోడ్డు వెడల్పు చేసి ప్రజల సౌకర్యార్థం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కళ్యాణ్పురి ఇందిరానగర్ లోని కమ్యూనిటీ హాల్ ని మల్టీ యుటిలిటీ ఫంక్షన్ హాల్ కి నిధులు కేటాయించి కట్టించాల్సిందిగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ఇంద్రానగర్ కాలనీ సభ్యులతో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కోరడం జరిగింది. పైన వివరించిన అన్ని సమస్యలకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వెనువెంటనే సంబంధిత అధికారులకు నూతన పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని చెబుతూ పెండింగ్లో ఉన్న పనులను వెంటనే కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేసి



పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ , ఎస్సీ నిత్యానందం, బీసీ ఆంజనేయులు, ఏ ఎమ్ హెచ్ ఓ రంజిత్, హార్టికల్చర్ డిడి అన్నపూర్ణ, పోలీసు ఏసిపి చక్రపాణి, సి ఐ ఎలక్షన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి , పి ఓ రాధా రాణి , ఈఈ నాగేందర్, హరిలాల్, ఈ ఈ నాయక్, డి ఈ రవీందర్,డి ఈ వెన్నెల గౌడ్,ఏఈ వినీత్, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కాలనీ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సాబీర్ ఆలిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి..

### - సామాజిక కార్యకర్త ముసుగులో బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న సాబీర్ ఆలి- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్..

హుజురాబాద్ జనవరి 28 (తెలంగాణ పత్రిక):సామాజిక కార్యకర్త ముసుగులో అనేక బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న సాబీర్ ఆలీ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో గల ప్రెస్ క్లబ్ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ సాబీర్ అలీ బ్లాక్మెయిల్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నీరుగారిస్తున్నారని అన్నారు. దళితులకు రక్షణ కవచంగా ఉన్న చట్టాన్ని బ్లాక్ మెయిల్ చేసే వ్యక్తులు నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో క్లినికల్ ట్రయల్ పేరుతో కంపెనీవారిని బ్లాక్మెయిల్ చేసి లక్షల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. దళితులకు గిరిజనులకు రక్షణగా ఉన్న చట్టం ను బ్లాక్ మెయిలర్ సాబిర్ ఆలీ




లాంటి వ్యక్తులు బ్లాక్ మెయిల్ చేసి బాధితులకు అన్యాయం చేస్తున్నారని వీరిపై కూడా ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఉన్నత అధికారులను కోరారు. ఈ సమావేశంలో కెపిహెచ్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ నాయకులు కనకం చందు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలను వెలికి తీయడంలో ముద్ర పత్రిక ముందడుగు : ఆర్డీవో జివాకర్ రెడ్డి...



కోరుట్ల,తెలంగాణ పత్రిక, జనవరి 28.ముద్ర పత్రిక క్యాలెండర్ ను ఆర్డీవో జివాకర్ రెడ్డి సోమవారం రోజు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వాస్తవాలను వెలికితీయడంలో, ముద్ర పత్రిక తనదైన శైలిలో ముందుకు దుసుకెళ్తుందని అన్నారు. వార్తలను, ప్రభుత్వ పథకాలను, ప్రజలకు అర్థమయ్యేలా ఎప్పటికప్పుడు పత్రికా రూపంలో ముందుకు సమాచారాన్ని అందిస్తుందని, ప్రజా సమస్యలను ఎల్లప్పుడూ తమ పత్రికలలో రాస్తూ ప్రజా సమస్యలను పరిష్కారం చేసేలా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు ఒక వారధిలా పత్రికలు పనిచేస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ముద్ర పాత్రికేయులు గుడిసె కోటేశ్వర్, టీయుడబ్ల్యూజె (ఐజెయు) కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బట్టు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి చలిగంటి వినోద్, జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లె రాము, పాత్రికేయులు కొండ్లేపు అర్జున్, గుండేటి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ మిత్రులు అంధిచిన ఆర్థిక సహాయంను నేరెళ్ల బాధితులకు అందించిన నేరెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు





ధర్మపురి తెలంగాణ పత్రిక :28:%ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామ గల్ఫ్ మిత్రులు అంధిచిన ఆర్థిక సహాయం ను నేరెళ్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసారపు బాలగౌడ్ గారి ఆధ్వర్యంలో నేరెళ్లలో గత కొంత కాలంగా కిడ్నీ సమస్య తో బాధపడుతూన్నాడు బద్ది గంగాధరి అని విషయం తెలుసుకున్న గల్ఫ్ మిత్రులు 5500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు అలాగే ఇటీవల కాలంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో నూకల రవి సత్తవ్వ గారి ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారికి కూడా5500 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది సహాయం చేసిన గల్ఫ్ మిత్రులు దావనపల్లి గంగన్ననేరెళ్ల సునీల్ హైదరాబాద్ ఓజా శేకర్ తిరుపతి నంచర్ల ఆకుల సురేందర్ కామారెడ్డి సుశీల్ హైదరాబాద్ వెంకటరమణ నిర్మల్ శంకర్ బుగ్గారం ప్రదీప్ ఇప్రాజ పల్లె వీరు పంపిన ఆర్థిక సహాయంను నేరెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోవింద పల్లె అధ్యక్షులు పురం శెట్టి మల్లేశం మార్కెట్ డైరెక్టర్ మెరుగు పరుశురాం నేరెళ్ల సాంబశివ ఆలయ చైర్మన్ కాసారాపు రాజ గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేర్ల రాజేశం కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షులు జంజూర అశోక్ నాయకులు మాడిశెట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు

## యదుల్లా హుస్సేన్ జాతర కుస్తీ పోటీలో పాల్గొని గెలుపొందిన విజేతకు నగదు బహుమతి అందజేత



తెలంగాణ పత్రిక జనవరి 28 రాయికోడ్ మండల పరిధిలోని కర్చల్ గ్రామంలో యదుల్లా హుస్సేన్ జాతర సందర్భంగా కుస్తీ పోటీలో పాల్గొని గెలుపొందిన విజేతకు మండల కాంగ్రెస్ యువజన నాయకులు బాబా గౌడ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ నర్సిములు మరియు రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ గారు 2200 రూపాయలు బహుమతి గా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహంకాళి మాజీ యూత్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రఫీక్ రాజు మాజీ ఎంపీటీసీ సర్పంచులు మాణిక్యం శంకరయ్య మొగులయ్య అడివయ్యా మండల సీనియర్ గాజుల బాబు యువ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 28: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణం బలోపేతం చేయడంలో భాగంగాచింతలపాలెం మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో నిర్వహించడం జరిగింది ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక.. చింతలపాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కనితి ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన విజయవంతం చేయాలి అని అన్నారు, ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చింత్రియాల రామారావు మాదిగ మండల నాయకులు కందుకూరి నరసింహారావు మాదిగ హాజరైనారు అడ్లూరు నూతన గ్రామ శాఖ అధ్యక్షులు గా ఇంజమూరి వీరయ్య మాదిగ, ఉపాధ్యక్షులు, కందుకూరి



గోపి మాదిగ ప్రధాన కార్యదర్శి ఇంజమూరి తిరుపతిరావు మాదిగ, అధికార ప్రతినిధి కొమ్ము రాము మాదిగ ప్రచార కార్యదర్శి కందుకూరి పుల్లయ్య మాదిగ సహాయ కార్యదర్శి కందుకూరి శ్రీకాంత్ మాదిగ గౌరవ సలహాదారుడు కొమ్ము వెంకటేశ్వర్లు ను ఎన్నుకోవడం జరిగింది.

## భవనం పరిశీలన చేసిన అధికారులు నాయకులు



దుబ్బాక ప్రతినిధి, జనవరి28(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం కొరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వెనకాల ఉన్న భవనాన్ని మంగళవారం అధికారులు, నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లా డుతూ మండల పరిషత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని తహసిల్దార్, పోలీస్ స్టేషన్ కార్యాలయాలు ప్రజలకు రవాణా పరంగా దగ్గరగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక, మిరుదొడ్డి ఎంపీడీవోలు భాస్కర్ శర్మ, గణేష్, మాజీ సర్పంచ్ బుచ్చయ్య, భూంపల్లి మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాలగౌడ్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, కూతురి కుమార్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, జంగం నాగరాజ్, దేవుని భూమయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## తెలంగాణకు వన్నె తెచ్చిన జగిత్యాల చిన్నోడు

### - సౌత్రాన్ ఇండియా సైన్స్ వేర్ 2025 పోటీలో దేశ రెండవ స్థానాన్ని సంపాదించిన మాణిదీప్-రాష్ట్ర స్థాయి మొదటి అవార్డు అందుకున్న జగిత్యాల జిల్లాకు చెందిన మాణిదీప్-జగిత్యాల శాసనసభ్యులు డా, సంజయ్ కుమార్ అభినందనలు- ప్రశంశాల వర్షం కురిపించిన మోంట్ క్రైమర్ స్కూల్ యాజమాన్యం



జగిత్యాల జిల్లా :28ు01ు2025తెలంగాణ దినపత్రిక ప్రతినిధి :పుదుచ్చేరిలో జనవరి 21 నుండి 25వరకు జరిగిన సౌత్రన్ ఇయర్ సైన్స్ వేరే లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, 2025 కర్నాటక రాష్ట్రాల నుండి 196 కేరళ, తమిళనాడు విద్యార్తులు పాల్గొనగా జగిత్యాల జిల్లా మౌంట్ కార్మెల్ హైస్కుల్ ధరూర్కు చెందిన విద్యార్థి ఈ ఎచ్ డబ్ల్యూ %డ% బాడర్ ప్రొడక్షన్ " అనం ఆంశనికిగాను, నేషనల్ లెవల్ లో రిఫ్రైజ్ తెలంగాణా స్టేట్ ఫాస్ట్ (ఫ్రైజ్ సాదించినందుకుగాను పాఠశాల ప్రిన్సిపల్ నిస్చర్ తోటిప్పి ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో
# బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి తెలంగాణ పత్రిక : జనవరి 28: తుంగతుర్తి మండల కేంద్రంలోని సెంటర్లో మంగళవారం రోజున యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఇందిరా గాంధీ, గద్దర్ పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వాఖ్యలకు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే ఖబర్దార్ అని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో నోటికి ఎదివస్తే అది మాట్లాడితే సహించేది లేదన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటి పిలుపుతో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరు, ఫోటోతో ఇందిరమ్మ సంక్షే పథకాలను పేద ప్రజలకు అందిస్తుంటే బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారని చెప్పారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల ఆయన మాట్లాడిన తీరు సరైంది కాదని ఇలాంటి వాఖ్యలు పునరావృతమైతే బయట తిరగనివ్వమని ఖబర్దార్ అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో సంక్షేమ పథకాలు పెడితే తప్పేమువందని ప్రశ్నించారు. బండి సంజయ్ చేసిన వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ ను బయట తిరగనివ్వరన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోరికొప్పుల నరేష్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కొండరాజు,





టిపిసిసి సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు రామడుగు నవీన్ చారి, భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, గుండ గాని మహేందర్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, షేక్. వలి, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొండగడుపుల నవీన్, మండల ఉపాధ్యక్షులు నారాయణదాసు వెంకన్న, షేక్. అక్బర్ బాషా, దుశెట్టి శ్రీకాంత్, ఎస్కే పాషా, వేణు వర్మ, నాయకులు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలు ఉండవు

## - మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్
## - సంబరాలు జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 28 ) తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలులో భాగంగా కమలాపూర్ మండల కేంద్రం లోని దేశరాజు పల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అన్నారు. కమలాపూర్ మండల పరిధిలోని దశరాజపల్లి గ్రామం లో ఆరు గ్యారంటీల లబ్ధిదారులందరికీ రైతు భరోస, ఇందిరమ్మ ఆత్మీయ భరోస డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ అయిన సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సందర్భంగా తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను, అలాగే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి కి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ఒడితల ప్రణవ్ బాబు కి గ్రామస్తులందరూ ఋణపడి ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచిగా ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ



మెజార్టీతో గెలిపించాలని ఝాన్సీ రాణి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కమలాపూర్ మార్కెట్ కమిటీ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ ఉపసర్పంచి మిట్టపల్లి సుభాష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సముద్రాల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల ఇస్తారి, సముద్రాల ప్రభాకర్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సముద్రాల రమేష్ సముద్రాల శ్రీనివాస్ అంబాల సమ్మయ్య సురావ సదయ్య మాజీ వార్డ్ మెంబర్స్ సత్యం వెంకటేష్ భార్గవ్ ఇసంపల్లి శంకర్ ఎల్లబోయిన శ్రీనివాస్ నాగుర్ల రామయ్య కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జనవరి 28,తెలంగాణ పత్రిక : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మాజీ జెడ్పిటిసి ,ఎంపీపీలు అరిగేలా నాగేశ్వరరావు, మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎంపీపీ కప్ క్రీడా పోటీలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పిల్లలు



క్రీడల్లో రాణించి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఆటలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంధం శ్రీనివాస్, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి ఉదయ బాబు, ఎంఈఓ సుభాష్, గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి, నాయకులు ప్రహ్లాద, శ్రీనివాస్, ప్రసాద్ గౌడ్, ముషీర్, బలరాం ,మల్లేష్, పెంటయ్య, నిసార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సుభాష్, హేమంత్ , సదాశివ్, ఉషన్న, తుకారం వివిధ పాఠశాలల విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి
# నిరుపేదలను ఆదుకోవాలని డిమాండ్

## - ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందజేసిన యూత్ సభ్యులు
## - సోలార్ ప్రాజెక్టును ఖండిస్తున్న యువకులు, గ్రామ పెద్దలు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( జనవరి 28) హనుమకొండ జిల్లాకమలాపుర్ మండల పరధిలోని గూడూరు గ్రామపంచాయతీ 143 సర్వేనెంబర్ లో గల భూమిలో సోలార్ ప్రాజెక్ట్ పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో గూడూరు గ్రామ పెద్దలు, యూత్ గ్రామ ప్రజలు దాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే గ్రామానికి సంబంధించిన భూమిలో పలు విద్యాసంస్థలు నిర్మించారని వాటి వలన ఎటువంటి ప్రయోజనం పొందకపోగా భూమిని కోల్పోయి తీవ్ర నష్టం కలిగిందని. ఇళ్ల స్థలాలు లేకుండా ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రజలను ఆదుకోవాలని ఈ స్థలంలో ఇప్పటికే ఐకెపి సెంటర్ ఉందని గూడూరు క్లస్టర్ కింద ఉన్న చుట్టుపక్కల గ్రామాల రైతులకు వడ్లు ఆరబోసుకోవడానికి స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. గూడూరు లోని యువకులు గ్రౌండ్ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసు ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తున్న యువకులకు గ్రౌండ్ లేక వ్యాయామాలకు వామపులకు ఇబ్బందిగా ఉందని దానికోసం మినీ గ్రౌండ్ కావాలని కోరుకుంటూ ఈ స్థలంలో ఎటువంటి సోలార్ ప్రాజెక్టును నిర్మించకూడదని గ్రామ కార్యదర్శికి మండల తహసిల్దార్ కి పంచాయతీరాజ్ ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే భూములు కోల్పోయి తీరని నష్టాన్ని ప్రభుత్వం కలిగించిందని ఇందులో మాజీ ఉపసర్పంచ్ పాక కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పాక లక్ష్మీ రవీందర్, టిఆర్ఎస్ గ్రామ ప్రెసిడెంట్ సంగని సాంబయ్య , మాజీ వార్డ్ మెంబర్ నరిగే రాజకుమార్, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి





బాబు,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి శెట్టి శేఖర్, వంగ అశోక్, గ్రామ యూత్ సభ్యులు కుమ్మరి ప్రకాష్,పునం, శివ, అఖిల్, రామకృష్ణ,శివ, శ్రీకాంతు,శివ తదితరులు పాల్గొని ఇకపై ఇటువంటివి సహించేది లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చంద్రుగొండలో బిఆర్ఎస్ మండల స్థాయి సమావేశం
# బిఆర్ఎస్ క్యాడర్ పై దాడులు చేస్తే సహించం

### గ్యారంటీలు అమలయ్యే వరకు కాంగ్రెస్ ను వదిలిపెట్టం -అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు





చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక జనవరి 28:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో బిఆర్ఎస్ మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపరిచే వరకు కాంగ్రెస్ పార్టీని విడిచి పెట్టేది లేదని, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ విధానాలను, వైఫల్యాలను ఎండగడతామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్పష్టం చేశారు. చంద్రుగుండ మండలం దామరచర్ల గ్రామంలో అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మేచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అమలు కానీ హామీలను ప్రజలకు ఇచ్చి గ్రామ సభలో ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తే వారిపై భౌతిక దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలను గందరగోళానికి గురిచేసి లబ్ధి పొందిన కాంగ్రెస్ పార్టీ, అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని ఈడి సంస్థ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో చేసిన దాడుల్లో పట్టుబడ్డ డబ్బును మిషన్లతో లెక్కించాలని ఆ డబ్బులు ఎక్కడికి పోయాయో కేంద్రం కానీ, ఈడి ఎందుకు ప్రజలను చెప్పడం లేదని ప్రజల పక్షాన ప్రశ్నించారు. కాంగ్రెస్ – బిజెపి రెండు కలిసి నాటకాలు ఆడుతున్నాయి అని అన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మేచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ గూండాల దాడిలో గాయపడ్డ బిఆర్ఎస్ లీడర్ మేడా మోహనరావు కు పార్టీ అండగా ఉంటుందన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేసీఆర్ పరిపాలనను మెచ్చుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డికి విలువ లేదన్నారు. రైతుబంధు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పదిహేను వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు పన్నెండు వేలు ఇస్తామనడం ప్రజలను, రైతులను మోసం చేయడమేనని కళ్యాణ లక్ష్మి పథకం డబ్బులు, తులం బంగారం ఇచ్చేవరకు కాంగ్రెస్ పార్టీ ని విడిచిపెట్టమన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు వగ్గేల పూజ, జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ధార వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, కొణకండ్ల వెంకటరెడ్డి, నల్లమోతు వెంకటనారాయణ, నరకుళ్ల సత్యనారాయణ, మేడా మోహన్ రావు మరియు చంద్రుగొండ మండల బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సొంతిల్లు లేని జిల్లా
# కాంగ్రెస్ పార్టీ కార్యాలయ అటెండర్

### - ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని వేడుకలు.-
## 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న షేక్ ఖాజా మియా

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 28:అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్లు తయారైంది కాంగ్రెస్ కమిటీ కార్యాలయం అటెండర్ పరిస్థితి. తన జీవితాన్ని పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికే పరిమితం చేసిన అతనికి మాత్రం పార్టీ తరపున న్యాయం జరగలేదు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో అటెండర్ గా ఇందిరమ్మ జమానా నుంచి పనిచేస్తున్నా ఇందిరమ్మ ఇల్లు ఇయ్యలేదు. జిల్లాకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పనిచేసే షేక్ ఖాజా మియా దీనావస్థ.నిరుపేదలకు సొంతింటి కల తీరుస్తామంటూ ఇందిరమ్మ రాజ్యం అంటూ ప్రతి ఎన్నికలకు ముందు ప్రజలకు వాగ్ధానాలుచేసే కాంగ్రెస్ పార్టీ తన సొంత కార్యాలయంలో గత 50 ఏళ్లుగా పనిచేస్తున్ననిరుపేద షేక్ ఖాజా మియా తనకూ ఇంతవరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశం సందర్భంగా పలువురు విలేకరుల ఎదుట పార్టీ కార్యాలయంలో పనిచేసే ఖాజా మియా తనకు సొంత ఇళ్లు లేదని తన గోడు వెల్లబోసుకున్నాడు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దాదాపు 50 ఏళ్ల నుంచి పనిచేస్తున్న షేక్ ఖాజా మియా తాను ఇందిరమ్మ ప్రధాన మంత్రిగా ఉన్నప్పటినుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పనిచేస్తున్నానని , తనకు ఇద్దరు కూతుర్లు, ముగ్గురు కుమారులు ఉన్నారని, సొంత ఇళ్లు లేక నిజామాబాద్ పట్టణంలో అద్దెకు ఉంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. కోటగిరికి చెందిన మాధవ్ దేశ్ పాండే 1975 నుండి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా కొనసాగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పనికి చేరానన్నారు. అప్పటి ఆర్థిక శాఖ



మంత్రి దివంగత అర్గుల్ రాజారాం సైతం తన పనితనాన్ని మెచ్చుకున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో వంద రూపాయలకు జీతం చేశానని,ప్రస్తుతం తనకు పార్టీ కార్యాలయం నుంచి నెలకు కేవలం రూ. 5వేలు ఇస్తున్నారని , ఐదుగురు పిల్లలతో కుటుంబ పోషణ భారంగామారిందని ఆవేదన వ్యక్తం చేశారు.. తనకు ఇందిరమ్మ ఇల్లు కావాలని గతంలో అనేక మార్లు పార్టీ నాయకులకు వేడుకున్నా ఇంతవరకు ఫలితం దక్కలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు 50 ఏళ్ల కిందట తమ ఎన్నికల ప్రచారంలో ఇందిరమ్మ బొమ్మతో పాటె ఆవు దూడ బొమ్మలతో ఎన్నికల ప్రచారంలో పాల్గోన్నారని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో కి వచ్చిందని తనకు ఇల్లు వస్తుందని ఎంతగానో ఆశతో ఎదురుచూస్తున్నాడు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ పెద్దలు పార్టీ కార్యాలయం లో ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఖాజాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలన్నారు.

## రాజ్యాంగానికి
# సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారు

### - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 28, తెలంగాణ పత్రిక : రాజ్యాంగాన్ని కాపాడాల్సింది పోయి రాజ్యాంగానికి తోట్లు పొడుస్తున్నారని టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.రాష్ట్రానికి రావాల్సిన నిధులు పక్క రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయని, రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల నిర్వీయం అవుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై క్రిమినల్ కేసు పెట్టాలని నార్సింగి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. ఫార్ములా ఈ కార్ రేసు లో అసలు నిజాలు పక్క దారి పడుతున్నాయని అన్నారు. కేటీఆర్ పై లేని పోని కేసులు పెడుతున్నారని ఫార్ములా ఈ కార్ రేసు లో ఏసిబి, ఈడీ విచారణ చేసి ఏం తేల్చలేదని ఫార్ములా ఈ కార్ రేసు లో ఏలాంటి అవినీతి జరగలేదన్నారు.రేవంత్ రెడ్డి అనురాగం తన బందువులపై చూపిస్తున్నాడని అమెరికా వెళ్లిన రేవంత్ రెడ్డి తన



బందువులకు టెండర్లు ఇప్పించుకుంటున్నాడని మండిపడ్డారు.కైట్ ఫెస్టివల్, పెట్టీ ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేశారని అన్నారు కేటీఆర్, పై కాదు రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలన్నారు. సెక్షన్ 316 ప్రకారం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలన్నారు.రేవంత్ రెడ్డి పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి విచారణ చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## నల్ల బెల్లం పట్టుకున్న నెల్లికుదురు పోలీస్..
## విలువ రూ.1 లక్ష 60 వేలు, వాహనం సీజ్..: ఎస్సై రమేష్ బాబు.



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 28: గుడుంబాకుపయోగించే నిషేధిత నల్లబెల్లాన్ని పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్ఐ చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లికుదురు క్రాస్ రోడ్(పాత రామకృష్ణ స్కూల్) వద్ద డి-మాక్స్ ట్రాలీ పై అనుమానం వచ్చి వెంబడిస్తున్న క్రమంలో వాహనం నిలిపివేసి గుర్తుతెలియని వ్యక్తులు పరారయ్యారు. వాహనంలో 30 బస్తాల నల్ల బెల్లం,రెండు బస్తాల పటిక ను గుర్తించి వాహనంతో సహా బెల్లాన్ని పట్టికను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. నిషేధిత బెల్లం,పటిక విలువలు సుమారు రూ. 1,60,000 ఉంటుందని వెల్లడించారు. సంబంధిత వ్యక్తులపై సంబంధిత వ్యక్తులను పట్టుకుంటామని చెప్పారు.

## ఏజెన్సీ వైద్య సేవలు

# మెరుగు పర్చాలని కలెక్టర్‌కి వినతి...

**- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి**

**- కుటుంబ బరావు మరణానికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి..**



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి. 28:బర్లగూడెం గ్రామానికి చెందిన తాటి కుటుంబ రావు ఆక్సిడెంట్ కి గురై సరైన సమయం లో వైద్యం అందక మరణించాడు అని ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు . మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ని కలిసి ఏజెన్సీ వైద్యం పైన వినతిపత్రం ఇచ్చారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వ వైద్య శాలలు ఒక చోట నుండి మరొక చోటికి రోగులను, క్షత గాత్రులను తరలించే రవాణా కేంద్రాలుగా మారినాయని తెలిపారు. ఒక మారుమూల గ్రామం నుండి పాము కాటుకు గురి అయి మండలం లోని ప్రభుత్వ వైద్య శాలకు వెళ్తే వైద్యులు నలభై కిలోమీటర్ల దూరం లో ఉన్న ఏటూరునాగారం ప్రభుత్వ వైద్య శాలకు రిఫర్ చేస్తారు . అక్కడ వైద్యులు చూసి డెబ్బై కిలోమీటర్ల దూరం లో ఉన్న ములుగు ఆసుపత్రి కి పంపిస్తారు. అక్కడ వైద్యులు హన్మకొండ ఎం జి ఎం కి తరలిస్తారు అని వివరించారు . ఈలోపు ఆక్సిడెంట్ కి గురైన క్షత గాత్రుడు, పాము కాటుకు గురైన వాడు, ఇతర రోగులు మార్గ మధ్యలోనే మరణిస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు . పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యుల పైన చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ ని కోరినారు . కనీసం గ్రామీణ ఆర్ ఎం పి వైద్యులు చేసే ప్రథమ చికిత్స కూడా అందివ్వడం లేదని అన్నారు . వెంకటాపురం వాజేడు మండలాల్లో ఉన్న ప్రజలకు అత్యవసర ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందక వేల ప్రాణాలు ప్రయాణ మార్గంలోనే గాల్లో కలుస్తున్నాయి అన్నారు . వైద్యుల నిర్లక్ష్యం పేద మధ్యతరగతి ప్రజలకు శాపంగా మారిందని కలెక్టర్ కి తెలిజేశారు. అనంతరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ పట్టణాలోన్నే నాణ్యమైన వైద్యం దొరుకుతుందా..,? పట్టణాల్లోనే వైద్య విద్య చదివిన వైద్యులు ఉంటారా.? గ్రామీణ మండలాల్లో పని చేసే వైద్యులు వైద్య విద్యను అభ్యసించిన వారు కాదా నిలదీశారు. ప్రజా పాలనలో ప్రభుత్వ వైద్యం అందక ఏజెన్సీ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కరోనా సమయం లో క్లినికల్ పరీక్షలు జరగని కోవి షీల్డ్, కోవాగ్జిన్ లాంటి వాక్సిన్స్ ఇవ్వడం తో పెద్ద చిన్న అనే తేడా లేకుండా గుండె పోటు మరణాలు ఎక్కువ అవుతున్నాయి. గుండె పోటుకు గురైన వారిని వందల కిలోమీటర్లు దూరం లో ఉన్న వైద్య శాలకు తీసుకెళ్లే లోపే చనిపోతున్నారని అన్నారు. మారుమూల మండలాల్లో పని చేస్తున్న వైద్యులు వైద్య వృత్తిని అభ్యసించలేదా.. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు అని అన్నారు .గ్రామీణ ప్రాంతాల్లోనే 70 శాతం ప్రజలు ఉన్నప్పుడు అధిక శాతం ఉన్న గ్రామీణ ప్రాంతం లో వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించడం లో ప్రభుత్వం విఫలం అవుతోంది అని విమర్శించారు . ప్రజలు ఓటేసి ప్రభుత్వాలను ఏర్పాటు చేసేది ఆరోగ్య సేవలు అందక చనిపోవడానికేనా అని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్యం అందక మరణించే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందక సంభవిస్తున్న మరణాలకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి అని నర్సింహా మూర్తి డిమాండ్ చేశారు . మారుమూల మండలాలకు వైద్యులు ఎవరూ రావడానికి ఇష్టపడడం లేదని కలెక్టర్ దివాకర టి ఎస్ తెలిపారని అన్నారు. త్వరలోనే వైద్యులను నియమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేసారు. వాజేడు మండలం చెరుకూరు గ్రామం లో వలస గిరిజనేతరుడు చేస్తున్న అక్రమ నిర్మాణాన్ని తొలిగించాలని కూడా కలెక్టర్ ని కోరడం జరిగిందన్నారు. ఎల్ టి ఆర్ పెసా చట్టాల అమలు జరిగేలా చూస్తా అని కలెక్టర్ తెలిపారని అన్నారు. రామచంద్ర పురం ఆదివాసి రైతులు గిరిజనేతరుల పట్టా ల్యాండ్స్ పై ఇసుక క్వారీ అనుమతులు పొందాలని చూస్తున్నారని ఈసి అనుమతులు ఇవ్వొద్దని కలెక్టర్ ని కోరినమాని అన్నారు. చెరుకూరు, రామ చంద్ర పురం గ్రామాల ఆదివాసీలు కార్యక్రమం లో పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా

**- నీళ్లు విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన దుబ్బాక ఎమ్మెల్యే.**



దుబ్బాక ప్రతినిధి, జనవరి28(తెలంగాణ పత్రిక):కూడవెల్లి వాగుతో పాటు చిన్న శంకరంపేట, రామాయంపేట కాలువలకు వెంటనే నీళ్లు విడుదల చేయాలని మంగళవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కూడవెల్లి వాగుతో పాటు చిన్న శంకరంపేట, రామాయంపేట కాలువలకు వెంటనే నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగుతో పాటు చిన్న శంకరంపేట, రామాయంపేట కాలువలకు నీళ్లు విడుదల చేయాలని ప్రభుత్వంకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కూడవెల్లి జాతర జరగనున్న దృష్ట్యా నీటిని విడుదల చేయాలని, అలాగే రామాయంపేట, చిన్న శంకరంపేట కాలువలకు నీటిని విడుదల చేయాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి దుబ్బాక ప్రజల పక్షాన విన్నవించా నన్నారు. మల్లన్న సాగర్ లో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ నీటిని విడుదల చేయడంలేదు. మంత్రి సానుకూలంగా స్పందించి బుధవారం లోగా నీటి విడుదల చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

## లయన్ కోనేరు పూర్ణచంద్రావు ను ఘనంగా సన్మానించిన ఎన్ కె నగర్,విద్యానగర్ కాలనీ ప్రముఖులు

కొత్తగూడెం ఆర్ సి జనవరి 28 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని. ఇటీవల జరిగిన కొత్త గూడెం క్లబ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా క్లబ్ సెక్రెటరీ ఎన్నికైన మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు. తనయుడు లయన్ కోనేరు పూర్ణచంద్రావు కి ఎన్ కె నగర్,విద్యానగర్ కాలనీ ప్రముఖుల సమక్షంలో కందిమల్ల ప్రసాద్ ఇంటి వద్ద ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందిమల్ల తిరుపతిరావు ,విద్యానగర్ కాలనీ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ కొల్లి నాగేశ్వరరావు ,ఎన్.కె నగర్ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ సిహెచ్ కృష్ణయ్య ,వాసి రెడ్డి శేషగిరిరావు ,దస్తగిరి ,కోనేరు నాగేశ్వరరావు ,బొంతు కృష్ణమూర్తి ,బాల ప్రసాద్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు,22వ వార్డ్



కౌన్సిలర్ ఎస్కే మసూద్,సైమన్,అన్వర్,శకరు,కాలనీ ప్రజలు,కోనేరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల

# తుంగతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో



తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 28:తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా వచ్చి సెంటర్లో గౌరవనీయులు మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చిన సందర్భంగా లక్ష డబ్బుల వేయి గొంతుకుల తుంగతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వెయి గొంతుకల మహాసభను విజయవంతం చేయాలని లక్ష డప్పుల జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్, సూర్యాపేట జిల్లా ట్రాన్స్ జెండర్ అధ్యక్షురాలు చిప్పలపల్లి నిహారిక నియోజకవర్గ అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్,తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు గుడిపాటి కోటేష్, ప్రధాన కార్యదర్శి బొంకూరి మధుసూదన్, కోశాధికారి పోలేపాక రవి, ఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకులు మల్లెపాక సాయిబాబా, ఎంఈఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కొండగడుపుల శ్రీను, పాల్గొన్నారు.




## లేబర్ అడ్డపై లేబర్ కార్మికుల సమస్యను పరిష్కరించాలి

**ఐదు రూపాయల భోజనం వసతి కల్పించాలి మౌలిక సదుపాయాలు**

**భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్రగిరి**



తెలంగాణ పత్రిక /శంషాబాద్‌లోని లేబర్ అడ్డను భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నర్రగిరి రాజు నరేష్ సందర్శించి, అక్కడి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరోజువారి కూలీల పరిస్థితి: లేబర్ అడ్డపై వందలాది మంది రోజువారి కూలీలు పని లేక బస్సుల్లో నిరీక్షిస్తున్నారని గుర్తుచేశారు. ఐదు రూపాయల భోజన ఏర్పాటు డిమాండ్: ప్రభుత్వ తరఫున ఐదు రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని నరేష్ డిమాండ్ చేశారు. ఇది కార్మికుల ఆకలి సమస్యను కొంతమేర తగ్గిస్తుందని అభిప్రాయపడ్డారు. పోరాటానికి పిలుపు: ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, ధర్నాలు, రాస్తారోకోలు వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నర్రగిరి మాట్లాడుతూ, ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని, వారి కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా, కార్యకర్తలను ఉద్దేశించి, కార్మికుల సమస్యలపై ఒకతాటిపై ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు.

## కార్పొరేటర్ గా 5 సంవత్సరాలు

# పూర్తి చేసుకున్న సూర్ణగంటి అర్జున్‌ను

**మర్యాదపూర్వక కలిసి వారిని సన్మానించిన కర్ణకోట నరేష్, అమడపురం రాజు గౌడ్**





తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్,ఐదు సంవత్సరాల విజయవంతమైన ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహించిన అభినందన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో బొట్టు వెంకటేష్ గౌడ్, కర్ణకోట నరేష్, అమడపురం రాజు గౌడ్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, నరిమల్ల శ్రీనివాస్, కే. శ్రీహర్ష, తిరుపతయ్య, మూర్తి, పవన్ కుమార్, శివ, కిట్టు తదితరులు పాల్గొన్నారు. సూర్ణగంటి అర్జున్ ని శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేశారు. కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల్లో 28వ డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారి సహకారం అభివృద్ధి కార్యక్రమాలకు కీలకమని పేర్కొన్నారు. 2020 ఎన్నికల్లో తనను గెలిపించిన ప్రతి కాలనీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మేయర్ పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు సఫలమయ్యాయని అన్నారు. కర్ణకోట నరేష్, అమడపురం రాజుగౌడ్ వీరు మాట్లాడుతూ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ సహకారంతో శ్రీ మారుతి నగర్, వసంత్ విహార్ ఫేజ్–1 2 , శ్రీ నిలయం, శ్రీకృష్ణ, శ్రీ మాతృశ్రీ నగర్, జనప్రియ, లిబ్రా, శ్రీ రత్న, చంద్ర విహార్, శ్రీ సప్తగిరి, నైన్ హిల్స్, ఆర్ ఆర్ ఆర్, ఆర్ఎంఆర్ కాలనీలలో అండర్ డ్రైనేజ్, మంచినీళ్ల, సిసి రోడ్స్ కొంత భాగం డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. అర్జున్ కృషి ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని,ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా రాజకీయపరంగా, వ్యక్తిగతంగా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం 28వ డివిజన్ ప్రజల ఐకమత్యానికి మరియు అభివృద్ధి పట్ల అందరి మద్దతుకు నిదర్శనంగా నిలిచింది. సూర్ణగంటి అర్జున్ గారి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.

## బీఆర్ఎస్ పార్టీలో యువ నాయకుల పాత్ర కీలకం

## కేశంపేట మండలం మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి గ్రామ బిఆర్ఎస్ యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు, కేశంపేట మండల మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారి పేరు మీద ఆడియో సాంగ్ ను విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీలో యువ నాయకుల పాత్ర కీలకమని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కణం ప్రేమ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి అందించే సేవలు గొప్పవని అన్నారు. యువశక్తితో పార్టీ నిండి ఉందని, రాబోయే భవిష్యత్తు తరాలకు యువశక్తి సారథ్యము వహిస్తుంది. రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్ మాజీ



జెడ్పిటిసి నర్సింగ్ రావు మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి అంజిరెడ్డి నాయకులు జగన్మోహన్ రెడ్డి జమాల్ ఖాన్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహా జననేత మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 28:ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల నిర్విరామంగా పోరాటం చేస్తూ,సామాజిక ఉద్యమంలో భాగంగా అనేక పోరాటాలు చేసి, భారత ప్రభుత్వం చే పద్మశ్రీ అవార్డు ను అందుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఎంజెఎఫ్ , ఎం ఈ ఎఫ్, ఎంఎస్పి సంఘాలతో పాటు, పాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మఠంపల్లి ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వం చే పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత 30వ సంవత్సర కాలంలో ఎన్నో ఒడు దురుకులు ఎదుర్కొంటూ గౌరవ సుప్రీంకోర్టు చే వచ్చిన ఎస్సీ వర్గీకరణను భారతదేశంలోని రాష్ట్రాలు అమలు చేయాలని , సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల తెలంగాణ ప్రభుత్వం వెంటనే జీవోను ఎస్సీ వర్గీకరణ జీవోను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వర్గీకరణ అమలు కోసం ఒత్తిడి చేసేందుకు ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు– వెయ్యి గొంతులు అనే నినాదంతో మాదిగల సత్తా చూపించేందుకు సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. సాగర్ మణిహారం కు దీటుగా మాదిగ డప్పుల దండోరా ను నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం నికి కనువిప్పు కలిగేలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ, ఉపకులాల సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు, మాజీ ఎంపిటిసి ప్రభుదాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి జోజి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కొత్తపల్లి శౌరి, అమరారపు ప్రవీణ్ ,మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పొట్టే పంగు మట్టయ్య, ఎం జె ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి, నియోజకవర్గ ఎంజిఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్, జిల్లా నాయకులు కాంపాటి సందీప్, నియోజకవర్గ కోశాధికారి రుద్రపంగు శాం, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దైద రాయల్, మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృపానందం, సీనియర్ నాయకులు చిలక గురవయ్య,సీనియర్ నాయకులు దేవ పంగు ప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వస్కుల జయరాజు, ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షులు చిన్నపంగు విజయ్, ఎం జె ఎఫ్ మండల అధ్యక్షుడు పల్లె . సుధాకర్, సైదయ్య,మంగయ్య,కూరాకుల నరసయ్య, ఆరాల అంజి, కొత్తపల్లి కుమార్, మీసేవ రాంబాబు, బోస్ బాబు, విహెచ్పిఎస్ సైదులు,వివిధ మాదిగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

Telangana patrika_ Jan_ 29_ File_ 2_ 3 pgs:Telangana patrika_ Jan_ 29_ File_ 2_.qxd 29-Jan-25 2:56 AM Page 1



# సంక్షేమాన్ని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## - :భాజపా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్



పాలకుర్తి జనవరి 28(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో పేద ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన జనవరి 26 గడిచిపోయినప్పటికీ సంక్షేమ పథకాలు మాత్రం ప్రజలకు చేరలేదు అని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ అన్నారు, ఆయన మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు పేరుతో సంక్షేమ పథకాలను ప్రతి మండలంలో కేవలం ఒక్క గ్రామానికి మాత్రమే పరిమితం చేస్తూ ఆ గ్రామంలో కూడా అర్హులైన వారందరికీ పథకాలు వర్తింప చేయకుండా నిమిత్తమాత్రంగా నియామక పత్రాల పేరు మీద కాలయాపన చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్ రెడ్డి గారు తీసుకున్న ఏ నిర్ణయం కేవలం స్థానిక సంస్థల ఎన్నికలలో వేసే ఎత్తుగడ మాత్రమేనని, ప్రజల సంక్షేమాన్ని కోరుకోవట్లేదని అన్నారు రైతు భరోసా పూర్తి సమాచారం ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ అందరికీ భరోసా డబ్బులు ఇవ్వకుండా కేవలం పైలట్ ప్రాజెక్టు పేరు పెట్టడం సమంజసం కాదని ఆత్మీయ భరోసా పేరు మీద నిరుపేద మహిళలకు 12 వేల రూపాయలను అందించే దాంట్లో కూడా అర్హులు కాకుండా ఈస్టారీతిగా వ్యవహరిస్తున్నారని దానికి ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసి ఉండాలని నిబంధన సరైనది కాదని దానిని ఎత్తివేసి అర్హులైన ప్రతి పేద మహిళలకు ఈ పథకం చేరేలా చూడాలని సంక్షేమ పథకాలలో కనీసం ఒక్క దానిని కూడా ఇంప్లిమెంట్ చేసే చిత్తశుద్ధి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గాని లేదని గ్రామసభలు తూతూ మంత్రంగా అర్హుల జాబితాను చదివినట్లుగా ప్రజలను నమ్మించారు తప్ప వారికి ఒరిగిందేమీ లేదని కేవలం కాలయాపన కోసమే మాటలు మారుస్తూ పథకాల అమలు రేపు మాపు అని చెప్తున్నారని అధికార పార్టీ నేతలే వారి యొక్క అసమర్థతను ఒప్పుకుంటున్నారని సరిచేసే విధంగా స్థానిక శాసన సభ్యురాలు గాని ప్రభుత్వం గానీ పనిచేయాలని లేని ఎడల పేదల పక్షాన భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని అన్నారు

# బండి సంజయ్ తో భేటీ అయిన బిజెపి ఎమ్మెల్యేలు పటేల్, పాయల



## - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ స్థితిగతులపై చర్చ
## - వసంత పంచమి వేడుకలకు బాసరకు కేంద్ర మంత్రిని ఆహ్వానించిన రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ (లోకేశ్వరం) జనవరి 28 (తెలంగాణ పత్రిక): ముదోల్,ఆదిలాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు పవార్ రామారావు పాటిల్ మరియు పాయల శంకర్ మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో హైదరాబాదులోని ఆయన నివాసంలో బేటీ అయ్యారు. ఈ బేటిలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ప్రస్తుత పార్టీ స్థితిగతులపై చర్చించి రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అయిన అంజిరెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా త్వరలో బాసర లో సరస్వతి అమ్మవారి ఆలయంలో జరగనున్న వసంత పంచమి ఉత్సవాలకు రావాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ బండి సంజయ్ ను కోరినట్టు తెలిపారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించటమే కాకుండా అమ్మవారి ఆలయాన్ని 'ప్రసాదం స్కీం' లో కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయటానికి కృషి చేస్తానని కూడా హామీ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.

# నెల్లికుదురు గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటి..



( తెలంగాణ పత్రిక),నెల్లికుదురు జనవరి 28: ఎమ్మార్పీఎస్ నెల్లికుదురు నూతన కమిటీని సీనియర్ నాయకులు గుండెపాక ఉప్పలయ్య మండల అధ్యక్షులు తూల్ల వెంకన్న,తూల్ల చిన్న వెంకన్న,హెచ్ అశ్విన్ ల సమక్షంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా హెచ్ రవి,ఉపాధ్యక్షులు హెచ్ యాకయ్య,మచ్చ వెంకన్న,ప్రధాన కార్యదర్శి హెచ్ అశోక్,అధికార ప్రతినిధి హెచ్ యాకయ్య,కోశాధికారి మచ్చ కిరణ్,జాయింట్ సెక్రెటరీ హెచ్ వెంకన్న, సలహాదారులు హెచ్ శ్రీను పెద్ద,హెచ్ చిరంజీవి.కార్యవర్గ సభ్యులు హెచ్ సమ్మయ్య,హెచ్ మల్లేష్, దైద నరేందర్,ముసిపట్ల చంటి,ముప్పట్ల నాగయ్య, గుండెపాక శ్రీను,దైద ప్రభాకర్,హెచ్ హుస్సేన్,యాకయ్య, హెచ్ సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28.మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 3 ఫిబ్రవరి 2025 నుండి 22 ఫిబ్రవరి 2025 వరకు 48 కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు, 5 మార్చి 2025 నుండి 25 మార్చి 2025 వరకు 38 కేంద్రాల్లో థియరీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఆయా తేదీల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆయా తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణ సమయానికి ముందే వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా సమయానికి ముందే బస్సులను ఆయా రూట్లలో నడపాలని తెలిపారు. అవసరమైన ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు ఆఫీసర్స్ లను ప్రభుత్వ కళాశాలలోని సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద 163 (144) సెక్షన్, ఫ్లయింగ్ స్క్వాడ్ లలో పోలీసు సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఇన్విజిలేషన్ విధులకు అవసరమైన ఉపాధ్యాయులను కేటాయించాలని జిల్లా విద్యా శాఖాధికారినీ ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు అందించడానికి ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని మందులతో సహా కేటాయించాలని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయా పరీక్ష కేంద్రాల నుండి వచ్చే జవాబు పత్రాలను పార్శిల్ లను స్వీకరించి సంబంధిత అడ్రస్ కు పంపించాలని తెలిపారు.ఈ



సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, ఆర్టీసీ, వైద్యం, పోస్టల్, విద్యుత్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు కట్టుకున్న ఇల్లు వారికే కేటాయించాలి...

## - అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం...

హుజురాబాద్ జనవరి 28 (తెలంగాణ పత్రిక)మా ఇల్లు మాకు కావాలి అనే నినాదంతో హుజురాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమలు మంగళవారం రెండో రోజుకు చేరింది. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకుంది. మా ఇల్లు మాకు కావాలంటూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులతో కలిసి జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. హుజురాబాద్ జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కట్టుకున్న ఇళ్లను వారికే కేటాయించాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందని వారు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి కథనాలు ప్రచురించే జర్నలిస్టులకే సమస్యలు తలెత్తితే సామాన్యుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి ఈఎన్ సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలాలతో చెలగాటం మంచిది కాదని గుర్తు చేశారు. జర్నలిస్టులు చేపట్టే నిరసన కార్యక్రమాలకు తమ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని, భవిష్యత్తులో జర్నలిస్టులు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్న వారికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. జర్నలిస్టుల కు కేటాయించిన స్థలంలో వేసిన కోర్టు కేసును కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు విరమించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ లు కాయిత రాములు,నిమ్మటూరి సాయి కృష్ణ ,టీయు డబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు నంబి భరణి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షుడు మక్సుద్ ,జిల్లా నాయకులు చిలుకమారి సత్యరాజ్, వేల్పుల సునీల్, బొడ్డు శ్రీనివాస్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, అల్లి



నరేందర్, మండల యాదగిరి, కామని రవీందర్ , గుడూరు కొండల్ రెడ్డి,సురు కంటి తిరుపతిరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, జక్కని సంజయ్, సందుపట్ల జనార్ధన్, సిరిపాటి వేణు, రుద్రారపు రామచంద్రం, తూము వెంకట్ రెడ్డి, తునికి సమ్మయ్య, తునికి వసంత్, బత్తుల మనోజ్ తోపాటు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర 34వ వర్ధంతి క్రీడా పోటీలు..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 28 స్వర్గీయ జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర కుమార్ 34వ వరదత్తి పురస్కరించుకొని జర్నలిస్టు మిత్రులకు ఏర్పాటుచేసిన షటిల్ పోటీలను మంగళవారం ఆఫీసర్స్ క్లబ్లో కార్యదర్శి స్వామి దాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామిదాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్ట్ మిత్రుడు నరేంద్ర జ్ఞాపకార్థంగా గత 34 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం క్రీడా పోటీలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను, జర్నలిస్ట్ మిత్రులను ఆయన అభినందించారు. నిరంతరంగా వర్ధంతి సందర్భంగా పోటీలు నిర్వహించడం అనేది ఎంతో గొప్ప విషయమని, బహుశా ఎక్కడ కూడా ఎవరు కూడా



చేయలేని విధంగా ఇక్కడ పోటీలు నిర్వహించడం వారికే సాధ్యం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డి. సాయిలు, కన్వీనర్ మల్లెపూల నరసయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి, శేఖర్, కోశాధికారి సందీప్ గౌడ్, జర్నలిస్టు సంఘాల నాయకులు బొబ్బిలి నరసయ్య, చింతల గంగాదాస్, జెట్టి గోవింద రాజు, ధనుంజయ్, పాకాల నరసింహులు, మల్లెపూల నరసింహ చారి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు పాల్గొన్నారు. అనంతరం జరిగిన షటిల్ క్రీడా పోటీలో పి శ్రీకాంత్, భాను తేజ జట్టు గంగాదాస్, దశరథ్ జట్టుపై గెలుపొంది విజేతలుగా నిలిచారు.

# బోధన్ బల్దియా ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ బాధ్యతల స్వీకరణ..

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 28 బోధన్? మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్? అంకిత్? మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్? పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్? మున్సిపల్? అధికారులతో సమావేశం నిర్వహించారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలోని డంపింగ్? యార్డు?ను పరిశీలించారు. కార్యక్రమంలో బోధన్ సబ్? కలెక్టర్? వికాస్? మహతో, మున్సిపల్? కమిషనర్? వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 28 విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్? అంకిత్? సూచించారు. బోధన్? పట్టణ శివారులోని గురుకుల పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని ఆదేశించారు. ఆయన వెంట సబ్? కలెక్టర్? వికాస్? మహతో, ప్రిన్సిపాల్? పద్మజ ఉన్నారు.



# అధికారుల నిర్లక్ష్యం వలన నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు కాలేదు...

## - బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి .

వలిగొండ మండలం తెలంగాణ పత్రిక జనవరి 2 8.వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెళ్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు కాలేదని రిసర్వే చేయించి లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని.బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి. మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ నాలుగు పథకాలు మండలంలో అన్ని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు చూడాలని డిమాండ్ చేశారు.



# అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి



నిజామాబాద్ (తెలంగాణ) పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 28 నగరంలోని ఐదో టౌన్? పరిధిలో? అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రకు చెందిన మారుతి నగరంలో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. సాయినగర్?లోని రోడ్? నంబర్ -1?లో మంగళవారం మారుతి మృతదేహం కనిపించింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# ఓవర్ లోడ్ తో ప్రమాదం:సీఐ మహేందర్ రెడ్డి




పాలకుర్తి జనవరి 28(తెలంగాణ పత్రిక):పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి వాహన తనిఖీల్లో పాలకుర్తి నుంచి కొండాపూర్‌కు 18మంది పాఠశాల విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తున్న ఆటో డ్రైవర్ ను హెచ్చరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి.సామర్థ్యానికి మించి తీసుకెళ్లవద్దని ఆటో డ్రైవర్‌ను హెచ్చరించారు.ఓవర్‌లోడింగ్ ఆటోలలో పిల్లలను వెళ్లనివ్వకుండా తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు.ప్రమాదాల నివారణకు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు..

Telangana patrika_ Jan_ 29_ File_ 2_ 3 pgs:Telangana patrika_ Jan_ 29_ File_ 2_.qxd 29-Jan-25 2:56 AM Page 2



## 143.ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగుతుంది

**- జిల్లా నాయకులు షికారి రామకృష్ణ, దోమటి అంజు గౌడ్,అడ్లగట్ట గంగాధర్**



కొడిమ్యాల, జనవరి.28.తెలంగాణ పత్రిక..టీయూడబ్ల్యూజె 143 ప్రెస్ క్లబ్ యూనియన్ రద్దైందని జనవరి 26 న కొందరు వ్యక్తులు చేసిన పోస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీయూడబ్ల్యూజె 143 ప్రెస్ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు అడ్లగట్ట గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో వాట్సాప్ గ్రూప్ లలో ప్రెస్ క్లబ్ యూనియన్ రద్దైనట్లు కొన్ని గ్రూప్ లలో చేసిన పోస్టు వైరల్ కావడంతో జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, దోమటి ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు అడ్లగట్ట గంగాధర్ స్పందిస్తూ టీయూడబ్ల్యూజె 143 ప్రెస్ క్లబ్ యూనియన్ కానీ, యూనియన్ బాడీని కానీ రద్దు చేయలేదని, కొందరు వ్యక్తులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.ప్రస్తుతం ఉన్న టీయూడబ్ల్యూజె 143 ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగుతుందని ఈ విషయాన్ని మండల అధికారులు, నాయకులు, ప్రజలు గమనించాలని తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, జాతీయ రోడ్డు భద్రత మసోత్సవం సందర్భంగా, గూడూరు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ సూర్యప్రకాష్. సబ్ ఇన్ స్పెక్టర్ ఎస్సై గిరిధర్ రెడ్డి లు, ప్రజలు అప్రమత్తంగా వాహనాలను నడపాలని, 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని పాన్, గుట్కా, జర్దా లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో కార్మిక సేవ సమితి ఫౌండేషన్



మందమర్రి టౌన్ జనవరి 28 (తెలంగాణ పత్రిక)ఆటో కార్మిక సేవ సమితి ఆధ్వర్యంలో మందమర్రి విద్యానగర్ కు చెందిన జగటి దుర్గయ్య గారి గారి కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు నిత్య అవసర సరుకులు పంపించేశామని ఆటో కార్మిక సేవ సమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు సూరం శ్రీనివాస్ గోవిందుల శంకర్ గంగిపెల్లి అంజి ట్రెజరర్ చొప్పరి లచ్చన్న బొల్లురవి డైరెక్టర్ లు సముద్రాల శ్రీనివాస్ ఆకుల శ్రీనివాస్ ఎండి ఇ న్నూస్ ఎగ్జిక్యూట్ నెంబర్స్ మామిడాల చారి బొల్లం రమేష్ కోట శ్రీనివాస్ బోట్ల స్వామి లిగాలా శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఆర్మూర్ గురుకుల డిగ్రీ కళాశాలలో కార్యశాల..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతి జనవరి 28 ఆర్మూర్ పట్టణంలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యశాల నిర్వహించారు. ఇందులో పరిశోధన -పద్ధతులు -డేటా విశ్లేషణ %-% ప్రాజెక్టు నివేదిక అనే అంశంపై చర్చించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రిక, ప్రొఫెసర్ రామకృష్ణ, డాక్టర్ రాజ్ కుమార్ పిళ్ళై, అధ్యాపకులు సుజాత, జ్యోతి, సులోచన, సుష్మ, ప్రజ్ఞ, రజిని నవ్య, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల పేరిట మీద ప్రజలను వంచిస్తూ ప్రభుత్వం మోసం చేస్తున్నది

- ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలుచేయాలి
- వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని కేసీఆర్ గొప్ప ఆశయంతో రైతుబంధు తీసుకొచ్చారు
- ఇంకా రుణమాఫీ 70 శాతం మందికి కాలేదు, ఇపుడు రైతు భరోసా కూడా 30 శాతం ఇచ్చి, 70 శాతం మందికి ఎగనామం పెట్టాలని చుస్తున్నారు
- హామీల అమలులో పూర్తిగా వైఫల్యం.
- మహిళలను మోసం చేస్తున్నారు, ఏడాది గడిచినా మహిళలకు 2500 రూపాయలు ఎందుకు ఇవ్వడంలేదో చెప్పాలి
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 28, (తెలంగాణ పత్రిక):రుణ మాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడం జరుగుతుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన బోయిని కరుణాకర్ కు రూ.60000 డబ్బేట నరేష్ కు రూ.11000 రూపాయలను అనారోగ్యంతో బాధపడి సీఎంఆర్ఎఫ్ కోసం అప్లై చేసుకోగా వారికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రి హరిష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజూరు అయిన చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల విషయంలో ప్రజలను ఘోరంగా మోసం చేస్తున్నదని అన్నారు. ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో పూర్తి చేస్తామని, 400 రోజులు పూర్తి అవుతున్న నెరవేర్చలేదని అన్నారు. రైతుభరోసా డిసెంబర్ 3 తర్వాత 7500 అని చెప్పి నేటికీ ఇవ్వలేదని గుర్తు చేశారు. ఎన్నికల ముందే కేసీఆర్ యాసంగి రైతుబంధు ఇద్దామని ప్లాన్ చేస్తే రేవంత్ రెడ్డి అడ్డుకున్నారని తెలిపారు. కానీ అవే నిధులను యాసంగిలో 5 వేలే ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై నిలదీయాలి పార్టీ శ్రేణులను కోరారు. ఆత్మీయ భరోసా పేరు మీద రైతులను ప్రభుత్వం మోసం చేస్తున్నదని తెలిపారు. ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలుచేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా 10 వేలను 15 వేలు చేస్తామని ఎన్నికల్లో ప్రగల్బాలు పలికి కోతలు ఎగవేతలతో 12 వేలు ఇస్తున్నారని, ఒక్కో రైతుకు ప్రభుత్వం 17,500 బాకీ ఉన్నదని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని కేసీఆర్ గొప్ప ఆశయంతో రైతుబంధు తీసుకొచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. అన్ని విభాగల్లో



కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ ఇపుడు రాష్ట్రాన్నీ అదమస్థానానికి దిగజారుస్తున్నారని గ్రామ స్థాయి నేతల నుంచి మంత్రుల స్థాయి వరకు దోచుకుతింటున్నారని వాపోయారు. ప్రజల్లో వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు తప్పుడు కేసులు, తిట్ల దండకం చేస్తున్నారని ఇంకా రుణమాఫీ 70 శాతం మందికి కాలేదు అని అన్నారు. ఇపుడు రైతు భరోసా కూడా 30 శాతం ఇచ్చి, 70 శాతం మందికి ఎగనామం పెట్టాలని చుస్తున్నారని అన్నారు. హామీల అమలులో పూర్తిగా వైఫల్యం అయినదని తెలిపారు. మహిళలను మోసం చేస్తున్నారని ఏడాది గడిచినా మహిళలకు 2500 రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వ్యవసాయం చేసుకునే రైతులతో పాటు 22 లక్షల మంది కౌలు రైతులకు భరోసా ఇస్తామన్నారు. వాళ్ళ పరిస్థితి ఏంటో స్పష్టం చేయాలని, వ్యవసాయ కూలీలకూ ఇస్తామన్న డబ్బులు ఎపుడు ఇస్తారని అడిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రనికి శ్రీరామ రక్ష అని అన్నారు. ఈ సమావేశంలో ప్యాక్స్ డైరెక్టర్ చాడా శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ సభ్యులు అహ్మద్, సత్య గౌడ్, అమరెందర్ రెడ్డి, కుంట కిష్టారెడ్డి, సాకలి శ్రీనివాస్, కనకయ్య, రాజు, రమేష్, ఎల్లయ్య, మల్లగౌడ్, ప్రశాంత్, అదెపు శ్రీనివాస్ సింహం, మైసయ్య తదితరులు ఉన్నారు.

# అరుణ్ ఐస్ క్రీమ్స్ గోవిందపూర్ ఫెసిలిటిలో కొత్త ఉత్పత్తి మైలురాయి సాధించింది...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 28హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ యొక్క ఐస్ క్రీమ్స్ బ్రాండ్ అయిన అరుణ్ ఐస్ క్రీమ్స్, గోవిందపూర్ ఫెసిలిటిలో రోజుకు 1.27 లక్షల కిలోల ఐస్ క్రీమ్స్ ఉత్పత్తి చేస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. 2022లో స్థాపించబడిన గోవిందపూర్ ప్లాంట్ 113 ఎకరాలను విస్తరించి ఉంది మరియు ఇది భారతదేశంలో అతిపెద్ద ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో పాటు అదునాతన పరికరాలను కలిగి ఉంది, ఇవి విభిన్న రకాల ఐస్ క్రీమ్ ఉత్పత్తులను అధిక సామర్థ్యం,ఖచ్చితత్వం మరియు నాణ్యతతో ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి.ఈ మైలురాయిని పురస్కరించుకుని, 2025 జనవరి 27న గోవిందపూర్ ఫెసిలిటిలో అరుణ్ ఐస్ క్రీమ్స్ "కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం" ను నిర్వహించింది. 2025 జనవరి 20న ప్రారంభమైన ఈ కార్యక్రమం, పిల్లలకు స్థిరత్వం మరియు ఐస్ క్రీమ్స్ తయారీపై అవగాహన కల్పించడంతోపాటు సంతోషకరమైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. స్థిరత్వం పట్ల తమ నిబద్ధతను కొనసాగిస్తూ, గోవిందపూర్ పరిశ్రమలో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. వీటిలో వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, నీటి శుద్ధి మరియు రీసైక్లింగ్ ప్రక్రియలు, అలాగే సౌరశక్తి ఆధారిత శక్తి పరిష్కారాల వినియోగం ఉన్నాయి, ఇవి కార్యకలాపాల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ పద్మశ్రీ ఆర్.జి. చంద్రమోగన్ ఈ మైలురాయి గురించి మాట్లాడుతూ..ఈ ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడం,మా కార్యకలాపాల్లో అధునాతన సాంకేతికత మరియు స్థిరత్వం పట్ల మాకు ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గోవిందపూర్ ఫ్యాక్టరీ సౌకర్యం, బాధ్యతాయుతమైన అభివృద్ధి మరియు నాణ్యత హామీ పట్ల మా దృక్పథానికి ఒక సంకేతం." అలాగే "గోవిందపూర్ ఫ్యాక్టరీలో కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం ద్వారా మా




విజయగాథను పంచుకోవడంతో పాటు యువత మనసుల్లో విలువైన అనుభవాలను సృష్టించగలిగాము. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి,విద్య మరియు వినోదాన్ని కలిపి,పిల్లలను స్థిరత్వం మరియు ఐస్‌క్రీమ్ తయారీ ప్రపంచం గురించి ప్రేరేపించేందుకు మేము ఎదురు చూస్తున్నాం. అన్నారు.అరుణ్ ఐస్ క్రీమ్స్,పర్యావరణ హితమైన పద్ధతులను పాటిస్తూ అధిక నాణ్యత గల ఉత్పత్తులను అందించడంపై దృష్టి సారించి, ఐస్ క్రీమ్ పరిశ్రమలో విశ్వసనీయమైన బ్రాండ్‌గా తన స్థానాన్ని మరింత బలపరుస్తుంది.

# పెద్దపులి ఆనవాళ్ళతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న గ్రామాల ప్రజలు

**- కొండాపురం మామిడి తోటలో పెద్దపులి అడుగులు**



కొడిమ్యాల జనవరి 28. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామ కోమటి గుట్ట కల్లుగండి శివారులో దండవెని తిరుపతి అనే రైతు మామిడి తోటలో పులి అడుగులు గమనించిన వెంటనే గ్రామంలోకి వచ్చి గ్రామ ప్రజలకు చెప్పిన అనంతరం అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అటవీ శాఖ అధికారులు డిప్యూటీ రేంజర్ ముసిరోద్దీన్ కొడిమ్యాల బీట్ ఆఫీసర్ ఆనందరావు దమ్మయ్యపేట బీట్ ఆఫీసర్ అశ్విని బిఎస్ఎఫ్ క్యాంప్ మహేందర్ వాచర్ బాలరాజు సిబ్బందితో వచ్చి మామిడితోటలోని.పులికాలి ముద్రల గుర్తులను చూసి స్కేలుతో కొలతలు చూసిన అనంతరం అడుగు అచ్చులలో పియుపి పౌడర్ నీటిలో కలిపిపోసి పది నిమిషాల అనంతరం మట్టి నుండి తీసి నీటితో మట్టిని కడిగి ముద్రలను సేకరించారు.పులి అడుగును బట్టి పరిశీలించి చూసి ఇది కచ్చితంగా పెద్దపులి అడుగులేనని అన్నారు ఈ పులి వయసు పెద్దది అయి ఉంటుందని ఆటవిశాఖ అధికారులు చెప్పారు. చుట్టూ పక్కల గ్రామస్తులు రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రాత్రి



సమయంలో కులాల వద్దకు ఎవరు వెళ్లకూడదని అన్నారు.ఆటవి ప్రాంతంలోకి కట్టెల కోసం ఆవులను గేదెలను మేపడానికి ఎవరు వెళ్ళవద్దని అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం

నూతనకల్,జనవరి28 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం,మాజీ ప్రధాని శీమతి ఇందిరాగాంధీ,ప్రజా యుద్ధనౌక గద్దర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వాఖ్యలకు నిరసనగా నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ దేశప్రధానిగా విశిష్ట సేవలు అందించి, గరీబ్ హఠవో నినాదం తో పేద ప్రజలకు సేవలు చేసిన ఇందిరాగాంధీ ,మరియు తన ఆట పాట,సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్య పరచిన ఉద్యమ దీపిక గద్దర్ అని వారి మీద బండి సంజయ్ మతిస్థిమితం లేకుండా మట్లాడటం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చురకంటి చంద్రారెడ్డి,బండపల్లి సాగర్,మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య,బాణాల మల్లారెడ్డి,బద్దం వెంకటరెడ్డి,వెంపల్లి కోటిరెడ్డి, లావుడ్యా శ్రీధర్ నాయక్,మిర్యాల కాస శంకర్,బొల్క సైదులు యాదవ్, ముడ్ మోహన్ నాయక్, సానబొయిన శంకర్, బండపల్లి మహేష్, బుల్లేష్,బండపల్లి సంపత్, సమ్మెటి వెంకట్, సతీష్,కలిమ్,మస్కాపురం ప్రవీణ్,మరికంటి అశోక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మిస్సింగ్ కేసును చేదించిన పోలీస్ అధికారులు



మందమర్రి టౌన్ జనవరి 28 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తంగిళ్ళ సాత్విక్, 17 సంవత్సరాలు పదవ తరగతి చదువుతున్నాడు. తండ్రి నారాయణరెడ్డి, నివాసం మందమర్రి సెకండ్ జూన్ సాయంత్రం సమయంలో ట్యూషన్ కి వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో. తల్లిదండ్రులు భయాందోళనలకు గురై సోమవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా తక్షణమే పోలీసు అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి మరియు బ్లూ కోర్స్ సిబ్బందితో వెతికాసాగారు. పోలీస్ అధికారులు బాబు వివరాలతో సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపులో పంపించగా. మంచిర్యాల పట్టణంలోని ఆటో యూనియన్ వారు సోషల్ మీడియాలోని వచ్చిన కథనాన్ని చూసి బాబుని గుర్తుపట్టి అదే రోజు సుమారు రాత్రి 2:00 గంటలకు పోలీస్ అధికారులకు అప్పగించడం తో పోలీసులు బాబు యొక్క తల్లిదండ్రులకు బాబుని క్షేమంగా అప్పగించడం జరిగింది.

# రైతు రాజ్యం అంటేనే కాంగ్రెసు...

**-రైతు భరోసా అమలతో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**

**-కాంగ్రెస్ శ్రేణుల హర్షం**

పాలకుర్తి జనవరి 28(తెలంగాణ పత్రిక):కొడకండ్ల బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్పాలకుర్తి: కాంగ్రెస్ అంటేనే రైతు రాజ్యమని రైతు రాజ్యం అంటేనే కాంగ్రెస్ అనే ముద్ర ప్రజల్లో ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ లావుడియామంజుల భాస్కర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మంగళవారం రాజు చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుకు భరోసా ఉంటుందన్నారు. గత పాలకులు రైతుబంధు పేరుతో ప్రభుత్వ ఖజానాను డ్యూటీ చేశారని ధ్వజమెత్తారు. టిఆర్ఎస్ పాలనలో రైతులు కన్నీరు పెట్టారని విమర్శించారు. ఎద్దు ఏడ్చిన రైతు ఏడ్చిన రాజ్యం మనగడలో లేదని ఆ సామెతను బిఆర్ఎస్ ప్రభుత్వం నిజం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని సుఖశాంతులతో ముందుకు సాగుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ పాలనంత అవినీతిమయమని అక్రమాల రాజ్యం



అని విమర్శించారు రైతుబంధు పేరుతో ప్రభుత్వ ఖజానాను డ్యూటీ చేసి గుట్టలు చెట్టులు పుట్టలకు స్మశానాలకు నిధులు ఇచ్చి దోపిడీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రైతు శ్రేయస్ కోసం మరింత కృషి చేస్తుందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాలతో బిఆర్ఎస్ బెంబేలెత్తిపోతుందన్నారు రాబోవూ రోజుల్లో కాంగ్రెస్ చేపట్టే సంక్షేమ పథకాలకు టిఆర్ఎస్ గల్లంత కాక తప్పదని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు మాయమాటలతో ప్రజలను అస్థిరపరిచే



కుట్రలు చేస్తున్నారని భవిష్యత్తులో ఈ కుట్రలకు తావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ ఎక్స్ ఎంపీపీ లు గడ్డం ఏక సోమయ్య కారు పోతుల శ్రీనివాస్ పాలకుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు కమ్మగారి నాగయ్య సీనియర్ నాయకులు గంగు కృష్ణమూర్తి పెనుగొండ రమేష్ గాదపాక ఎల్లయ్య పన్నీర్ వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్ బీసీ సెల్ మండలాధ్యక్షులు బైకాని ఐలేష్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పెల్లి మనెమ్మ తదిర సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**- బిజెపి పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్.**



వలిగొండ మండలం తెలంగాణ పత్రిక జనవరి 2 8.వలిగొండ మండలం సంగెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు కాలేదని రిసర్వే చేయించి లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని.బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ నాలుగు పథకాలు మండలంలో అన్ని గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు చూడాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు భద్రత, సైబర్ నేరాలు మరియు డ్రగ్స్ గంజాయి లపై అవగాహన

**- యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలి.**

**- దేశ భవిష్యత్తు యువత నడవడికపై ఆధారపడి ఉంది.**

**- ప్రమాదాలు, చెడు అలవాట్లు, గుర్తించాలి.**

అనంతగిరి, జనవరి 28:(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల నందు సామాజిక అంశాలు, రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన పై జరిగిన అవగాహన కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, స్థానిక యస్ఐ నవీన్ కుమార్,కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యండి.జిలాని ,పోలీస్ అధికారులు కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు. పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పోలీసు కళాబృందం సభ్యులు సామాజిక అంశాలు రోడ్డు ప్రమాదాలు మాదకద్రవ్యాల నిర్మూలన యువత ఆదర్శాలు యువత లక్ష్యాలు పలు అంశాలపై ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు చెడు అలవాట్లకు లోనై వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు, తద్వారా దేశం యువశక్తిని కోల్పోతుంది. ఇలాంటి పరిణామాలు అభివృద్ధిని సామాజిక భద్రతను దెబ్బతీస్తాయి. కావున ప్రతి ఒక్క విద్యార్థి యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సమాజంలో మంచి చెడుల పట్ల స్పృహ ఉండాలని ప్రమాదాలను గుర్తించాలని కోరారు. ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం వల్ల వారి కుటుంబం వీధిపాలవుతుందని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని మరీ ముఖ్యంగా యువత అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దని కోరారు. మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో యువత ప్రాథమిక భూమిక పోషించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల కష్టాలను తెలుసుకోవాలని, విద్యార్థిని విద్యార్థులు అందరూ నైతిక విలువలను పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం నందు అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి, ఏవో పాండురంగ ప్రసాద్, మరియు భూపతి రావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ యం వి శివప్రసాద్, జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు,పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య , గోపయ్య, కృష్ణ, నాగార్జున, ఈశ్వర చారి, గురులింగం, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ జానీ పాషా, రవీందర్ , సాయి కృష్ణ, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును

నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న వాటిలో కులం, మతం, జాతుల సమస్యలు ముఖ్యమైనవి. చరిత్రలో మతం ప్రజలను ఏకం చేసిన దృష్టాంతాల కన్నా వైషమ్యాలు, విద్వేషాలు రెచ్చగొట్టే దుస్సంఘటనలే ఎక్కువగా కనిపిస్తాయి. దేశవిభజన సందర్భంగా చెలరేగిన మతఘర్షణలు, అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత, మైనార్టీలపై మూకదాడులు, మత అల్లర్లు ఇందుకు కొన్ని ఉదాహరణలు. మత ఉన్మాదం, పరమత ద్వేషం వంటివి చరిత్రలో అనేక సందర్భాల్లో రక్తపాతానికి దారితీశాయంటే అతిశయోక్తి కాదు. 'మనిషిని మంచి బాటలో నడిపించే కళ్లెమన్న మాటేమోగాని కత్తికటార్లిచ్చి ఉన్మాదప్పురెక్కించడం మాత్రం చరిత్రనిండా నిండిన ఖరాబు' అంటారో రచయిత. దేశంలో మనిషి పుట్టుకను బట్టి మత ముద్ర పడుతోంది. మత భావన, విశ్వాసం, మతాభిమానం ఉగ్గుపాలతో రంగరించి పోస్తున్నారు. ఇది క్రమేణా దురభిమానంగా, పరమత విద్వేషంగా మారితే జరిగే పరిణామాలేమిటో దేశం చూసింది. పాలకవర్గాల చేతిలో ఇదొక ఆయుధంగా మారుతోంది. 'ఎల్లలోకము వొక్కయిల్లై %-% వర్ణ భేదములెల్ల కల్లై/ వెల నెరుగని ప్రేమబంధము- వేడుకలు కురియ/ మతములన్నియు మాసిపోవును- జ్ఞాన మొక్కటే నిలిచి వెలుగును' అంటారు గురజాడ. ఆయన ఈ స్వప్నానికి సరిగ్గా 114 సంవత్సరాలైంది. ఈనాటికీ ఆయన కోరుకున్న సమాజం రాలేదు.మతం వ్యక్తిగతం. మతాన్ని, రాజకీయాలను కలగాపులగం చేయకూడదు. మత స్వేచ్ఛవేరు, రాజకీయాల్లో మతాన్ని చొప్పించడం వేరు. ప్రస్తుతం అధికారంలో వున్న బిజెపి%ెౌ% ఈ రెండింటినీ కలగాపులగం చేసింది. సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ సెక్యులరిజం (సిఎస్ఎస్ఎస్) నివేదిక ప్రకారం.. భారతదేశం 2024లో 59 మతపరమైన అల్లర్లను చూసింది. 2023లో జరిగిన 32 అల్లర్లతో పోల్చితే ఇది 84శాతం ఎక్కువ. ముఖ్యంగా మతపరమైన పండుగలు, ఊరేగింపుల సమయంలో ఈ అల్లర్లు జరిగినట్లు ఈ నివేదిక వెల్లడించింది. వీటిలో ఏడు సంఘటనలు గోహత్య ఆరోపణలతో ముడిపడి వున్నాయి. మతం పేరిట ఏ వికృతమైనా చెలామణి అయినట్లే%ెౌ% మొత్తం ఈ అల్లర్లలో అత్యధికం ముస్లిములు లక్ష్యంగా జరిగినవే. ఈ మత విద్వేషాల విచ్చుకత్తుల ధాటికి భారతీయ సాంస్కృతిక ఔన్నత్యం ఛిద్రమౌతోంది. 'ఇది 21వ శతాబ్దం. మతం పేరిట మనమెక్కడికి దిగజారిపోతున్నాం%ెౌ% విద్వేష నేరాలను ఉపేక్షిస్తే, ఏదోకనాటికి అవి మీ తలుపూ తడతాయి. ఆపై అమాయకుల ప్రాణాలెన్నో కడతేరిపోతాయి' అని ఓ సందర్భంలో సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించింది. 'ప్రసార మాధ్యమాల్లో వెల్లువెత్తుతున్న విద్వేష వ్యాఖ్యలకు భారత ప్రభుత్వం మౌన ప్రేక్షకురాలిగా మిగిలిపోతోందెందుకు? దీన్నో స్వల్ప విషయంగా భావిస్తున్నారెందుకు?' అని కూడా లోగడ కేంద్రాన్ని తీవ్రంగానే మందలించింది. విశేషమేమిటంటే- ఈ మతపరమైన అల్లర్లన్నీ బిజెపి పాలిత లేదా ఇతర పార్టీలతో సంకీర్ణంలో పాలన చేస్తున్న రాష్ట్రాల్లోనే జరిగాయి.మతం మర్రిచెట్టులా విస్తరించింది. అజ్ఞానమే జ్ఞానమై రాజ్యమేలుతున్నది. ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకొని, అజ్ఞానానికి సరికొత్త వ్యాఖ్యానాలు జోడించి

## జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్ గా నిజామాబాద్ నగరానికి చెందిన జిల్కార్ విజయానంద్ నియమితులయ్యారు...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 28సోమవారం రాత్రి హైదరాబాద్ లో నిర్వహించిన జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 సమావేశంలో విజయానంద్ వైస్ చైర్మెన్ గా ప్రమాణస్వీకారం చేశారు.2025 సంవత్సరానికి గాను జోన్ చైర్మన్ డీవీఎస్పి గుప్త జిల్కార్ విజయానంద్ తో వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేయించారు.జెసిఐలో 2011 నుండి 2020 వరకు చేసిన సేవలను గుర్తించి విజయానంద్ కు అలుమ్ని క్లబ్ వైస్ చైర్మెన్ గా నియమించారు..అలుమ్ని క్లబ్ లోతనకు స్థానం దక్కడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా విజయానంద్ పేర్కొన్నారు..తనకు సహకరించిన జేసిఐ నిజామాబాద్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అలుమ్ని క్లబ్ జోన్ 12 సమావేశంలో అతిథులుగా జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జాతీయ అధ్యక్షురాలు అంజలి గుప్త బాత్ర, జాతీయ అధికారులు సునీల్ కుమార్, మనోజ్ టక్కర్, కమల్ కుమార్ , కిరణ్ బంటు హాజరయ్యారు.జోన్ జెసిఐ




అధ్యక్షులు చతుర్వేది , వైస్ చైర్మన్ లు నవీన్ చవళ్ళ, శ్రీనివాస్ వీరబొమ్మ, సురేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్,కోశాధికారి



శ్యంసుందర్, డైరెక్టర్ చంద్రశేఖర్ , నిజామాబాద్ సభ్యులు లావణ్య , పద్మ శ్రీనివాస్ , ఆనంద్ సోమని కార్యక్రమంలో పాల్గొన్నారు .

## మాకు జీతాలు ఇవ్వండి 1962 సిబ్బంది వేడుకలు...

ఏటూరునాగారం(ములుగు) జనవరి28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా 1962 పశు సంచార వాహన సేవ సిబ్బంది బాధ చెప్పలేనిది, తీరనిది కొన్ని నెలలుగా జీతాలు రాక,ప్రభుత్వం నిధులు విడుదల చెయ్యక అర్థాకలితో విధులకు హాజరై పండుగలకు ,కుటుంబ సభ్యుల సుఖ సంతోషాలకు దూరంగా ఉండి ,నెలవారీ ఖర్చులు చెల్లించక ఎవరికి చెప్పికోవాలో తెలియక తమతతంఅవుతున్నారు.ఒకటి కాదు రెండు కాదు మూడు నెలల నుండి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులనుఎదుర్కొంటున్నామని ములుగు జిల్లా మూగ జీవాలకు వైద్య సేవలు అందిస్తున్న 1962 సిబ్బంది



ఆవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1962 కి నిధులు కేటాయించామని చెప్పిన సందర్భాలు గాలికి వదిలేశారని కనీసం అత్యవసర సేవలు చేసే సిబ్బందికి చెల్లించాల్సిన కొద్దిపాటి వేతనాలు కూడా చెల్లించకుంటే ఎలా అని వారి బాధను చెప్పుకొచ్చారు.తక్షణమే మాకు రావాల్సిన వేతనాలు విడుదల చేసి మమ్మల్ని అడ్డుకొని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అన్ని జిల్లాల్లోని 1962 సిబ్బంది సమ్మె చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నవారు డాక్టర్ అనూష,పారవేట్ ధనుంజయ్,హెల్పర్ శ్యామ్,క్యాప్టెన్ నవీన్ ఉన్నారు.

## దేశానికి రిపబ్లిక్ డే సంకేతాలు...

ట్రంపు భలే ఇంపు అన్నాడొక మిత్రుడు. వెంటనే, కాదు కాదు ట్రంపు ఓ కంపు అన్నది ఓ స్నేహితురాలు. కానే కాదు ట్రంపు మాట వినసొంపు అన్నాడో పెద్దమనిషి.. లేదు లేదు ట్రంపు ఏమంత ఇంపైన పదం కాదని మరో పండితురాలు అన్నది. ఈ డైలాగులన్నీ పక్కనే ఉన్నా మాట్లాడుకునేవాళ్లకు తెలియకుండా వింటోంది పిపీలికం అనే మోడ్రన్ చీమ. సహజంగానే దానికి ఎన్నో అనుమానాలొచ్చాయి. రావిశాస్త్రి గారి కథలోలాగ తానూ బయలుదేరి మాంచి తెలివిగలవారిని కలిసి ఇంతకీ ఈ ట్రంపు నిజంగా ఇంపు, కంపు, సొంపునా లేక ఇవేవీ కాని మరో మనిషా అని తెలుసుకోడానికి అక్కడినుండి జనంపై, ప్రపంచంపై పడింది చీమ.మొదట దువ్వాడ జగన్నాథం సినిమా డైలాగులు రాసినతని దగ్గరికి పోయింది పిపీలికం. ఆయన వెంటనే తన డైలాగు ట్రంప్ ట్రంపస్య ట్రంప్యోభ్య%ెౌ%.అన్నాడు. ఈ పదాలకు అర్థమేమిటన్నది పిపీలికం. నేను బిజీగా ఉన్నాను మళ్లీ రమ్మన్నాడాయన. డ్రీం రియలిజంలో లాగ కలనో, నిజమో తెలియకుండానే చీమ తనకిష్టమైన వాళ్ల దగ్గరికి అలవోకగా పోతోంది. అలా ఇంగ్లీషు రచయిత, నాటకకర్త షేక్స్పియర్ దగ్గరికి పోయింది. ట్రంప్ గురించి అడిగింది, మీకేమైనా తెలిస్తే చెప్పమంది. ఆయనొక్కటే మాట చెప్పాడు. ట్రంప్ మిత్రులెవరో చెప్పు. నేను ట్రంపు గురించి చెబుతాను అన్నాడు. ఆయన ప్రమాణ స్వీకారానికి హాజరై వచ్చిన వాళ్లెవరో ముందు కనుక్కో అన్నాడు. చీమ వెంటనే 'ట్రంప్ మిత్రులెవరబ్బా%ెౌ%' అనుకుంటూ బయలుదేరింది. ఆయన మిత్రుల్ని వరుసగా కలుస్తోంది. ఒక మిత్రుడేమో ట్రంపంటే అమెరికా ప్రెసిడెంటు అంటే ప్రపంచంలో బాగా ప్రాచుర్యమున్న, బలవంతుడైన వ్యక్తి అన్నాడు.ప్రపంచంలో బలవంతుడైన వ్యక్తి ఎలాగవుతాడు? ఒక్క బాక్సింగు క్రీడాకారిణిని లేదా క్రీడాకారుణ్ణి కొట్టగలడా అని ఆరా తీసింది. కొట్టలేడని చెప్పారు చాలామంది. మరి ప్రపంచంలో అందరికంటే ఎలా బలవంతుడవుతాడు అమెరికా ప్రెసిడెంటు. అది ట్రంపు కావచ్చు ఇంకెవరైనా కావచ్చు అనేసరికి అసలు అమెరికా అధ్యక్షుడంటే ప్రపంచ పోలీసు నీకేం తెలుసు? అని ఇంకొకరన్నారు. మరి మామూలు సూటు బూటు వేసుకున్నాడు కదా పోలీసెలా అవుతాడు? వాళ్ల యూనిఫాం కూడా వేసుకోలేదు కదా అంది పిపీలికం. ఓసి పిచ్చి పిపీలికమా అదంతే! ప్రపంచ పోలీసు అలాగే ఉంటాడు మరి. చేతిలో లాఠీ పెట్టుకొని ఉంటాడా ఏమన్నా? అవసరమొచ్చినప్పుడు తన లాఠీ లాంటి ఆధిపత్యం చూపిస్తాడు అదే అందులో ఉన్న తమాషా అన్నారింకొకరు.